


www.voodyam.com
Estd :1999

# వుదయం

శనివారం, నవంబర్ 08, 2025 | హైదరాబాద్ | సంపుటి : 26 | సంచిక :244 | వెల : రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM TELUGU DAILY

/VOODAYAM Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal




# వారిద్దరూ బ్యాడ్ బ్రదర్స్..

- హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటున్న కేటీఆర్, కిషన్ రెడ్డి
- బీఆర్ ఎస్, బీజేపీ పాలనతో మా పరిపాలనను పోల్చి ఓటేయండి
- మోడీ, కేసీఆర్ వల్ల తెలంగాణకు ఒక్క రూపాయి రాలేదు
- మీడియా సమావేశంలో సీఎం రేవంత్ ఫైర్





హైదరాబాద్, నవంబర్ 07 వుదయం ప్రతినిధి): కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. ఇద్దరూ బ్యాడ్ బ్రదర్స్ అంటూ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిద్దరూ హైదరాబాద్ నగర అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆయన విమర్శించారు. ప్రధాని మోడీ, మాజీ సీఎం కేసీఆర్ వల్ల తెలంగాణకు ఒరిగిందేమీ లేదనీ, వారి వల్ల రాష్ట్రానికి ఒక్క రూపాయి రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 20014 నుంచి 2024 వరకు కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, బీఆర్ ఎస్ పాలనలతో తమ కాంగ్రెస్ పరిపాలనను సరిపోల్చి చూసుకుని ఓటేయాలని జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావుతోపాటు బీజేపీ నేతలపైన ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. 2004–2014 మధ్య కాలంలోనే రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే హైదరాబాద్ ఎక్కువగా అభివృద్ధి చెందిందని రేవంత్ ఈ సందర్భంగా అన్నారు. ఓఆర్ఆర్, శంషాబాద్ విమానాశ్రయం, మెట్రో రైలు.. ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వమే తీసుకువచ్చిందని గుర్తు చేశారు. "2014 నుంచి కేంద్రంలోని భాజపా, రాష్ట్రంలోని భారత రాష్ట్ర సమితి.. రాష్ట్రానికి చేసింది శూన్యం. హైదరాబాద్‌లో ఎలాంటి అభివృద్ధి జరగలేదు. 2014లో రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. 2023లో కేసీఆర్ తెలంగాణను రూ.8లక్షల కోట్ల అప్పుల్లో పెట్టి మళ్లీ కాంగ్రెస్‌కు అప్పగించారు. హైదరాబాద్‌కు యూపీఏ ప్రభుత్వం ఇచ్చిన ఐటీఐఆర్‌ను రద్దు చేసింది ఎవరు? ఐటీఐఆర్ కూడా మంజూరు చేసి ఉంటే రాష్ట్రం మరింత అభివృద్ధి చెంది ఉండేది. వరదలు వచ్చి హైదరాబాద్ మునిగిపోతే కేంద్రం చిల్లిగవ్వ కూడా ఇవ్వలేదు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కేంద్రం నుంచి వరద సాయంగా రూపాయి కూడా తేలేదు. భారత రాష్ట్ర సమితి హయాంలో కాళేశ్వరం, కమాండ్ కంట్రోల్ సెంటర్, సచివాలయం, ప్రగతి భవన్ నిర్మించారు. కుమారుడిని ముఖ్యమంత్రిని చేయాలని, వాస్తు సరిగా లేదని బాగున్న సచివాలయాన్ని కూలగొట్టి.. కొత్తది నిర్మించారు. పేద ప్రజలకు ఆ సచివాలయం వల్ల ఏమైనా ఉపయోగం ఉందా? కొత్త ఉద్యోగాలు ఏమైనా వచ్చాయా? ప్రతిపక్షాలు, మీడియా ప్రతినిధులపై నిఘా పెట్టేందుకు కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఎవరికీ అనుమతి లేని విలాసవంతమైన భవనాలు మాత్రమే నిర్మించారు. రైతు కోసమని కట్టిన కాళేశ్వరం మాత్రం మూడేళ్లకే కూలింది. పదేళ్లలో మెట్రో రైలును కొత్తగా కిలోమీటరు కూడా పొడిగించలేదు. మంజూరైన పాతబస్తీ మెట్రోను కూడా పక్కకు పెట్టారు. మెట్రో నిర్మించిన ఎల్ అండ్‌టీ నష్టాలకు కూడా భారత రాష్ట్ర సమితే కారణమని సీఎం విమర్శించారు.

2047 నాటికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు కావస్తోంది. భవిష్యత్ ప్రణాళికలు ఎలా ఉండాలో విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తున్నాం. మెట్రో విస్తరణకు రూ.43వేల కోట్లతో ప్రణాళికలు కేంద్రానికి ఇచ్చాం. ఆనాడు హైదరాబాద్ అభివృద్ధి కోసం కొట్లాడిన శశిధర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డిని హైదరాబాద్ బ్రదర్స్ అనే వాళ్లు. నేడు హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటున్న కిషన్‌రెడ్డి, కేటీఆర్‌ను బ్యాడ్ బ్రదర్స్ అంటున్నారు. వీరిద్దరూ కలిసి మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన, రీజినల్ రింగ్ రోడ్డు, ఫ్యూచర్‌సిటీని అడ్డుకుంటున్నారు. గోదావరి జలాలు 20 టీఎంసీలు హైదరాబాద్ నగరానికి తేవాలని ప్రయత్నిస్తుంటే అడ్డుకుంటున్నారు. హైదరాబాద్‌లో నిర్మించాలనుకున్న ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్లకు అడ్డంకులు సృష్టిస్తున్నారు. 30 ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న కంటోన్మెంట్ నుంచి శామీర్‌పేట, మేడ్చల్‌కు ఎలివేటెడ్ కారిడార్లకు అప్రూవల్ తెచ్చి రూ.5వేల కోట్లతో పనులు ప్రారంభించాం. ఉత్తర తెలంగాణ మొత్తం ఈ రెండు ఎలివేటెడ్ కారిడార్లపైనే ఆధారపడి ఉంది. పదేళ్లు అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి.. వాటి అనుమతులకు ప్రయత్నం చేయలేదు. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల నిర్మాణానికి అనుమతులు తీసుకొచ్చాం. అదనంగా కొత్తగూడెం, రామగుండం ఎయిర్‌పోర్టులకు ప్రయత్నాలు చేస్తున్నాం" అని రేవంత్‌రెడ్డి తెలిపారు. " కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటి 6 నెలలు పార్లమెంట్ ఎన్నికలతో గడిచిపోయాయి. ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో పనిచేసింది ఏడాదిన్నర మాత్రమే. ఏడాదిన్నరలోనే రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చాం. రూ.లక్ష కోట్ల ఆదాయం వచ్చే ఓఆర్ఆర్‌ను కేవలం రూ. 7వేల కోట్లకు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం అమ్ముకుంది. దీపావళి రోజు కూడా ఇళ్లలో డ్రగ్స్‌తో పట్టుబడిన వారిని ఏమనాలి? హైదరాబాద్‌లో 44 చెరువులను భారత రాష్ట్ర సమితి నేతలు కబ్జా చేశారు. అంబర్‌పేటలో బతుకమ్మకుంటను ఆ పార్టీ అంబర్‌పేట ఇన్‌ఛార్జి ఎడ్ల సుధాకర్‌రెడ్డి ఆక్రమించారు. చెరువుల్లోని కబ్జాలను తొలగించి పునరుద్ధరిస్తే.. దానిపై రాజకీయం చేస్తున్నారు. అహ్మదాబాద్‌లో సబర్మతి ప్రక్షాళన చేసుకున్నారు.. యూపీలో నది ప్రక్షాళన చేశారు. అహ్మదాబాద్‌లో కొత్త నగరం కట్టుకున్నారు.. తెలంగాణలో అడ్డుకుంటున్నారు. గతంలో కాంగ్రెస్ వల్లే నగరం అభివృద్ధి చెందింది. ఇప్పుడూ కాంగ్రెస్‌ను గెలిపిస్తే అభివృద్ధి పనులు జరుగుతాయి. అభివృద్ధి పనుల వల్ల పేదలకు నష్టం జరిగితే ఆదుకుంటాం. ఇళ్లు కోల్పోయిన పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తాం. ప్రజలను ఓటు అడుగుతున్నా.. మీ ఓటు ద్వారా హైదరాబాద్‌ను అభివృద్ధి చేసుకుందాం" అని సీఎం విజ్ఞప్తి చేశారు.



## సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

### స్కూల్స్, బస్టాండ్స్ నుంచి వీధి కుక్కలను పూర్తిగా తొలగించాలి

న్యూ డిల్లీ :వీధి కుక్కల సమస్యపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. విద్యాసంస్థలు, బస్సు, రైల్వే స్టేషన్లు, క్రీడా ప్రాంగణాలు, ప్రభుత్వ కార్యాలయాలు సహా పబ్లిక్ ప్రదేశాల నుంచి వీధి కుక్కలను పూర్తిగా తొలగించాలని ఆదేశించింది. వాటిని షెల్టర్లకు తరలించాలని సూచించింది.న్యాయమూర్తులు విక్రమ్ నాథ్, సందీప్ మెహతా, ఎన్.వి. అంజరియాలతో కూడిన ధర్మాసనం అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. అంతేకాదు వాటిని పట్టుకున్న తర్వాత తిరిగి అదే ప్రదేశాల్లో వదలకూడదని స్పష్టం చేసింది. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, క్రీడా ప్రాంగణాలను గుర్తించాలని ధర్మాసనం సూచించింది. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు సహా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, ఆసుపత్రులు, క్రీడా ప్రాంగణాలు, ప్రభుత్వ కార్యాలయాల్లోకి వీధి కుక్కలు ప్రవేశించకుండా నిరోధించేందుకు చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. అంతేకాదు, క్రమం తప్పకుండా ఆయా ప్రాంతాల్లో తనిఖీలు చేయాలని స్పష్టం చేసింది.

## ఉన్నత విద్యాసంస్థల వినతిపై వారంలోగా నిర్ణయం తీసుకోండి: హైకోర్టు

హైదరాబాద్, నవంబర్ 07 (వుదయం ప్రతినిధి): ప్రైవేటు ఉన్నత విద్యాసంస్థలు దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు విచారణ ముగించింది. దరఖాస్తును పరిశీలించి వారంలో నిర్ణయం తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం పోరాటంలో భాగంగా హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో 'సాంత్వన సభ' నిర్వహించేందుకు ఉన్నతా విద్యాసంస్థల సమాఖ్య దరఖాస్తు చేసుకుంది. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఉన్నందున సాంత్వన సభకు పోలీసులు అనుమతి నిరాకరించారు. దీంతో ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య హైకోర్టులో అత్యవసర పిటిషన్ దాఖలు చేసింది.పోలీసుల నుంచి వివరాలు తీసుకోవాల్సి ఉందని హోంశాఖ జీపీ మహేశ్.. విచారణ సందర్భంగా కోర్టుకు తెలిపారు. బండ్లగూడలోని అరోరా కళాశాలలో సభ పెట్టుకుంటామని సమాఖ్య తరఫు న్యాయవాది తెలిపారు. ఎక్కడ సభ పెట్టుకోవాలన్నా పోలీసుల అనుమతి తప్పనిసరి అని హోంశాఖ జీపీ స్పష్టం చేశారు. ఇరువైపులా వాదనలు విన్న ధర్మాసనం.. వారంలో పోలీసులు నిర్ణయం తీసుకోవాలని ఆదేశిస్తూ పిటిషన్‌పై విచారణ ముగించింది.

**సాంత్వన సభ వాయిదా..**

హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఈనెల 8న నిర్వహించ తలపెట్టిన సాంత్వన సభ వాయిదా వేసినట్టు ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య ప్రకటించింది. హైకోర్టు సూచనల మేరకు ఈనెల 14 వరకు సభను వాయిదా వేస్తున్నట్టు తెలిపింది.

## ఇక్కడ అవకాశాలు పుష్కలం...

# పెట్టుబడులు పెట్టండి

- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో 'తెలంగాణ' రోల్ మోడల్
- లాంగ్-టర్మ్ వాల్యూ క్రియేషన్, కో-క్రియేషన్‌కు ప్రాధాన్యం
- 'అమెరికా యూటా' రాష్ట్ర పారిశ్రామికవేత్తలకు మంత్రి శ్రీధర్ బాబు పిలుపు



హైదరాబాద్, నవంబర్ 07 వుదయం ప్రతినిధి): ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో దేశంలోనే ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలిచిన 'తెలంగాణ'లో అవకాశాలు పుష్కలమని, ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని అమెరికా – యూటా పారిశ్రామికవేత్తలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. వరల్డ్ ట్రేడ్ సెంటర్ – యూటా ఎండీ, సీవోవో డేవిడ్ కార్లెబాగ్ నేతృత్వంలోని 'యూటా పారిశ్రామికవేత్తల బృందం' శుక్రవారం సచివాలయంలో ఆయనను ప్రత్యేకంగా కలిసింది. టెక్నాలజీ, ఇన్నోవేషన్, ఏరోస్పేస్, డిఫెన్స్, అడ్వాన్స్డ్ మాన్యుఫ్యాక్చరింగ్, లైఫ్ సైన్సెస్, ఏఐ ఆధారిత హెల్త్ కేర్, క్లీన్ ఎనర్జీ, ఎడ్యుకేషన్, స్కిల్స్ తదితర రంగాల్లో 'యూటా తెలంగాణ' మధ్య ద్వైపాక్షిక సహకారం, నైపుణ్య మార్పిడికి గల అవకాశాలపై ఈ సమావేశంలో ప్రత్యేకంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... కేవలం పెట్టుబడులను ఆకర్షించడమే కాక, గ్లోబల్ ఎకానమీకి సపోర్ట్ ఇచ్చేలా, లాంగ్-టర్మ్ వాల్యూ క్రియేషన్ కు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో తీసుకొచ్చిన సంస్కరణలు, పారిశ్రామికాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు, ఏయే రంగాల్లో పెట్టుబడులకు తెలంగాణ అనుకూలం, పరిశ్రమల ఏర్పాటుకు గల అనుకూలతలు, పారిశ్రామికవేత్తలకిచ్చే ప్రోత్సాహకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం టీ-హబ్, టీ- వర్క్స్, వీ హబ్ లను వరల్డ్ ట్రేడ్ సెంటర్ – యూటా, సిలికాన్ స్లోప్స్ యూటా టెక్ స్టార్టప్‌లతో అనుసంధానించేలా చొరవ చూపాలని ప్రతినిధి బృందాన్ని ఆయన కోరారు. ఏఐ, సైబర్ సెక్యూరిటీ తదితర కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ లో యూనివర్సిటీ ఆఫ్ యూటా, బీవైయూ, న్యూమాంట్ యూనివర్సిటీలతో కలిసి రాష్ట్రంలోని ప్రముఖ విద్యా సంస్థలు ఉమ్మడి అకడమిక్, రీసెర్చ్ ప్రోగ్రామ్ లను చేపట్టేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 'యూటా' రాష్ట్రంతో పటిష్ఠమైన, దీర్ఘకాలిక భాగస్వామ్యాన్ని నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ ద్వైపాక్షిక సహకారం పెట్టుబడులకే పరిమితం కాకుండా ఇన్నోవేషన్, స్కిల్స్, టెక్నాలజీ రంగాల్లోఉమ్మడి ఆవిష్కరణలకు దిక్సూచీగా మారాలని మంత్రి శ్రీధర్ బాబు ఆకాంక్షించారు. తెలంగాణ లాంటి ఫాస్ట్-గ్రోయింగ్, డైనమిక్, ప్రో-యాక్టివ్ రాష్ట్రంతో కలిసి పని చేసేందుకు 'యూటా' సిద్ధంగా ఉందని డేవిడ్ కార్లెబాగ్ అన్నారు. రాబోయే రోజుల్లో ద్వైపాక్షిక సహకారం, నైపుణ్య మార్పిడి విషయంలో తెలంగాణతో కలిసి చురుగ్గా పని చేస్తామన్నారు. కార్యక్రమంలో యూటా హౌజ్ ఆఫ్ రిప్రజంటేటివ్స్ జేసన్ థాంప్సన్, మాట్ మాక్‌ఫెర్సన్, నికోల్ మాక్‌ఫెర్సన్, లైఫ్ టైం ప్రెసిడెంట్ బీజే హోకే, జేకేడీ ప్రెసిడెంట్ మైక్ నెల్సన్, మోనెరె ఏఐ సీఈవో, కో-ఫౌండర్ మౌ నంది, భారత్ వ్యాలీ అడ్వైజర్లు స్టీవ్ వుడ్, సున్‌హోష్ లోడే, ఎక్విప్ సోషల్ ఇంపాక్ట్ టెక్నాలజీస్ ఫౌండర్ లక్ష్మినారాయణ, ఐఐఆర్ఎఫ్ గురు సౌలే తదితరులు పాల్గొన్నారు.



# వందేమాతరం మూలభావం అదే

దిల్లీ: వందేమాతరం గేయం ఒక స్వప్నం, ఒక సంకల్పం, ఒక మంత్రం అని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. అది దేశమాత ఆరాధన, సాధన అని పేర్కొన్నారు. ఈ గేయం మనందరినీ పురాణ ఇతిహాసాల్లోకి తీసుకెళ్తుందని చెప్పారు. "వందేమాతరం శబ్దం ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది. భవిష్యత్తుకు సరికొత్త భరోసా ఇస్తుంది. ఈ సామూహిక గేయాలాపన అద్భుత అనుభవం. ఒకే లయ, స్వరం, భావంతో గేయాలాపన హృదయాన్ని స్పందింపజేస్తుంది" అని అన్నారు.

వందేమాతరం 150 ఏళ్ల స్మారకోత్సవాలు నిర్వహించుకుంటున్నామని, ఇవి దేశ ప్రజలకు ప్రేరణనిస్తాయని మోదీ అన్నారు. "వందేమాతరం స్మారక స్టాంపు, నాణెం విడుదల చేశాం. ప్రతి గీతానికి ఒక మూలభావం, సందేశం ఉంటుంది. మన వందేమాతరం మూలభావం భారత్, మా భారతి" అని పేర్కొన్నారు. శుక్రవారం దిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో వందేమాతరం 150వ స్మారకోత్సవంలో పాల్గొన్న ప్రధాని మోదీ మాట్లాడారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్ల మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన 'వందేమాతరం' గేయానికి శుక్రవారంతో 150 ఏళు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ గేయాన్ని నవంబరు 7, 1875న బంకించంద్ర ఛటర్జీ రచించారు. ఈ గేయం.. తొలిసారి ఛటర్జీ రాసిన 'ఆనంద్ మఠ్' నవలలో ప్రచురితమైంది.



## చేవెళ్ల ప్రమాద బాధితులకు కల్వకుంట్ల కవిత పరామర్శ

హైదరాబాద్, నవంబర్ 07 వుదయం ప్రతినిధి): చేవెళ్ల బస్సు ప్రమాద బాధితులను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత శుక్రవారం పరామర్శించారు. ప్రమాదంలో మృతి చెందిన వికారాబాద్ జిల్లా యాలాల మండలం పెర్కంపల్లి గ్రామానికి చెందిన అక్కాచెల్లెళ్ళు సాయి ప్రియ, నందిని, తనూష తల్లిదండ్రులు ఎల్లయ్య గౌడ్ అంబికను పరామర్శించిన ఆమె వారికి ధైర్యం చెప్పి ఓదార్చారు.

## ఫుట్ బాల్ కోచ్ రిచర్డ్ అలెన్‌ను సత్కరించిన మంత్రి వాకిటి శ్రీహరి



హైదరాబాద్, నవంబర్ 07 వుదయం ప్రతినిధి): క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరిని ప్రముఖ ఫుట్ బాల్ కోచ్ రిచర్డ్ అలెన్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అంతర్జాతీయ స్థాయిలో ఫుట్బాల్ అభివృద్ధి కోసం పలు హోదాల్లో అలెన్ పని చేసారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి ఆమెను శాలువాతో సత్కరించారు. తెలంగాణలో ఫుట్ బాల్ అభివృద్ధి పై వారు ఈ సందర్భంగా చర్చించారు. తెలంగాణలో ఫుట్ బాల్ క్రీడాభివృద్ధికి తన విలువైన సేవలు అందజేయాలని అలెన్‌ను మంత్రి కోరారు. కార్యక్రమంలో తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, స్పోర్ట్స్ విసి & ఎండి సోనీ బాలాదేవి తదితరులు పాల్గొన్నారు.

# మనుషులు సోదరభావంతో బతకడానికి ఉద్దేశించబడినవే చట్టాలు



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 07(వుదయం ప్రతినిధి): మనుషులు కలసి మెలసి జీవించడానికే చట్టాలు ఏర్పడ్డాయని, ఎప్పుడైతే ఇద్దరి మధ్య వివాదం తలెత్తుతుందో అప్పుడు వారిని చక్కదిద్దడానికి చట్టం పనిచేయడం ప్రారంభిస్తుందని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్ అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో జాతీయ న్యాయసేవల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి అతిధిగా హాజరైన జడ్జి మాట్లాడుతూ చట్టాలను వినియోగించుకోవడం తో పాటు పౌరుల బాధ్యతలను తెలుసుకొని మెలగాలని సూచించారు. న్యాయ సహాయం అనేది ముందుకు నడిపించే విధంగా ఉండాలని, సామాజిక స్పృహ కలిగి వున్నప్పుడే అది సాధ్యం అవుతుందని తెలిపారు. కేసులు, వివాదాలు లేని సమాజ నిర్మాణం కోసమే న్యాయసేవాధికార సంస్థ పనిచేస్తుందని, లక్ష్యం నెరవేరినప్పుడు గొప్ప సమాజం ఏర్పడుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ ప్లీడర్ బొట్ల సుధాకర్, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి. శ్రీనివాస చారి, ప్రధాన కార్యదర్శి వి. శ్రావణ్ రావు, చీఫ్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ వి. శ్రీనివాస్, కే.అక్షయ, న్యాయవాదులు మంగళపల్లి రాజ్ కుమార్, కే.అఖిల, పారా లీగల్ వాలంటీర్లు, కోర్టు సిబ్బంది, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మృతదేహంపై పూలమాల వేసిన ఎఎంసి వైస్ చైర్మన్ శాఖమూరి.



ఖానాపురం, నవంబర్ 07 (వుదయం ప్రతినిది): మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు మొలకల మురహరి తాత మొలకల సాయిలు(73) అనారోగ్యంతో మృతిచెందగా మృతదేహాన్ని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు మృతదేహంపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వీరమనేని సాగర్ రావు, మండల ప్రధాన కార్యదర్శి ఎస్.కె లాల్ సాహెబ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు లింగిడి వెంకటేశ్వర్లు, బ్లాక్ సభ్యుడు గిరగాని నరసయ్య, మాజీ వార్డు సభ్యుడు ,చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వందేమాతరం గీత ఆలాపన



హసన్ పర్తి, నవంబర్ 07 (వుదయం ప్రతినిధి) : ప్రముఖ బెంగాలీ రచయిత, ఆధునిక సాహితీ సామ్రాట్ బంకించంద్ర ఛటర్జీ రచించిన జాతీయ గీతం 'వందేమాతరానికి' 150 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ ఆధ్వర్యంలో వందేమాతరం గీతాన్ని ఆలకించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వందేమాతర గేయాన్ని బంకించంద్ర ఛటర్జీ రాసిన 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వందేమాతర గేయం యొక్క ప్రాముఖ్యతను గ్రంథాలయ సిబ్బందికి మరియు పాఠకులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, జూనియర్ అసిస్టెంట్ సంతోష్ కుమార్, ఇంటర్నెట్ సెక్షన్ నిర్వాహకులు రాజేష్, గ్రంథాలయ సిబ్బంది మరియు పాఠకులు పాల్గొన్నారు

# గ్రామాల అభివృద్ధికి గ్రామస్థాయిలో పనిచేసే అధికారులే కీలకం

**- అదనపు కలెక్టర్ దేవ సహాయం**




నాగర్ కర్నూల్ నవంబర్ 07(వుదయం ప్రతినిధి): గ్రామస్థాయిలో ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరిస్తూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు గ్రామస్థాయి అధికారులే కీలకమని, సమాచార హక్కు చట్టం, గ్రామసభల నిర్వహణ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని నాగర్ కర్నూల్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం అన్నారు. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ డాక్టర్ మర్రి చె న్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ నుంచి మాస్టర్ ట్రైనర్ కృష్ణ గ్రామ సభల్లో పాల్గొనే గ్రామస్థాయి పనిచేసే వివిధ శాఖల అధికారులకు శుక్రవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ సమావేశం మందిరంలో ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ దేవ సహాయం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...... గ్రామస్థాయి అధికారులు ప్రతి నెలా గ్రామ సభలు నిర్వహించి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు, ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించడమే కాకుండా సమస్యలను పరిష్కరిం చాల్సి పూర్తి బాధ్యత గ్రామస్థాయిలో పనిచేసే అధికారులకే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. లైన్ డిపార్ట్ మెంట్లు అయిన పంచాయతీరాజ్, సంక్షేమ శాఖ, నీటిపారుదల, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధిశాఖ, విద్య,వైద్య శాఖల నుంచి 35 మంది గ్రామస్థాయి సిబ్బంది శిక్షణ కార్య క్రమంలో పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు,లైన్ డిపార్ట్ మెంట్ సిబ్బందితోపాటు సెం టర్ ఆఫ్ ఎక్సలెన్స్ సహాయ కార్యనిర్వహణ అధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# బియ్యపు గింజపై వందేమాతర గీతం.

**- మైక్రో ఆర్టిస్ట్ శ్రీ రామోజు జయకుమార్.**





నర్సంపేట నవంబర్ 7 (వుదయం ప్రతినిధి):నర్సంపేట పట్టణంలోని మైక్రో ఆర్టిస్ట్ శ్రీరామోజు జయకుమార్ అజరామర గీతం వందేమాతర గీతం. మాతృభూమి దాస్యశృంకలాలను తెంచేదుకు స్వతంత్రోద్యమ స్ఫూర్తి ని రగిలించిన గీతం వందేమాతర గీతం అని మైక్రో ఆర్టిస్ట్ శ్రీరామోజు జయకుమార్ అన్నారు. బంకించంద్ర చటర్జి రాసిన ఈ గీతం నేటికీ 150 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా మైక్రో ఆర్టిస్ట్ జాతీయ అవార్డు గ్రహీత శ్రీరామోజు జయకుమార్ బియ్యపు గింజపై 191 ఆంగ్ల అక్షరాలతో రాసిన వందేమాతర గీతంను మరోసారి మననం చేసుకున్నారు. ప్రజలంతా కూడా దేశభక్తిని కోనసాగిస్తూ దేశ ఉన్నతిలో భాగస్వామ్యులుకావాలని జయకుమార్ ఆకాంక్షించారు.

# కోట్లాది ప్రజల గుండె చప్పుడు.. 'వందేమాతరం' గీతానికి 150ఏళ్లు!

**- జెడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ ఊర్కొండపేటలో**



ఊర్కొండ న్యూస్ 7(వుదయం ప్రతినిధి): 'వందేమాతరం'కు ఇప్పుడు 150 సంవత్సరాలు పూర్తయ్యాయి! ఈ గీతాన్ని బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించారు. ఈ నేపథ్యంలో 150ఏళ్ల చరిత్రగల వందేమాతరం. ప్రభుత్వ పాఠశాల %ఆూఏూ% స్కూల్ శుక్రవారం ఉపాధ్యాయుల విద్యార్థులు కలిసి వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు . 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమంలో ఈ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రహీం. ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు

# ఇల్లంద వ్యవసాయ మార్కెట్ సందర్శించిన కలెక్టర్



వర్ధన్నపేట నవంబర్ 7 (వుదయం ప్రతినిధి): వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ ను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదా సందర్శించి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కు కేటాయించబడిన డ్రై హెడ్ మిషన్ ( వడ్లు అరెబెట్టే మిషన్) తో వడ్లు ఎలా అరాబెట్టుకోవాలనే విషయం పై రైతులకు అవగాహన కల్పించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమములో మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, వర్ధన్నపేట తహశీల్దార్ విజయ్ సాగర్,మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్ రాజు, అగ్రికల్చర్ అధికారి విజయ్ కుమార్,పౌర సరఫరా శాఖ అధికారులు ఐకెపి ధాన్యం కొనుగోలు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# బిజేఆర్ ఒకేషనల్ కళాశాలలో వందేమాతరం గీతాలాపన



నారాయణపేట టౌన్ నవంబర్ 07( వుదయం ప్రతినిధి): వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థిని విద్యార్థులచే వందేమాతర గీతాలాపన చేశారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కే సాయప్ప మాట్లాడుతూ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా దేశాన్ని ఏకతాటిపైకి తెచ్చేందుకు మహాజ్వాల మంత్రం వందేమాతర గీతాన్ని రచించారని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా వందేమాతర గీతాలాపన కళాశాలలో నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

# తాహసిల్దార్ కార్యాలయంలో వందేమాతర గేయాన్ని ఆలకించిన అధికారులు ప్రజలు.

**- వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు పూర్తి.**



ఖానాపురం, నవంబర్ 07 (వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయం ఆవరణలోని తాహసిల్దార్ నంగునూరి రమేష్ ఆధ్వర్యంలో వందేమాతర గేయమును అధికారులు నాయకులు ప్రజలు ఆలకించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ వందేమాతర గేయమును బంకించంద్ర చటర్జి రాసిన నేటికీ 150 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా వందేమాతర గేయం యొక్క ప్రాముఖ్యతను నాయకులకు ప్రజలకు తాహసిల్దార్ వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రాజారేణుక, ఏఎస్ఓ సుగుణ, ఆర్ఐ చెనుమల్ల స్వామి, ఎమ్మార్ఐ గాయత్రీరావు, జూనియర్ అసిస్టెంట్లు శివకోటి, రమేష్, సుధాకర్, అనిల్, సతీష్ రెడ్డి, జిపిఓలు రాజు, మహేందర్, అనిల్, నాగరాజు, వెంకటేశ్వర్లు, కుమారస్వామి, స్వరూప, స్వప్న, హైమ, నాయకులు కోరే రాములు, ఎస్కే లాల్ సాబ్, జాటోత్ సదర్ లాల్, కోగంటి ప్రభాకర్ రావు, అర్జున్ రావు, వీఆర్ఏలు యాదగిరి, సారయ్య, దూడయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశభక్తిని పెంపొందించేందుకే వందే మాతరం సామూహిక గీతాలాపన

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 07(వుదయం ప్రతినిధి): దేశభక్తిని మరింతగా పెంపొందించే కార్యక్రమంగా వందే మాతరం సామూహిక గీతాలావన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సామూహిక వందేమాతర గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రజలలో దేశభక్తి భావాన్ని పెంపొందించడానికి, భారత చరిత్రలో వందే మాతరం గీతానికి ఉన్న విశిష్ట స్థానాన్ని తెలియజేయడానికి ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన వివరించారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహణ పట్ల ప్రజల్లో ఉత్సాహం గుండెల నిండుగా జాతీయ భావం నెలకొందని ఆయన వెల్లడించారు. జాతీయ భావన, ఐక్యత, సామూహిక భావం పెంపొందించే దిశగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఐక్యతకు దోహదపడతాయని తెలిపారు. వందేమాతర గీతం భారత స్వాతంత్ర్య పోరాటంలో ప్రజల్లో దేశభక్తి భావాన్ని రగిలించిన గీతమని, స్వాతంత్ర్య సమరయోధులందరిలో ఉత్సాహానికి, శక్తికి ప్రతీకగా నిలిచిందని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఊపిరి తీసుకునే కొత్త జీవితం లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ ద్వారా ఆశాకిరణం

**- డాక్టర్లు వడ్డెపల్లి చేతన్ రావు, భలే మంజునాథ్**



హనుమకొండ, నవంబర్ 07 (వుదయం జిల్లా ప్రతినిధి): మందులతో నియంత్రించలేని తీవ్రమైన ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడుతున్న రోగులకు లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ జీవం తిరిగి ఇచ్చే వైద్య పద్ధతి. ఇందులో దెబ్బతిన్న ఊపిరితిత్తులను బ్రెయిన్‌డెడ్ దాతల ఆరోగ్యకరమైన ఊపిరితిత్తులతో మార్చి రోగులు తిరిగి స్వేచ్ఛగా శ్వాసించగలుగుతారని హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ కన్సల్టెంట్ ట్రాన్స్‌ప్లాంట్ పల్మనాలజిస్ట్ డాక్టర్ వడ్డెపల్లి చేతన్ రావు ఆసుపత్రి అన్నారు. శుక్రవారం హనంకొండ బాలసముద్రం యశోద హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ భారతదేశంలో ఈ రంగంలో ఇటీవల సంవత్సరాల్లో గణనీయమైన పురోగతి సాధించబడింది. హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రులు దేశంలోనే ప్రముఖ లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ కేంద్రంగా ఎదిగాయి. ఇక్కడ పల్మనరీ ఫైబ్రోసిస్, కఫ్, బ్రాంకికేటాసిస్, పోస్ట్–కోవిడ్ లంగ్ డ్యామేజ్ వంటి సంక్లిష్ట వ్యాధులకు విజయవంతమైన ట్రాన్స్‌ప్లాంట్లు నిర్వహించబడ్డాయి. అనంతరం హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ సర్జన్ భలే మంజునాథ్ మాట్లాడుతూ ఇందులో ఒక చారిత్రాత్మక ఘట్టంగా, యశోద ఆసుపత్రులు భారతదేశంలో మొదటిసారిగా పారాక్వాట్ వల్ల జరిగిన ఊపిరితిత్తుల ఫైబ్రోసిస్‌కి విజయవంతమైన లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ చేశారు. మరో విశేష ఘట్టంగా, 12 సంవత్సరాల వయస్సు గల బాలుడు పారాక్వాట్ కారణంగా ఊపిరితిత్తుల నష్టం పొందిన తర్వాత ప్రపంచంలోనే అత్యంత పిన్న వయస్కుడిగా విజయవంతంగా లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ పొందాడు. ట్రాన్స్‌ప్లాంట్ తర్వాత సంరక్షణ చాలా ముఖ్యం ఇన్ఫెక్షన్ నియంత్రణ, క్రమం తప్పని ఫాలోఅప్‌లు, పునరావాసం మానసిక ప్రోత్సాహం దీర్ఘకాల ఫలితాలకు కీలకం. చాలా మంది రోగులు ఇప్పుడు సాధారణ జీవితానికి తిరిగి వచ్చి విద్య, ఉద్యోగం, కుటుంబ జీవితాన్ని ఆనందంగా కొనసాగిస్తున్నారు. అయితే ఈ అద్భుతాల వెనుక అవయవదానం అత్యంత ముఖ్యమైనది. ఒక్క దాత ఎనిమిది ప్రాణాలను రక్షించగలడు. ప్రతి ఒక్కరూ అవయవదానం చేయాలనే సంకల్పం తీసుకుంటే మరెంతోమందికి జీవనావకాశం లభిస్తుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది సాయి వెంకట మద్దు, విజయ్,తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయంలో వందేమాతరం సామూహిక గీతాలాపన



మహబూబ్ నగర్, నవంబర్ 07 (వుదయం ప్రతి నిధి): వందే మాతరం జాతీయ గీతాన్ని మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కలెక్టరేట్ లో వందేమాతరం గీతాన్ని సామూహికంగా ఆలపించారు. కలెక్టర్ విజయేందిర బోయి ఆధ్వర్యంలో అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది అందరూ స్వచ్ఛందంగా పాల్గొని దేశభక్తి భావాన్ని చాటారు. వందేమాతరం గేయం ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని పెంపొందిస్తుందని, దేశ చరిత్రలో ఈ గేయం విశేష ప్రాధాన్యత కలిగి ఉందన్నారు. సామూహిక గీతాలాపనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, కిరణ్ కుమార్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ కలెక్టరేట్ సువర్ణ రాజ్,అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భారత్‌తో వాణిజ్య చర్చలు సానుకూలంగా ఉన్నాయి



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ త్వరలో భారత పర్యటనకు రానున్నట్లు సంకేతాలిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీని 'గొప్ప వ్యక్తి' అని, 'తన మిత్రుడు' అని అభివర్ణించారు.భారత్‌తో వాణిజ్య చర్చలు సానుకూలంగా ముందుకు సాగుతున్నాయని ఆయన తెలిపారు.గురువారం వైట్‌హౌస్‌లో జరిగిన మీడియా సమావేశంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. భారత పర్యటనకు సంబంధించిన ఓ ప్రశ్నకు ఆయన బదులిస్తూ ఆయన మోదీ నా మిత్రుడు. మేమిద్దరం మాట్లాడుకుంటాం. నేను భారత్‌కు రావాలని ఆయన కోరుకుంటున్నారు. దాని గురించి మేం ఆలోచిస్తాం. నేను తప్పకుండా వెళ్తాను. ఆయన గొప్ప వ్యక్తి అని అన్నారు. వచ్చే ఏడాది పర్యటన ఉంటుందా అని అడగ్గా అవును ఉండొచ్చు అని బదులిచ్చారు. 2020లో తన భారత పర్యటనను గుర్తుచేసుకుంటూ అది ఒక అద్భుతమైన పర్యటన అని ట్రంప్ వ్యాఖ్యానించారు.ట్రంప్ ఈ ప్రకటన చేయడానికి కొద్ది రోజుల ముందే వైట్‌హౌస్ కూడా భారత్-అమెరికా సంబంధాలపై స్పందించింది. ట్రంప్‌కు ప్రధాని మోదీపై ఎంతో గౌరవం ఉందని, వారిద్దరూ తరచుగా మాట్లాడుకుంటారని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లెవిట్ మంగళవారం తెలిపారు. వాణిజ్య చర్చల గురించి మాట్లాడుతూ, ట్రంప్ బ[illegible]ందం భారత అధికారులతో తీవ్రమైన చర్చలు జరుపుతోందని ఆమె వెల్లడించారు.ఇరు దేశాల మధ్య బలమైన సంబంధాలకు నిదర్శనంగా ఇటీవల వైట్‌హౌస్‌లో జరిగిన దీపావళి వేడుకలను, సెర్గియో గోర్‌ను తదుపరి రాయబారిగా నియమించడాన్ని లెవిట్ ప్రస్తావించారు. అక్టోబర్ 21న జరిగిన దీపావళి కార్యక్రమంలో కూడా ట్రంప్ మాట్లాడుతూ, మోదీ ఒక గొప్ప వ్యక్తి అని, భారత ప్రజలంటే తనకెంతో ఇష్టమని పేర్కొన్నారు.ఇదే సమయంలో రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లను చాలా వరకు నిలిపివేసిందని ట్రంప్ తన తాజా మీడియా సమావేశంలో పేర్కొనడం గమనార్హం.

# ఎన్నికల అధికారులే దొంగలకు సహకరిస్తున్నారు..




న్యూఢిల్లీ: హర్యానాలో ఓటు చోరీ జరిగిందని తాను సాక్షాలతో నిరూపించానని, ఒక రాష్ట్రంలో అధికారాన్ని ఎలా దొంగిలించారో వివరించానని కాంగ్రెస్ కీలక నేత రాహుల్ గాంధీ తెలిపారు. అలాగే బిహార్‌లో చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)తో ఓటర్ల జాబితాలో ఎలా మార్పులు చేస్తున్నారో వివరిస్తూ తాను 'ఓటర్ అధికార్ యాత్ర' కూడా చేపట్టానని గుర్తుచేశారు. బిహార్ తొలిదశ ఎన్నికల్లో మారుమూల ప్రాంతాల నుంచి కూడా వస్తున్న వీడియోలో 'ఓటు చోరీ' జరుగుతుందనడానికి మరింత ఊతమిస్తున్నాయన్నారు. ఎన్నికలకు ముందే లక్షలాది మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించారని, ఇప్పుడు పలుచోట్ల ప్రజలను ఓట్లు కూడా వేయనివ్వడం లేదని విమర్శించారు. అదే సమయంలో వేరే రాష్ట్రాల్లో ఓట్లు వేసిన కొందరు బీజేపీ నేతలు, కార్యకర్తలు బిహార్‌లో కూడా ఓట్లేస్తున్నారని విమర్శించారు. ఇలా ఓటు చోరీతో ఏర్పాటైన ప్రభుత్వాలు ఎప్పుడూ యువకులు, జెన్ జీ, ఇతర ప్రజల కోసం పని చేయదన్నారు. ఇలా ప్రజాస్వామ్యం ఖూనీ జరగడానికి బాధ్యులు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్లయిన జ్ఞానేశ్ కుమార్, సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషీనే అని ఆయన ఆరోపించారు. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించే బాధ్యత తీసుకున్న వీళ్లే.. ప్రజల భవిష్యత్తును దొంగిలించడలో భాగస్వాములవుతున్నారని విమర్శించారు.

# రోడ్డు ప్రమాద ప్రాణదాతలకు భారీ నజరానాలు

న్యూఢిల్లీ: ప్రస్తుత రోజుల్లో రోడ్డు మీద ఎంత పెద్ద ప్రమాదం జరిగినా చూసి చూడనట్టు పోతున్నారు. పోలీసు కేసులు, స్టేషన్ల చుట్టూ తిరగాలనే భయంతో పట్టించుకోకుండా వెళ్లిపోయేవారు ఎక్కువగా ఉంటున్నారు. ఇలాంటి అత్యవసర పరిస్థితుల్లో స్పందించి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించే ప్రాణదాతలకు కేంద్ర ప్రభుత్వం "గుడ్ సమరిటన్ పథకం" ద్వారా భారీ నజరానాలు అందించేందుకు సిద్ధం అయింది. ఈ పథకం కింద ప్రాణదాతలను ప్రోత్సహించేందుకు రూ.5 వేల నగదు, ప్రశంసాపత్రం ఇస్తుంది. ఏటా ఎక్కువ మందిని కాపాడిన 10 మందికి రూ.లక్ష అదనపు ప్రోత్సాహం అందజేస్తుంది. గంటలోపు క్షతగాత్రులను ఆసుపత్రికి చేర్చిన తర్వాత స్థానిక పోలీసులకు సమాచారం ఇస్తే 'ప్రాణదాత'గా పేరు, వివరాలతో ఎక్నాలెడ్జ్‌మెంట్ ఇస్తారు. పోలీసులు జిల్లా అప్రైజల్ కమిటీ (కలెక్టర్)కు పంపగా అక్కడి నుంచి రాష్ట్ర రవాణా కమిషనర్‌కు సిఫారసు చేస్తే రవాణాశాఖ ప్రాణదాతల ఖాతాలో రూ.5వేలు జమ చేసి ప్రశంసాపత్రం అందజేస్తుంది. ఒక వ్యక్తికి ఏడాదికి గరిష్ఠంగా అయిదుసార్లు ఈ అవార్డు లభిస్తుంది. రోడ్డు ప్రమాద బాధితులకు స్వచ్ఛంద సహాయం చేసే వారిని వేధింపులు, నిర్బంధం నుంచి గుడ్ సమరిటన్ చట్టం రక్షిస్తుంది.

వారు ఎలాంటి సివిల్, క్రిమినల్ బాధ్యత వహించరు. అలాగే క్షతగాత్రులను చేర్చిన వెంటనే ఆసుపత్రి నుంచి వెళ్లిపోవచ్చు. వ్యక్తిగత వివరాల ఐడీలు ఇవ్వనక్కర్లేదు. చికిత్స ఖర్చులు కూడా భరించనవసరం లేదని అధికారులు చెబుతున్నారు. కాబట్టి ఇకపై ఎక్కడైనా ప్రమాదం జరిగితే ఎందుకు రిస్క్ అనుకోకుండా క్షతగాత్రులను ఆసుపత్రికి చేర్చి, ప్రాణదాతలు అవ్వండి.

# దక్షిణ భారతదేశంపై కన్నేసిన డీగ్యాంగ్



న్యూఢిల్లీ: దావూద్ ఇబ్రహీం సిండికేట్ (డీ-గ్యాంగ్) ఇప్పుడు తన డ్రగ్స్ వ్యాపారాన్ని దక్షిణ భారతదేశానికి విస్తరించేందుకు భారీ ప్రణాళిక రచిస్తోంది. ఉత్తరాది రాష్ట్రాలైన మహారాష్ట్ర, గుజరాత్‌లలో కార్యకలాపాలు దెబ్బతినడంతో దక్షిణాది మార్కెట్‌పై కన్నేసింది.ఇందుకోసం ఒకప్పటి శ్రీలంక మిలిటెంట్ సంస్థ లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం (ఎల్‌టీటీఈ) నెట్‌వర్క్‌ను వాడుకునేందుకు ప్రయత్నిస్తోందని భారత నిఘా వర్గాలు గుర్తించాయి. ఈ రెండు ప్రమాదకర శక్తులు చేతులు కలపడం దేశ భద్రతకు పెను సవాల్‌గా మారనుందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.నిఘా వర్గాలు సేకరించిన సమాచారం ప్రకారం, డీ-గ్యాంగ్ సభ్యులు శ్రీలంక, భారత్‌లోని మాజీ ఎల్‌టీటీఈ కార్యకర్తలు, సానుభూతిపరులతో సంప్రదింపులు జరుపుతున్నారు. డ్రగ్స్ రవాణాకు అనువైన మార్గాలను గుర్తించి, వ్యాపారాన్ని నడిపించేందుకు వారి సహాయం కోరుతున్నారు. శ్రీలంక సైన్యం చేతిలో దారుణంగా దెబ్బతిని, నిధుల కొరతతో బలహీనపడిన ఎల్‌టీటీఈకి ఇది ఒక అవకాశంగా కనిపిస్తోంది. డీ-గ్యాంగ్‌తో పొత్తు ద్వారా వచ్చేడబ్బుతో మళ్లీ పుంజుకోవాలని, కొత్తగా సభ్యులను చేర్చుకుని, ఆయుధాలు సమకూర్చుకోవాలని ఎల్‌టీటీఈ భావిస్తున్నట్లు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) సైతం తన దర్యాప్తులో గుర్తించింది. ఈ కలయిక ఇరు వర్గాలకూ ప్రయోజనకరంగా ఉంది. డీ-గ్యాంగ్‌కు డబ్బు, వనరులు ఉన్నాయి. కానీ, దక్షిణాదిలోని భూ, సముద్ర మార్గాలపై వారికి పట్టు లేదు. మరోవైపు ఎల్‌టీటీఈకి ఈ ప్రాంతంపై పూర్తి అవగాహన ఉంది. వారి నెట్‌వర్క్, అనుభవం డీ-గ్యాంగ్‌కు డ్రగ్స్ రవాణాలో కీలకం కానున్నాయి. గతంలో పాక్ జలసంధి మీదుగా జరిగే డ్రగ్స్ దందా మొత్తం ఎల్‌టీటీఈ నియంత్రణలోనే ఉండేది. 1980ల నుంచే ఈ వ్యాపారంలో ఉన్న ఎల్‌టీటీఈ, శ్రీలంకను అంతర్జాతీయ డ్రగ్స్ రవాణాకు కేంద్రంగా మార్చింది.సుమారు మూడేళ్ల క్రితం కూడా ఎల్‌టీటీఈ సభ్యులు శ్రీలంక నుంచి భారత్‌కు ఆయుధాలు, డ్రగ్స్ స్మగ్లింగ్ చేస్తూ లక్షద్వీప్ వద్ద అధికారులకు పట్టుబడ్డారు. ఇప్పుడు డీ-గ్యాంగ్‌తో జతకట్టడం ద్వారా వారి కార్యకలాపాలు మరింత పెరిగే ప్రమాదం ఉంది.

## ఒత్తిడి ఎత్తుగడల వల్ల ఫలితం లేదు

సైబర్ నేరాలను లక్ష్యంగా చేసుకుంటూ ట్రంప్ ప్రభుత్వం తాజాగా విధించిన ఆంక్షలపై ఉత్తర కొరియా గురువారం తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. తమ దేశం పట్ల అమెరికా ఘర్షణా వైఖరిని అవలంబిస్తోందని, తాము కూడా ప్రతీకార చర్యలు తీసుకుంటామని ఉత్తర కొరియా ఉప విదేశాంగ మంత్రి కిమ్ ఉన్ చోల్ పేర్కొన్నారు. సైబర్ నేరాల పథకాల ద్వారా మనీ లాండరింగ్ పాల్పడుతున్నారంటూ ఉత్తరకొరియా బ్యాంకర్లతో సహా 8మంది వ్యక్తులపై, రెండు సంస్థలపై మంగళవారం అమెరికా ఆర్థిక విభాగం ఆంక్షలు విధించింది. ఈ నేపథ్యంలో ఉత్తరకొరియా స్పందిస్తూ అమెరికా ఆంక్షలు, ఒత్తిడి తీసుకువచ్చే ఎత్తుగడల వల్ల ఎలాంటి ఫలితాలు వుండబోవని స్పష్టం చేసింది. దీనివల్ల ఉత్తర కొరియా ఆలోచనా వైఖరి, అభిప్రాయాలు మారబోవని, ప్రస్తుతమున్న వ్యూహాత్మక పరిస్థితులు మారవని కిమ్ ఉన్ చోల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దౌత్యాన్ని పునరుద్ధరించాలంటే ముందుగా అణ్వాయుధాలను విడనాడాలంటూ అమెరికా చేసిన డిమాండ్‌ను కిమ్ ఇటీవల తోసిపుచ్చారు.

## 73 ఏళ్ల రికార్డులు బద్దలు కొట్టిన బిహార్ పోలింగ్

బీహార్: బిహార్ తొలిదశ పోలింగ్ అద్భుతంగా జరిగింది. మొదటి దశలో ఏకంగా 64.66 శాతం పోలింగ్ నమోదవడం గమనార్హం. 73 ఏళ్ల బిహార్ చరిత్రలో ఇంత పోలింగ్ నమోదవడం ఇదే తొలిసారని గణాంకాలు చెప్తున్నాయి. విపక్ష ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్, విపక్షాల సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్, తమ కుటుంబాలతో కలిసి పట్నాలో ఓటు వేశారు. కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్, బిహార్ డిప్యూటీ సీఎం విజరు కుమార్ సిన్హా, కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ తదితర ప్రముఖులు కూడా తొలి దశ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బిహార్‌లోని 121 నియోజకవర్గాల్లో ఈ ఎన్నికలు జరిగాయి. ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత ఈవీఎంలను లాక్ చేసిన ఎన్నికల అధికారులు.. వాటిని స్ట్రాంగ్ రూమ్స్‌కు తరలించారు. తొలి దశ ఎన్నికల్లో నమోదైన 64.66 శాతం ఓటింగ్ ఇప్పటి వరకు బిహార్ చరిత్రలో నమోదైన అత్యధిక పోలింగ్ కావడం గమనార్హం. అంతకు ముందు 2000 సంవత్సరంలో నమోదైన 62.57 శాతమే అత్యధికంగా ఉండేది. లోక్‌సభ ఎన్నికల్లో అయితే 1998లో బిహార్ 64.6 శాతం ఓటింగ్ నమోదు చేసింది. కానీ అసెంబ్లీ ఎన్నికల్లో ఈ మార్కును ఇంతకు ముందు ఎప్పుడూ అందుకోలేదు. ఈసారి ప్రజలు భారీగా తరలివచ్చి ఓట్లు వేయడంపై సీఈసీ జ్ఞానేశ్ కుమార్.. ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఎప్పుడైనా ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెరిగిందంటే ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత ఉందనేది నిపుణులు చెప్పే మాట. గత మూడు ఎన్నికల్లో బిహార్‌లో ఇలాగే జరిగింది. 2010లో బీజేపీతో కలిసి నితీశ్ కుమార్‌కు చెందిన జేడీయూ గెలిచింది. అప్పుడు ఓటింగ్ 52.73 శాతంగా నమోదైంది. 2015లో ఓటింగ్ శాతం 56.91 శాతానికి పెరిగింది. ఆ టైంలో విపక్ష ఆర్జేడీతో జట్టుకట్టిన జేడీయూ నెగ్గింది. అంటే జేడీయూ-బీజేపీ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చినట్లే కదా. 2020లో మళ్లీ కమలం పార్టీతో జట్టు కట్టిన నితీశ్.. మరోసారి గెలిచారు. ఆ టైంలో 57.29 శాతం ఓటింగ్ జరిగింది. 2020లో తొలి దశ ఓటింగ్ 56.2 శాతమే. కానీ ఈసారి 64.66 శాతం ఓటింగ్ జరిగింది. అంటే ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత పెరిగిందని విశ్లేషకుల అభిప్రాయం.

## ఎస్‌బీఐ వ్యక్తిగత ప్రమాద బీమా

న్యూఢిల్లీ: చాలా తక్కువ ఖర్చుతో మీ కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించే ఒక అద్భుతమైన అవకాశం అందుబాటులో ఉంది. ప్రభుత్వ రంగ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) తమ ఖాతాదారుల కోసం అత్యంత చౌకైన వ్యక్తిగత ప్రమాద బీమా పథకాన్ని అందిస్తోంది. రోజుకు కేవలం రూ.6 కన్నా తక్కువ ప్రీమియంతో ఏకంగా రూ.40 లక్షల బీమా ప్రయోజనం పొందే అవకాశాన్ని కల్పిస్తోంది.ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్‌తో కలిసి ఎస్‌బీఐ ఈ ప్రత్యేకమైన 'పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్' పాలసీని అందిస్తోంది. ఈ పథకంలో చేరడానికి ఖాతాదారులు ఏడాదికి రూ.2000 ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. దీనిని రోజువారీగా లెక్కిస్తే కేవలం రూ.5.48 మాత్రమే అవుతుంది. ఈ పాలసీ ద్వారా ఊహించని ప్రమాదాల నుంచి కుటుంబానికి ఆర్థిక భద్రత లభిస్తుంది.

# అసీమ్ మునీర్ క్రూరమైన నియంత



పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ఆ దేశ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ అసీమ్ మునీర్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మునీర్ పాక్ చరిత్రలోనే అత్యంత క్రూరమైన నియంత అని, మానసికంగా అస్థిరమైన వ్యక్తి అని సంచలన వ్యాఖ్యలు చేశారు. 2023 ఆగస్టు నుంచి అదియాలా జైలులో ఖైదీగా ఉన్న ఇమ్రాన్ 'ఎక్స్' వేదికగా ఈ ఆరోపణలు చేశారు. మునీర్ పాలనలో అణచివేత గతంలో ఎన్నడూ చూడని స్థాయిలో ఉందని, అధికార దాహంతో కళ్లుమూసుకుపోయిన ఆయన దాని కోసం ఎంతకైనా తెగిస్తారని దుయ్యబట్టారు.మే 9, నవంబర్ 26 మురిడ్కే ఘటనలను ప్రస్తావిస్తూ.. ఇవి అధికార దుర్వినియోగానికి స్పష్టమైన ఉదాహరణలని ఇమ్రాన్ ఖాన్ విమర్శించారు. పోలీసులు, భద్రతా సిబ్బంది తమ పార్టీ (పీటీఐ) కార్యకర్తలను హత్య చేశారని ఆరోపించారు. "నిరాయుధులైన పౌరులపై విచక్షణారహితంగా కాల్పులు జరపడం ఏ నాగరిక సమాజంలోనూ ఊహించలేం. మహిళలపై ఇంతటి క్రూరత్వం గతంలో ఎన్నడూ చూడలేదు" అని ఆయన పేర్కొన్నారు.తన భార్య బుష్రా బీబీని ఏకాంత నిర్బంధంలో ఉంచి అసీమ్ మునీర్ వేధిస్తున్నారని ఇమ్రాన్ ఆరోపించారు. "బానిసత్వంలో బతకడం కన్నా మరణమే మేలు. అసిమ్ మునీర్ నాపై, నా భార్యపై అన్ని రకాల అన్యాయాలకు పాల్పడుతున్నారు. ఏ రాజకీయ నాయకుడి కుటుంబం కూడా ఇంతటి క్రూరత్వాన్ని ఎదుర్కోలేదు" అని ఆవేదన వ్యక్తం చేశారు. "ఆయన ఎన్ని చేసినా సరే, నేను తలవంచను, లొంగిపోను అని మరోసారి స్పష్టం చేయాలనుకుంటున్నాను" అని తేల్చి చెప్పారు.

# చర్చలు విఫలమైతే యుద్ధమే..



పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్, అఫ్గాన్ ప్రభుత్వానికి (తాలిబన్) సంచలన హెచ్చరికలు జారీ చేయడం వలన ఇరు దేశాల మధ్య శాంతి చర్చల వాతావరణం మరింత ఉద్రిక్తంగా మారింది. ఇస్తాంబుల్‌లో తుర్కియే మరియు ఖతార్ చొరవతో జరుగుతున్న కీలకమైన శాంతి చర్చల నేపథ్యంలోనే ఆసిఫ్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. గత నెలలో ఇరు దేశాల మధ్య కుదిరిన సున్నితమైన కాల్పుల విరమణ ఒప్పందాన్ని పటిష్టం చేసే లక్ష్యంతో ఈ రోజు మరోసారి చర్చలు జరగనున్నాయి. తాలిబన్ ను ఎదుర్కోవడానికి సైనిక ఘర్షణే ఏకైక పరిష్కారమా అని రిపోర్టర్ ప్రశ్నించగా, పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఏ మాత్రం వెనకడుగు వేయకుండా, "చర్చలు విఫలమైతే, యుద్ధం జరుగుతుంది" అని స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలు ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దులో ఉద్రిక్తతలను తగ్గించడానికి జరుగుతున్న దౌత్య ప్రయత్నాలపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి. చర్చల ద్వారా శాంతియుత పరిష్కారం రాకపోతే, మిలటరీ చర్యకు సిద్ధంగా ఉన్నామనే సంకేతాలను ఇస్లామాబాద్ ఈ ప్రకటన ద్వారా బలంగా పంపింది. ఇటీవల సరిహద్దుల్లో జరిగిన ఘర్షణల తర్వాత కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని కొనసాగించడం, దాని అమలు కోసం ఒక పర్యవేక్షణ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం ఈ చర్చల ముఖ్య ఉద్దేశాలుగా ఉన్నాయి. అఫ్గాన్ గడ్డపై ఉన్న మిలిటెంట్ గ్రూపుల నుండి తమ దేశానికి ముప్పు పొంచి ఉందని పాకిస్థాన్ ఆరోపిస్తోంది. ఈ మిలిటెంట్ గ్రూపులపై అఫ్గాన్ ప్రభుత్వం స్పష్టమైన, ధ[illegible]వీకరించదగిన చర్యలు తీసుకోవాలని పాకిస్థాన్ ప్రధానంగా డిమాండ్ చేస్తోంది. ఖవాజా ఆసిఫ్ చేసిన ఈ తీవ్రమైన హెచ్చరిక, తుర్కియే మరియు ఖతార్ దేశాల మధ్యవర్తిత్వ ప్రయత్నాలపై ఒత్తిడిని పెంచింది. చర్చలు సఫలం కాకపోతే, రెండు పొరుగు దేశాల మధ్య పూర్తిస్థాయి సైనిక ఘర్షణ చెలరేగే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో, దౌత్య మార్గాన్ని సజీవంగా ఉంచడానికి మరియు ప్రాంతీయ స్థిరత్వాన్ని కాపాడటానికి చర్చలు ఏకైక ఆశగా మారాయి.

# రూ. 14 కోట్లు నొక్కేసిన లేడీ బాబా

పూణే: మహారాష్ట్ర పూణేలోని ఐటీ ఇంజనీర్ దంపతులు ఆస్తులు మొత్తం పోగొట్టుకున్నారు. జీవితంలో సంపాదించిన ఆస్తిని బాబాల మాయలో పడి చేజేతుల నీటి పాలు చేసుకున్నారు.ఇంజనీర్ దీపక్‌కు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. కానీ వారికి పుట్టినప్పటి నుంచే సరైన ఎదుగుదల లేదు. ఇప్పటికే వైద్యపరంగా చాలా ఖర్చు చేశారు. కానీ సరైన ప్రయోజనం లేకపోవడంతో దైవిక మార్గాన్ని ఎంచుకున్నారు. ప్రముఖ సన్యాసినిగా చెప్పకుంటూ తిరుగుతున్న వేదికా పంధర్పుర్కర్.. 19వ శతాబ్దానికి చెందిన సాధువు శంకర్ మహారాజ్ ఆత్మను కలిగి ఉన్నానని, పిల్లలను కచ్చితంగా బాగు చేస్తానని హామీ ఇచ్చింది. ఇందుకు తన సహాయకులు బాబా రాజేంద్ర ఖడ్కే, కునాల్ పంధర్పుర్కర్ తోడయ్యారు. ముందుగా ఖడ్కే కుటుంబాన్ని కలిశాడు. పిల్లల వ్యాధుల గురించి తెలుసుకుని వేదికతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆమె సమాధిలోకి ప్రవేశించి శంకర్ మహారాజ్‌తో మాట్లాడుతున్నానని ప్రకటించింది. పిల్లల వ్యాధులకు అద్భుతమైన ఉపశమనం కలుగుతుందని హామీ ఇచ్చింది. మొత్తానికి ఆ కుటుంబీకుల నమ్మకాన్ని చూరగొంది. మొదట డబ్బు ట్రాన్స్‌ఫర్లు, తర్వాత బంగారు ఆభరణాలు.. ఆ తర్వాత యూకేలోని ఇల్లు, ఫామ్ హౌజ్. చివరగా పూణే నివాం.. మొత్తం వేదిక పేరు మీదకు వెళ్లిపోయాయి. ఈ డబ్బులతో వేదిక పుణేలోని రిచెస్ట్ ఏరియా కోథ్రుడ్‌లో లగ్జరీ బంగ్లా కొనుగోలు చేసింది. నెలలు గడుస్తున్నా కూతుర్ల ఆరోగ్యం బాగుపడకపోవడంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పుణే పోలీసు కమిషనర్ అమితేష్ కుమార్‌కు ఫార్మల్ ఫిర్యాదు అందించాడు. తన ఆస్తులను తనకు అప్పగించాలని, న్యాయం చేయాలని కోరాడు.

# భారత్‌కు ప్రపంచ స్థాయి బ్యాంకులు అవసరం..



న్యూఢిల్లీ: దేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణ అంశంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్న వేళ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ చేసిన బ్యాక్ టు బ్యాక్ కామెంట్స్ ఫైనాన్సియల్ సెక్టార్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. నిన్న బ్యాంక్ యూనివర్సిటీ ఆఫ్ ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో నిర్మలా సీతారామన్ చేసిన బ్యాంకుల ప్రైవేటీకరణ వ్యాఖ్యలపై బ్యాంక్ యూనియర్లు ఫైర్ అయిన గంటల వ్యవధిలోనే కేంద్ర మంత్రి మరోసారి సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. గురవారం ఎస్‌బీఐ 12వ బ్యాంకింగ్ అండ్ ఎకనమిక్స్ కాంక్లేవ్ 2025లో నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. విస్తరిస్తున్న భారత ఆర్థిక వ్యవస్థకు మద్దతు ఇవ్వడానికి మన దేశానికి పెద్ద, ప్రపంచ స్థాయి బ్యాంకులు అవసరం అని అన్నారు. ఈ అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని ఈ విషయంలో ఇప్పటికే పని పని ప్రారంభమైందని వెల్లడించారు. ఆర్?బీఐ, బ్యాంకులతో మేము చర్చలు కూడా జరుపుతున్నామని తెలిపారు. అయితే ప్రభుత్వ రంగ బ్యాంకులను ఏకీక[illegible]తం చేయడానికి వాటిని సంస్కరించడానికి ఐడీబీఐ బ్యాంకు ప్రైవేటీకరణను ముందుకు తీసుకెళ్లడానికి కేంద్ర ప్రభుత్వం నిరంతర ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో నిర్మలా సీతారామన్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. నిన్న బ్యాంక్ యూనివర్సిటీ ఆఫ్ ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రైవేటీకరించడం వల్ల ఆర్థిక సంఘటితానికి, జాతీయ ప్రయోజనాలకు విఘాతం కలుగుతుందన్న ఆందోళనలు సరికాదని అన్నారు. 1969లో జరిగిన బ్యాంకుల జాతీయీకరణ వల్ల అనుకున్న ఫలితాలు రాలేదని చెప్పారు. బ్యాంకుల నేషనలైజేషన్ జరిగిన 50 ఏళ్ల తర్వాత కూడా అనుకున్న లక్ష్యాలను సాధించలేకపోయాయి. బ్యాంకుల జాతీయీకరణ వల్ల ప్రాధాన్యతా రంగాలకు ప్రభుత్వ పథకాలకు సహాయం చేయగలిగాం. కానీ ఆయా ప్రభుత్వ బ్యాంకులు ప్రొఫెషనల్?గా ఉండలేకపోయాయి. ప్రైవేటీకరణ వల్ల బ్యాంకింగ్ సేవలను ప్రతి ఒక్కరి దగ్గరకు తీసుకెళ్లలేమన్న అభిప్రాయం తప్పు అని చెప్పారు. అయితే ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణ అంశంపై నిర్మలా సీతారామన్ చేసిన ఈ వ్యాఖ్యలను బ్యాంకు యూనియర్లు తీవ్రంగా ఖండించాయి.

## ఓటు వెయ్యడానికి బురఖాలో వస్తే తనిఖీ చెయ్యాలి

పాట్నా: కేంద్ర మంత్రి, బీజేపీ సీనియర్ నేత గిరిరాజ్ సింగ్ మరోసారి తన వ్యాఖ్యలతో రాజకీయ దుమారం రేపారు. బీహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బురఖా



ధరించిన ఓటర్లను తనిఖీ చేయాలంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి. దొంగ ఓట్లను అరికట్టేందుకే ఈ చర్యలు అవసరమని ఆయన వాదించారు.బేగూసరారు ఎంపీ అయిన గిరిరాజ్ సింగ్ మాట్లాడుతూ "అనుమానాస్పదంగా కనిపించే బురఖా ధరించిన ఓటర్లను కచ్చితంగా తనిఖీ చేస్తాం. దీని కోసం మా వాళ్లు నిఘా పెడతారు" అని స్పష్టం చేశారు. అంతటితో ఆగకుండా, "ఇది బీహార్.. పాకిస్థాన్ కాదు. ఇక్కడ షరియా చట్టాన్ని అమలు చేయడానికి వీల్లేదు" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం బీహార్ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి.గిరిరాజ్ సింగ్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఇదే మొదటిసారి కాదు. గతంలో జరిగిన అనేక ఎన్నికల సమయంలోనూ ఆయన ఇలాంటి మతపరమైన వ్యాఖ్యలు చేసి వార్తల్లో నిలిచారు. ప్రతిసారీ ఆయన వ్యాఖ్యలపై విపక్ష పార్టీల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఓ వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని ఎన్నికల వాతావరణాన్ని కలుషితం చేస్తున్నారని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. గతంలో ఆయన వ్యాఖ్యలపై ఎన్నికల సంఘానికి పలు ఫిర్యాదులు కూడా అందాయి. ప్రస్తుత వ్యాఖ్యలతో మరోసారి రాజకీయ వాతావరణం వేడెక్కింది.

## సంపాదకీయం

### చిత్తశుద్ధి లేని రిజర్వేషన్ రాజకీయాలు

రాష్ట్రంలో మరోసారి బీసీ రిజర్వేషన్ల ఉద్యమం ఊపందుకుంటోంది. ఈ సందర్భంగా ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకుంటూ తామే నిజాయితీగా బీసీ రిజర్వేషన్లు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని రాజకీయ పార్టీలు పోటీపడుతుండగా బీసీ సంఘాలు కూడా తామే చిత్తశుద్ధితో పోరాడుతున్నట్లు ఢంకా బజాయిస్తున్నాయి. మరి వాస్తవానికి ఈ పద్ధతిలో రిజర్వేషన్లు అమలు చేయడం కేంద్ర ప్రభుత్వానికి కానీ, రాష్ట్ర ప్రభుత్వానికి గానీ సాధ్యమవుతుందా?రాజ్యాంగంపై అవగాహన ఉన్న వారు ఇది సాధ్యం కాదని సమాధానమిస్తున్నారు అలాంటప్పుడు ఇంత తతంగం ఈ పార్టీలు ఎందుకు చేస్తున్నట్లు? రిజర్వేషన్ల పేరుతో ప్రజల మధ్య విభేదాలు ఎందుకు పెంచుతున్నట్లు?సామాజికంగా వివక్షకు గురవుతున్న, ఆర్థికంగా వెనుబాటుతనంలో ఉన్న ప్రజలను అభివృద్ధి పథంలో నిలిపేందుకు భారత రాజ్యాంగం రిజర్వేషన్ల సౌకర్యం కల్పిస్తోంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 16(4) తగినంత ప్రాతినిధ్యం లేని ఏ వెనుకబడిన తరగతి పౌరులకైనా రిజర్వేషన్లు అందించే అధికారం రాష్ట్రానికి ఉంది. వెనుకబాటుతనాన్ని నిర్ణయించే ప్రమాణాలు మతం ఆధారంగా కాకుండా సామాజిక, ఆర్థిక స్థితిపై ఆధారపడి ఉండాలని రాజ్యాంగం సూచిస్తుంది. అయితే రిజర్వేషన్ల సౌకర్యాన్ని రాజకీయ పార్టీలు తమ ఓట్ల రాజకీయాల కోసం స్వార్థంతో ఉపయోగించుకుంటుండడంతో అసలైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుంది. కోర్టు పలు సందర్భాలలో మతం ఆధారంగా రిజర్వేషన్ ఇవ్వకూడదని స్పష్టంగా చెబుతున్నా రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42% రిజర్వేషన్ పేరుతో, గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ, ముస్లిం రిజర్వేషన్లు పెంచుతూ ప్రజలలో రిజర్వేషన్‌పై లేనిపోని ఆశలు రేకెత్తించడం ఎంతవరకు సమంజసం? రాజ్యాంగ విరుద్ధంగా ఈ రిజర్వేషన్లు ఆమోదించమని పార్టీలతో పాటు కుల సంఘాలు కూడా కేంద్ర ప్రభుత్వాన్ని దూషించడం కరెక్టేనా? ఈ పార్టీలకు బీసీ రిజర్వేషన్ల విషయంలో చిత్తశుద్ధి ఉంటే గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీజేపీ గెలిస్తే బీసీ వ్యక్తిని ముఖ్యమంత్రిని చేస్తామని వాగ్దానం చేసినా ఏ ఒక్క బీసీ కులసంఘం కూడా తమ పార్టీకి ఎందుకు మద్దతివ్వలేదనే బీజేపీ నాయకుల ప్రశ్నకు సమాధానం ఇస్తారా? కాంగ్రెస్ పార్టీ నిజంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచి అసలైన బీసీలకు న్యాయం చేస్తుందా.. బీసీలు సంబర పడవచ్చా? అనే విషయాన్ని పరిశీలిస్తే, సామాజికంగా వెనుకబడిన హిందూ బీసీలకు రిజర్వేషన్లు ఎంత శాతం పెరిగినట్లు? రాష్ట్ర జనాభాలో దాదాపు 60 శాతానికి పైగా ఉన్న వీరికి పెరిగిన 42 శాతం రిజర్వేషన్లలో 10 శాతం ముస్లిం బీసీ కులాలకు కేటాయిస్తే, ఇక మిగిలింది 32 శాతం. బీసీ కులాలవారికి ఇప్పుడున్న 27 శాతంతో పోల్చితే ఎంత శాతం పెరిగినట్లు? కేవలం 5 శాతం మాత్రమేనా? మరి ఈ బీసీ కుల సంఘాలు ఎందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి అండగా నిలుస్తున్నట్లు? ఇప్పుడు బీసీలలో చేర్చిన ముస్లిం కులాల వారు మైనార్టీ సంక్షేమం పేరుతో కూడా లబ్ధి పొందే అవకాశం ఉంది. ఇక ఈడబ్ల్యూఎస్ కోసం ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 10 శాతం రిజర్వేషన్లలో ఇప్పటికే వీరంతా రిజర్వేషన్లు పొందే అవకాశం ఉండగా కొత్తగా బీసీ–ఈలో కూడా వీరు రిజర్వేషన్లు పొందే అవకాశం ఉంది. కాంగ్రెస్ ఈ కొత్త వివాదానికి ఎందుకు తెరతీసినట్లు? వాస్తవానికి ముస్లింలు కూడా తమకు రిజర్వేషన్లు కల్పించాలని ఏ రోజూ బహిరంగంగా డిమాండ్ చేసిన సందర్భాలూ లేవు. ఇప్పుడు జరుగుతున్న బీసీ రిజర్వేషన్ల ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొంటున్న ఉదాహరణలు కూడా అంతగా లేవు. ఈ విషయంలో వారిని తప్పు పట్టాల్సిన అవసరం కూడా అంతగా లేదు. ఎందుకంటే ప్రభుత్వమే వారికి రిజర్వేషన్లు కల్పిస్తామంటుంటే వారెందుకు వ్యతిరేకిస్తారు? కాంగ్రెస్ పార్టీ కేవలం ఈ రిజర్వేషన్ల పేరుతో ప్రజలను మభ్యపెట్టి ప్రతిపక్షాల కంటే తమకే చిత్తశుద్ధి ఎక్కువుందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గంపగుత్తగా ఓట్లు వేయించుకోవాలని మాత్రమే దీనిపై రాజకీయాలు చేస్తుంది. ఇప్పటికైనా బీసీ కులాల ప్రజలు వాస్తవాలను గ్రహించాలని ఒక బీసీ వ్యక్తిగా అభిలషిస్తున్నాను. కుల సంఘాల నాయకులు సైతం రాజకీయ పార్టీలు ఆడుతున్న జగన్నాటకంలో పాత్రధారులు కాకుండా ఏ రాజకీయ పార్టీకి ఎంత చిత్తశుద్ధి ఉందో గ్రహించి ఉద్యమాన్ని ముందుకు తీసుకు వెళ్లకపోతే రాబోయే తరాలు కూడా క్షమించవనే విషయాన్ని గ్రహించాల్సిన అవసరం ఎంతయినా ఉంది.

# వందేమాతరం 150 ఏళ్ల జాతీయ గీతం వైభవం



భారత స్వాతంత్ర్యోద్యమానికి ప్రాణం పోసిన జాతీయ గీతం "వందేమాతరం". ఈ రెండు పదాలు భారతమాతపై ఉన్న భక్తి, గౌరవం, త్యాగం, జాతీయ చైతన్యం కలగలసిన మంత్రంలా దేశమంతా మార్మోగాయి. 2025లో ఈ గీతం ఆవిర్భవించి 150 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యం. ఇది కేవలం గీతం కాదు, ఒక యుగ ప్రవాహం. స్వాతంత్ర్య ఉద్యమానికి దీప్తిమంతమైన జ్యోతి. బంగాళా దేశభక్త కవి బంకిమ్ చంద్ర చట్టోపాధ్యాయ 1875 ప్రాంతంలో రచించిన ఈ గీతం, 1882లో ప్రచురితమైన ఆయన మహత్తర నవల 'ఆనందమఠం'లో చోటు పొందింది. అందువల్ల వందేమాతరం భారతీయ జాతీయ చైతన్యానికి మూల ప్రేరణగా నిలిచింది. బంకిమ్ చంద్రుడు బ్రిటిష్ పాలనలో ఉద్యోగం చేస్తూనే జాతి గౌరవాన్ని కాపాడే తపనతో జీవించాడు. ఆయన సాహిత్యం జాతీయ ఆత్మ విశ్వాసానికి ప్రతిబింబం. 'ఆనంద మఠం' నవలలో సన్యాసులు దేశమాతను దేవతగా దర్శించి, ఆమె విముక్తి కోసం త్యాగ యజ్ఞం చేస్తారు. ఆ సందర్భంలో వారు పాడిన గీతమే "వందేమాతరం". అందువల్ల ఈ గీతం ఆధ్యాత్మికత, భక్తి, దేశభక్తి, త్యాగం అన్నింటికీ సంకేతంగా నిలిచింది. వందేమాతరం కవితా నిర్మాణం సంస్కృత, బంగ్లా భాషల సమ్మేళనంగా రూపుదిద్దుకుంది. వందేమాతరంసుజలాం సుఫలాం మలయజ శీతలామ్‌సస్యశ్యామలాం మాతరం" అన్న పంక్తులు భౌగోళిక సౌందర్యం, ప్రకృతి సంపద, మాతృభూమి సౌభాగ్యాన్ని ప్రతిబింబిస్తాయి. తదుపరి చరణాలలో ఆమెను దుర్గా రూపిణిగా, భక్తి శక్తిగా, భారత మాతగా దర్శించారు. బంకిమ్ చంద్రుడు భూదేవిని ఆరాధించే ఆధ్యాత్మిక స్ఫూర్తిని దేశభక్తి రూపంలో వ్యక్త పరిచాడు. బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా దేశమంతా ఉప్పొంగుతుండగా, వందేమాతరం స్వరమే ప్రజల్లో చైతన్యాన్ని రగిలించింది. 1905లో రవీంద్రనాథ్ ఠాగూర్ ఈ గీతానికి స్వరరచన చేశారు. అదే సంవత్సరం బెనారస్‌లో జరిగిన కాంగ్రెస్ సభలో ఆయన స్వయంగా ఈ గీతాన్ని ఆలపించారు. సభ మొత్తం ఉత్సాహభరితమైంది. ఆ సమయంలో బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా దేశమంతా ఉప్పొంగుతుండగా, వందేమాతరం స్వరమే ప్రజల్లో చైతన్యాన్ని రగిలించింది.సుభాష్ చంద్రబోస్, అరబిందో ఘోష్, లాలా లజపతిరాయ్, బిపిన్ చంద్రపాల్ వంటి నాయకులు దీన్ని స్వాతంత్ర్య యాత్ర యొక్క జాతీయ నినాదంగా మార్చారు. విద్యార్థుల నుండి విప్లవకారుల దాకా ప్రతి ఒక్కరి పెదవులపై "వందేమాతరం" ప్రతిధ్వనించింది. ఆ ధ్వని జైళ్లలోనూ, వీధులలోనూ, సభలలోనూ మార్మోగి బ్రిటిష్ పాలకులకు భయాన్ని కలిగించింది. బ్రిటిష్ ప్రభుత్వం ఈ గీతాన్ని విప్లవ నినాదంగా భావించి నిషేధించింది. దానిని పాడిన వారిపై కేసులు, అరెస్టులు జరిగాయి. కానీ ప్రజల గళాన్ని ఎవరూ ఆపలేక పోయారు. వందేమాతరం భారత స్వాతంత్ర్యోద్యమంలో ప్రజల గుండెల్లో జ్వాలగా మిగిలింది. 1911లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ సభలో వందేమాతరాన్ని జాతీయ గీతంగా ఆమోదించారు. స్వాతంత్ర్యం తర్వాత రాజ్యాంగ సభలో దీనిపై విస్తృత చర్చ జరిగింది. చివరగా 1950 జనవరి 24న రాజ్యాంగ సభ నిర్ణయించింది %–% "జనగణమన"ను జాతీయ గానంగా, "వందేమాతరం"ను జాతీయ గీతంగా సమాన గౌరవంతో గుర్తించబడుతుంది అని. ఈ విధంగా రెండు గీతాలు భారతదేశ జాతీయ ఆత్మను ప్రతిబింబించే ద్విప్రతీకాలుగా నిలిచాయి. కాలక్రమేణా కొంతమంది మతపరమైన కారణాలతో వందేమాతరంపై అభ్యంతరాలు తెలిపారు. దేవతారూప ఆరాధన వలె ఉన్నందున దీనిని పాడడం మతపరంగా సమ్మతం కాదని కొందరు భావించారు. కానీ జాతీయ నాయకులు దీనిని రాజకీయ, ఆధ్యాత్మిక, జాతీయ గీతంగా నిర్వచించారు. వందేమాతరం అంటే మాతృభూమికి వందనం అని, ఇది మతపరమైనది కాదు, జాతీయ గౌరవానికి చిహ్నమని వారు స్పష్టంచేశారు. వందేమాతరం గీతం స్వాతంత్ర్యం అనంతరం కూడా ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచింది. విద్యాసంస్థల్లో, జాతీయ పండుగల సందర్భంగా, సైనిక శిబిరాల్లో, సభల్లో ఈ గీతం ప్రతిధ్వనిస్తుంది. సినిమాల్లో, నాటకాల్లో, సంగీత ప్రదర్శనల్లో దీని స్వరాలు తరతరాలను ప్రేరేపిస్తున్నాయి. లతా మంగేష్కర్, హేమంత్ కుమార్, ఏ.ఆర్. రెహ్మాన్ వంటి గాయకులు దీనికి కొత్త ఊపిరి పోశారు. స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం వేళ ఈ గీతం వినిపించినపుడు ప్రతి భారతీయుడి హృదయం గర్వంతో నిండిపోతుంది. "వందే మాతరం" అంటే మాతృభూమికి నమస్కారం. ఈ గీతం మన తల్లి అయిన భూమిని, ఆమె నీటిని, పంటలను, ప్రజలను, గాలి, ప్రకృతిని స్మరించే ఆధ్యాత్మిక గానం. బంకిమ్ చంద్రుడు తన కలం ద్వారా భారత మాతను దేవతగా, దేశాన్ని ఆలయంగా చూశాడు. ఆయన దృష్టిలో దేశప్రేమ అంటే పూజబీ త్యాగం అంటే స్వాతంత్ర్య సాధన. వందేమాతరం 150 ఏళ్ల చరిత్ర అంటే భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్ర. ఇది భారత సాహిత్య, సంగీత, సంస్కృతీ చైతన్యాల సమ్మేళనం. నేడు యువత ఈ గీతంలోని భావాన్ని లోతుగా గ్రహించి దేశ సేవలో నిమగ్నమవ్వడం నిజమైన గౌరవం. దేశభక్తి అనేది నినాదం కాదు, నిబద్ధత. వందేమాతరం ఆ నిబద్ధతకు ప్రతీక. సుజలం సుఫలం మలయజ శీతలమ్ శస్యశ్యామలం మాతరం వందే మాతరం.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# ట్రంప్‌కు షాక్ ఇచ్చిన జోహ్రాన్ మమ్దాని

ప్రపంచ దేశాల్లో మార్పు తథ్యం అనిపిస్తున్నది. అమెరికాలో భారతీయ మూలాలున్న నాయకులు కీలక రాజకీయ పదవులు అధిరోహిస్తున్న నేపథ్యంలో ఇది మరింత బలపడుతోంది. ఇటీవలి ఎన్నికల్లో పలువురు భారతీయ– అమెరికన్లు విజయాలు సాధించడం, అమెరికాలో 44 లక్షలకు పైగా ఉన్న భారతీయ వంశీయుల రాజకీయ ప్రభావం పెరుగుతున్నదనే సంకేతాలు ఇస్తోంది. అత్యంత ప్రధానంగా న్యూయార్క్ నగర మేయర్ ఎన్నికలలో జోహ్రాన్ మమ్దాని విజయం సాధించి నగర మేయర్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. 34 ఏళ్ల వయసులో, ఒక శతాబ్దం తరువాత న్యూయార్క్‌కు అత్యంత యువ మేయర్‌గా ఆయన నిలవనున్నారు. ఉగాండా భారతీయ మూలాల తల్లిదండ్రులకు జన్మించిన మమ్దాని, గృహ వసతి, వలసదారుల హక్కులు, ప్రజారవాణా వంటి అంశాలపై పనిచేసినందుకు సిద్ధపడుతున్నారు. ప్రపంచంలో ఏది తప్పుగా జరుగుతోంది? ఏ అన్యాయానికి పరిష్కారం అవసరం? ఏ కథ లోకానికి చెప్పడం లేదు?' అన్న అంశాలపై జోహ్రాన్ చర్చించారు. ఆ విశ్లేషణలను వింటూ పెరిగిన వాడు ఇప్పుడు ప్రపంచమంతా తన వైపు తిప్పుకునేంత ఎత్తు ఎదిగారు. అమెరికా గడ్డపై న్యూయార్క్ పట్టణ మేయర్‌గా తొలిసారి ఓ సోషలిస్టుగా ఎన్నికై తన పేరును చరిత్ర పుటల్లో లిఖించాడు. జోహ్రాన్ చిన్నవయస్సులోనే సమకాలీన అంశాలను విశ్లేషించే వారు. మతతత్వశక్తులపై నిరసనలు తెలియచేసారు. భారత్‌లో రామ్ మందిర్ నిర్మాణాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు, గాజాలోని ముస్లింలపై దాడులను నిరసన వ్యక్తం చేసారు. జోహ్రాన్ 1991లో ఉగాండాలోని కంపాలలో జన్మించారు. తల్లి మీరానాయర్, తండ్రి మహ్మద్ మమ్దానీ. ఇద్దరూ భారతీయులే. మీరా బాలీవుడ్ చిత్రరంగంలో అవార్డులు కొల్లగొట్టిన ప్రముఖ చిత్రాలు 'సలాం బాంబే', 'మాన్‌సూన్ వెడ్డింగ్' వంటి సినిమాలని తెరకెక్కించారు. ఈ కుటుంబం జోహ్రాన్‌కి ఐదేళ్లప్పుడు దక్షిణాఫ్రికాకి వెళ్లి, ఆ తరువాత న్యూయార్క్ నగరంలో స్థిరపడ్డారు. బాల్యం నుండి న్యూయార్క్ వీధుల్లో పెరిగిన జోహ్రాన్ ఎన్నోసార్లు వివక్షని ఎదుర్కొన్నాడు. ఆ సందర్భాన్ని ఒకసారి ఆయన ఇలా చెప్పారు. 'నా స్నేహితుడు ఒకసారి నన్ను 'మీరు సనాతనవాదులు కారు' అని చెప్పాడు. జోహ్రాన్ బదులిస్తూ మేము బుద్ధిమంతులం, తెలివిపరులమని తెలియజేసారు. మా కుటుంబంలో ప్రార్థన ఉంది. కవిత్వమూ ఉంది. మా ఇంట్లో ఉర్దూ గజల్స్ ఉంటాయి. ఆఫ్రికన్ జానపద కథలు వినిపిస్తాయి' అని చెప్పాడు. ఎన్నో చేదు అనుభవాలు అతనికి ఎదురయ్యాయి. 'తనని ఇంతటి శక్తిమంతుడిగా తీర్చిదిద్దింది అమ్మానాన్నే' అని జోహ్రాన్ గర్వంగా చెబుతారు. 'వలస వెతలు, బాల కార్మికులు, గుర్తింపు, సంస్కృతి వంటి ఇతివృత్తాలను అద్భుతంగా తెరకెక్కించిన తల్లి పెంపకంలో తాను ఉన్నతంగా ఎదిగానని జోహ్రాన్ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. మరోసారి తన తల్లి గురించి ఆయన ఇలా అన్నారు. 'హ్యారీ పోర్టర్ లాంటి సినిమాలని ఏ మంచి దర్శకుడైనా రూపొందిస్తారు. కానీ అమ్మ తీసిన చిత్రాలు కేవలం ఆ వ్యక్తులు, వాళ్ల బాధలను పట్టించుకునే వ్యక్తులకు మాత్రమే సాధ్యం. సమాజంలో వివక్షకు గురవుతున్న వర్గాలపట్ల నా తల్లిదండ్రీ నిలబడడం నిజంగా నాకు గర్వకారణం. వాళ్లు చెప్పిన కథలు గ్లామర్‌గా ఉండవు. అవి సృజనాత్మకతని, విలువైన విషయాలు, ప్రపంచం చూడని కథలని ఎత్తి చూపుతాయి. వాటి శక్తిని అర్థం చేసుకోవడం అంటే ప్రజా విధానాన్ని అర్థం చేసుకోవడమే అని నా అభిప్రాయం' అని చెబుతున్న జోహ్రాన్, తల్లిదండ్రుల సంరక్షణలో క్రియాశీలకమైన భావజాలంతో పెరిగారు. ప్రపంచంలో నెలకొన్న అసమానతలని చిన్నప్పటి నుండి అతను అవగతం చేసుకోవడం మొదలుపెట్టారు. జోహ్రాన్ మాటల్లో చెప్పాలంటే 'కళ', 'క్రియాశీలత' వేరు కాదని నేర్పించారు' అంటారు. భారతదేశం, ఇజ్రాయెల్, పాలస్తీనా వంటి ప్రపంచ రాజకీయ అంశాలపై ఆయన వ్యక్తపరచిన అభిప్రాయాలు కొంత వివాదాస్పదంగా మారాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, మమ్దాని పాలన శైలి, స్థానిక సమస్యలపై ఆయన ప్రాధాన్యత, రాబోయే కాలంలో ప్రధానంగా గమనించబడనుంది. ఇదిలా ఉండగా, వర్జీనియా రాష్ట్రంలో ఘజాలా హష్మీ లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఎన్నికై ఆ రాష్ట్రంలో తొలి ముస్లిం, దక్షిణాసియా మూలాల నాయకురాలిగా చరిత్ర సృష్టించారు. 61 ఏళ్ల డెమొక్రాట్ నాయకురాలు హష్మీ, 54%కు పైగా ఓట్లు సాధించారు. ఆమె తన లెజిస్లేచర్‌గా పనిచేసిన కాలంలో ప్రజా విద్య, ఓటు హక్కులు, ఆరోగ్య సేవలు, పర్యావరణ సంరక్షణ అంశాలపై చురుకుగా పని చేశారు. అలాగే, ఓహియో రాష్ట్రం సిన్సినాటి నగర మేయర్‌గా అఫ్తాబ్ ప్యూరవాల్ రెండోసారి ఎన్నికయ్యారు. ఆయన 2021లో తొలి ఆసియా మూలాల మేయర్‌గా ఎన్నికై, ఈసారి రిపబ్లికన్ ప్రత్యర్థిని ఓడించి రెండోసారి బాధ్యతలు కొనసాగిస్తున్నారు. ప్యూరవాల్ తల్లి టిబెటన్ శరణార్థి కాగా, తండ్రి పంజాబీ. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, అమెరికన్ నగరాలు, రాష్ట్రాలలో భారతీయ మూలాల నాయకులు ఎదగడం, వలసదారుల కృషి, విద్య, సామాజిక సేవల రంగాలలో వారి బలమైన పాత్రను ప్రతిబింబిస్తోంది. ఈ నాయకుల ఎదుగుదల, అమెరికా రాజకీయ వ్యవస్థ పైనేకాక ప్రపంచ సమగ్రత వైపు సాగుతున్నదనే సంకేతాన్ని ఇస్తున్నది. మమ్దాని న్యూయార్క్ నగర పాలనలో అడుగుపెడుతుండగా, హష్మీ వర్జీనియా రాష్ట్ర రాజకీయాల్లో కీలక బాధ్యతలు స్వీకరిస్తున్నారు. ప్యూరవాల్ తన రెండో పదవీకాలాన్ని కొనసాగిస్తున్నారు. ఈముగ్గురు నాయకుల పాలనా నిర్ణయాలు రాబోయే సంవత్సరాల్లో మరింత ప్రాధాన్యతను సంతరించుకోనున్నాయి. రాబోయే రోజుల్లో మెరుగైన పౌరసమాజం మూలస్తంభాలైన సామాజిక సమగ్రత, సోషలిజం,ప్రజాస్వామ్యం వైపు ప్రపంచం కదలాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## మౌలిక సదుపాయాల కల్పనే ప్రపంచ పట్టణ ప్రణాళిక లక్ష్యం




ప్రపంచ పట్టణ ప్రణాళిక దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా పట్టణ ప్రణాళిక ప్రాముఖ్యతను గుర్తించి, పట్టణాలను స్థిరంగా అభివృద్ధి చేసే దిశగా ప్రతి సంవత్సరం నవంబర్ 8న జరుపు కుంటారు. ఈ రోజు, పట్టణ ప్రణాళికలో పాల్గొనే ప్రణాళిక దారులు, ప్రభుత్వాలు, పౌరులు, పర్యావరణ కార్యకర్తలు వంటి వర్గాలు పట్టణాలను మరింత ఆరోగ్యకరమైన, సుస్థిరమైన, ఆర్థికంగా బలమైన ప్రదేశాలుగా మార్చాలన్న లక్ష్యాన్ని ప్రోత్సహిస్తాయి.పట్టణ ప్రణాళిక ఒక సమగ్ర, సుస్థిర అభివృద్ధి విధానంగా గుర్తించబడుతుంది, ఇది పట్టణాలు, నగరాల భవిష్యత్తు అభివృద్ధికి మార్గదర్శకత ఇవ్వడమే కాకుండా ప్రజలకు మౌలిక సదుపాయాలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇందులో భూమి వినియోగం, రవాణా, మౌలిక సదుపాయాలు, పర్యావరణ పరిరక్షణ, ఆర్థికాభివృద్ధి వంటి అంశాలు ప్రధానంగా ఉంటాయి. సరైన ప్రణాళిక ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన, జీవన స్థలాలను అందించవచ్చు.పట్టణ ప్రణాళిక దారులు అనేక అంశాలను సమన్వయంగా పరిగణలోకి తీసుకుంటారు. జనాభా పెరుగుదల, వాతావరణ మార్పులు, సౌకర్యాల అభివృద్ధి, రవాణా సౌలభ్యం వంటి విషయాలు పట్టణ ప్రణాళికలో ప్రాధాన్యతను పొందుతాయి. ప్రపంచ వ్యాప్తంగా పట్టణీకరణ వేగంగా జరుగుతోంది. దీనికి అనుగుణంగా పట్టణాలను సుస్థిరంగా అభివృద్ధి చేయడం అత్యవసరం. నిర్దిష్ట ప్రణాళిక ద్వారా నివాస అవసరాలు, రవాణా, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలు సమర్థవంతంగా నిర్వహించవచ్చు. దీనివల్ల పట్టణాలు నియంత్రిత మార్గంలో అభివృద్ధి చెందుతాయి. పట్టణ ప్రణాళిక అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు కల్పించడంలో సహాయ పడుతుంది. సదుపాయాలు, విద్య, ఉపాధి అవకాశాలు, ఆరోగ్య సంరక్షణ వంటి సేవలు అందుబాటులో ఉండేలా చేస్తుంది.

సరైన పట్టణ ప్రణాళికతో సామాజిక సమానత్వం పెంపొందించడం సాధ్యమవుతుంది. పట్టణ ప్రణాళిక పర్యావరణాన్ని రక్షించే విధానాలను ప్రోత్సహిస్తుంది. సరైన ప్రణాళిక ద్వారా ప్రకృతి వనరులను సంరక్షించడం, కాలుష్యాన్ని తగ్గించడం, గ్రీన్ స్పేస్‌ల అభివృద్ధి చేయడం వంటి కార్యక్రమాలు అమలు చేయవచ్చు. ఇది శాశ్వత వనరుల వినియోగాన్ని పరిమితం చేయడంలో కూడా సహాయ పడుతుంది. పట్టణ ప్రణాళిక ఆర్థికాభివృద్ధికి పునాది వేస్తుంది. పెట్టుబడులను ఆకర్షించడం, నూతన ఉద్యోగాలను సృష్టించడం, వ్యాపార అభివృద్ధి అవకాశాలను పెంచడం వంటి అంశాలను పట్టణ ప్రణాళికలో పరిగణలోకి తీసుకుంటారు.ప్రపంచ పట్టణ ప్రణాళిక దినోత్సవం మన పట్టణాల భవిష్యత్తు గురించి ఆలోచించడానికి, వాటిని మరింత మెరుగైన ప్రదేశాలుగా తీర్చిదిద్దే దిశగా ప్రయత్నాలు చేయడానికి అన్ని వర్గాలకు విలువైన అవకాశాన్ని ఇస్తుంది. పట్టణ ప్రణాళిక దారులు, ప్రభుత్వాలు, పౌరులు, మరియు సంబంధిత వర్గాలు కలిసి పనిచేస్తే సురక్షితమైన, ఆరోగ్యకరమైన, జీవించడానికి అనువైన పట్టణాలను సాధించడం సాధ్యమవుతుంది.

# గర్వించదగ్గ ఆంగ్ల రచయిత రాజారావు

20 వ శతాబ్దపు ఆంగ్లంలో వ్రాసిన అత్యంత ముఖ్యమైన భారతీయ నవలా రచయితలలో రాజారావు ఒకరు. భారత దేశం గర్వించదగ్గ ఆంగ్ల రచయిత రాజారావు (1908 –2006) ఇంగ్లీషులో నవలలు, కథలు వ్రాసి, ప్రపంచ గుర్తింపు పొందాడు. రాజారావు 1908, నవంబరు 8వ తేదీన మైసూరు రాజ్యం (ప్రస్తుతం కర్ణాటక రాష్ట్రం) లోని హసన్ పట్టణంలో ఒక స్మార్త బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు. ఇతడు వారి తల్లి దండ్రులకు జన్మించిన 9 మంది సంతానంలో పెద్దవాడు. ఇతనికి ఏడుగురు చెల్లెల్లు, ఒక తమ్ముడు యోగేశ్వరానంద ఉన్నారు. ఇతని తండ్రి హెచ్.వి.కృష్ణస్వామి హైదరాబాదు లోని నిజాం కళాశాలలో కన్నడ భాషను బోధించేవాడు. ఇతని తల్లి గౌరమ్మ ఒక గృహిణి. ఇతడు 4 యేళ్ల వయసులో ఉన్నప్పుడు ఆమె మరణించింది. ఇతడు నైజాం పరిపాలనలో ఉన్న ఆనాటి హైదరాబాదులోని మదరసా – ఎ – ఆలియాలో మెట్రిక్యులేషన్ వరకూ చదివాడు. తరువాత తండ్రి పనిచేస్తున్న నిజాం కళాశాలలో డిగ్రీ చదివాడు. తరువాత ఇతడు అలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయంలో ఫ్రెంచి అధ్యయనం చేశాడు. ఆ తర్వాత మద్రాసు విశ్వవిద్యాలయం నుండి ఇంగ్లీషు, చరిత్రలలో పట్టా పుచ్చుకున్నాడు. హైదరాబాదు రాష్ట్ర ప్రభుత్వంచేత 1929లో ఏషియాటిక్ స్కాలర్‌షిప్ పొంది ఫ్రాన్స్‌లోని మొపెయి విశ్వ విద్యాలయంలో ఐరిష్ సాహిత్యంపై భారతీయ ప్రభావం అనే అంశంపై అధ్యయనం చేశాడు. 1931లో ఇతడు కేమిల్ మౌలీ అనే ఫ్రెంచి అధ్యాపకురాలిని వివాహం చేసుకున్నాడు. 1939 వరకు వీరు కలిసి ఉన్నారు. తరువాత వీరి సంబంధం భగ్నమైంది. ఈ వైవాహిక జీవితం గురించి రాజారావు తన నవల "ది సెర్పెంట్ అండ్ ది రోప్"లో వర్ణించాడు. 1939లో ఇతడు భారతదేశం తిరిగి వచ్చాడు. 1942లో ఇతడు క్విట్ ఇండియా ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నాడు. 1943–1944లో ఇతడు బొంబాయి నుండి వెలువడిన "టుమారో" అనే పత్రికకు సహ సంపాదకుడిగా వ్యవహరించాడు. "శ్రీ విద్యా సమితి" అనే సాంస్కృతిక సంస్థ ప్రారంభానికి ఇతడు ముఖ్య కారకుడు. ఇతడు "చేతన" అనే మరో సాంస్కృతిక సంస్థతో కూడా అనుబంధాన్ని కలిగి ఉన్నాడు. ఇతడు 1966 నుండి 1986 వరకు ఆస్టిన్‌లోని యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్‌లో తత్త్వశాస్త్రాన్ని బోధించాడు. అక్కడ ఇతడు బోధించిన వాటిలో మార్క్సిజం నుండి గాంధీయిజం దాకా, మహాయాన బౌద్ధము, భారతీయ తత్త్వము, ఉపనిషత్తులు మొదలైనవి ఉన్నాయి. 1965లో ఇతడు అమెరికన్ రంగస్థల నటి కేథరిన్ జోన్స్‌ను వివాహం చేసుకున్నాడు. వారికి క్రిస్టఫర్ రామారావు అనే ఒక కుమారుడు కలిగాడు. 1986లో ఆమెకు విడాకులు ఇచ్చి సూసన్ వాట్‌ను మూడవ వివాహం చేసుకున్నాడు. సూసన్ 1970లో టెక్సాస్ యూనివర్సిటీలో ఇతని శిష్యురాలు. ఇతడు తన రచనా వ్యాసంగంపు తొలిదశలో ఫ్రాన్సు దేశంలో ఫ్రెంచి, ఇంగ్లీషు, కన్నడ భాషలలో కథలు వ్రాశాడు. 1939లో ఛేంజింగ్ ఇండియా అనే సంకలనానికి సంపాదకునిగా, విదర్ ఇండియా అనే పుస్తకాన్ని ఇక్బాల్ సింగ్‌తో కలిసి సహ సంపాదకునిగా ప్రచురించాడు. జవహర్‌లాల్ నెహ్రూ వ్రాసిన సోవియట్ రష్యా సమ్ రాండమ్ స్కెచెస్ అండ్ ఇంప్రెషన్స్ అనే పుస్తకానికి సంపాదకుడిగా ఉన్నాడు. ఇతడు జాతీయోద్యమంలో పాల్గొన్న అనుభవాలు ఇతని తొలి నవల "కాంతాపుర"లోను కథా సంకలనం "ది కౌ ఆఫ్ ది బ్యారికేడ్స్"లోను ప్రతిఫలించాయి. ఫ్రాన్స్ నుండి తిరిగి వచ్చిన చాలా కాలం తర్వాత 1960లో ఇతడు "ద సర్పెంట్ అండ్ ద రోప్" రచించాడు. దీనిలో భారతీయ పాశ్చాత్య సంస్కృతుల మధ్య సంబంధాలను నాటకీయ ఫక్కీలో వర్ణించబడింది. ఈ నవల పేరులోని సర్పం, భ్రాంతికి, త్రాడు, వాస్తవానికి ప్రతీకలు. కాంతాపుర (1938), ద సర్పెంట్ అండ్ ద రోప్ (1960), ద క్యాట్ అండ్ షేక్స్‌పియర్: ఎ టేల్ ఆఫ్ ఇండియా (1965), కామ్రేడ్ కిరిలోవ్ (1976), ద చెస్ మాస్టర్ అండ్ హిజ్ మూవ్స్ (1988), ఆన్ ది గంగా ఘాట్ (1989), ద కౌ ఆఫ్ ది బ్యారికేడ్స్ (1947), ద పోలీస్‌మాన్ అండ్ ద రోజ్ (1978), ద ట్రూ స్టోరీ ఆఫ్ కనకపాల, ఇన్ ఖందేష్, కంపేనియన్స్, ద కౌ ఆఫ్ ది బ్యారికేడ్స్‌అక్కయ్య, ద లిటిల్ గ్రామ్ షాప్, జవని, నిమ్మ, ఇండియా ఎ ఫేబుల్, ద పోలీస్‌మాన్ అండ్ ద రోజ్, ఛేంజింగ్ ఇండియా: ఏన్ ఆంథాలజీ (1939)బీ టుమారో (1943%–44), విదర్ ఇండియా? (1948) ద మీనింగ్ ఆఫ్ ఇండియాబీ వ్యాసాలు (1996)బీ ద గ్రేట్ ఇండియన్ వే: ఎ లైఫ్ ఆఫ్ మహాత్మాగాంధీ, జీవిత చరిత్ర (1998), ద బెస్ట్ ఆఫ్ రాజారావ్ (1998), 5 ఇండియన్ మాస్టర్స్ (రాజారావు, రవీంద్రనాథ్ ఠాగూర్, ప్రేమ్‌చంద్, డా.ముల్క్ రాజ్ ఆనంద్, కుష్వంత్ సింగ్) (2003) తదితర రచనలు చేశాడు. రాజారావు భారతదేశపు అత్యున్నత గౌరవాలు పొందాడు. 1964: కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డుబీ 1969: పద్మభూషణ్ పురస్కారంబీ 1988: న్యుస్టాడ్ట్ అంతర్జాతీయ సాహిత్య బహుమతిబీ 2007 లో మరణానంతరం పద్మ విభూషణ్ పురస్కారం లభించాయి. ఇతడు 2006, జూలై 8వ తేదీన టెక్సాస్ రాష్ట్రంలోని ఆస్టిన్ నగరంలోని తన గృహంలో 97వ యేట గుండెపోటుతో మరణించాడు.

## ఫంక్షన్ హాల్‌లలో ప్లాస్టిక్ వినియోగంపై నిషేధం: కమిషనర్ టి. మల్లికార్జున్



హుస్నాబాద్ నవంబర్ 07 (వుదయం ప్రతినిధి): హుస్నాబాద్ పట్టణంలో ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టే దిశగా పురపాలక సంఘం చర్యలు ముమ్మరం చేసింది. గురువారం పురపాలక సంఘ కార్యాలయంలో కమిషనర్ టి. మల్లికార్జున్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఫంక్షన్ హాల్ యజమానులు, శుభకార్యాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ...పట్టణంలోని అన్ని ఫంక్షన్ హాల్‌లలో ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని పూర్తిగా నిషేధిస్తున్నామని తెలిపారు. మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంకుల నుండి స్టీల్ పాత్రలను వినియోగించాలని... స్టీల్ వస్తువులను ఉపయోగించని నిర్వాహకులపై రూ.10,000 జరిమానా.... అదనంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ %2016, మున్సిపల్ చట్టం 2019, పర్యావరణ పరిరక్షణ చట్టం ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, పర్యావరణ అధికారి రవికుమార్, ఫంక్షన్ హాల్ నిర్వాహకులు క్యాస రామ్, లక్ష్మారెడ్డి, బి. రాజయ్య, దేవేందర్ రెడ్డి, బత్తిని మహేందర్,

## అనభేరి ప్రభాకర్‌రావు విగ్రహాన్ని పునఃప్రతిష్ఠ చేయాలి: చాడ వెంకటరెడ్డి



హుస్నాబాద్ (వుదయం) నవంబర్7హుస్నాబాద్: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు అమరజీవి అనభేరి ప్రభాకర్‌రావు విగ్రహాన్ని హుస్నాబాద్ బస్ డిపో క్రాస్‌రోడ్డు వద్ద వెంటనే పునఃప్రతిష్ఠ చేయాలని సీపీఐ జాతీయ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం హుస్నాబాద్ పురపాలక సంఘం కమిషనర్ తాటి మల్లికార్జున్‌కు సీపీఐ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ. అనభేరి ప్రభాకర్‌రావు నిజాం నవాబుల పాలనను ఎదిరించి, రజాకార్ల రాక్షసబృందాల నుండి ప్రజలను విముక్తి చేసిన మహనీయుడని అన్నారు. 2012లో తన నేతృత్వంలో, అప్పటి ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, ప్రస్తుత మంత్రి పోన్నం ప్రభాకర్ గౌడ్ (అప్పుడు కరీంనగర్ ఎంపీ) సమక్షంలో హుస్నాబాద్ బస్ డిపో క్రాస్‌రోడ్డు వద్ద విగ్రహాన్ని ప్రతిష్ఠించామని గుర్తు చేశారు. విగ్రహాన్ని తొలగించి మరొకచోట ఉంచడం సరైనది కాదని, దానిని మునుపటి స్థలంలోనే తిరిగి పునఃప్రతిష్ఠ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కన్వీనర్ జాగీర్ సత్యనారాయణ, సిద్దిపేట జిల్లా సీపీఐ సహాయ కార్యదర్శి, హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపీపీ గడిపె మల్లేశ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, మండల సహాయ కార్యదర్శి పోదిల కుమారస్వామి, నాయకులు బత్తుల బాబు, అయిలేని మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి గిరిజన నాయకుల మద్దతు



హుస్నాబాద్ నవంబర్ 07 (వుదయం ప్రతినిధి): జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గారికి గిరిజన నాయకులు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. శుక్రవారం యూసుఫ్‌గూడ, కృష్ణానగర్, రహమత్‌నగర్ బస్తీలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన అనంతరం, జూబ్లీహిల్స్ బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గిరిజన నాయకుడు గుగులోతు తిరుపతి నాయక్ మాట్లాడుతూ...ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ స్థాయి అభివృద్ధి దిశగా దూసుకెళ్తోందన్నారు. గిరిజనుల అభివృద్ధికి మోదీ ప్రభుత్వం రూ. 900 కోట్లతో శ్రీ సమ్మక్క–సారక్క గిరిజన విశ్వవిద్యాలయం స్థాపించటం బీజేపీ గిరిజన సంక్షేమానికి పాటుపడుతుందన్నారు. అలాగే గిరిజనులు, బంజారా బిడ్డల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు గ్రామీణం నుండి పట్టణం వరకు అందుతున్నాయని అన్నారు. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో అనేక అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని ఆయన తెలిపారు. బండి సంజయ్ పిలుపు మేరకు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని హుస్నాబాద్ నియోజకవర్గ గిరిజన నాయకులు జూబ్లీహిల్స్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహించి, బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి విజయం కోసం పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో సుమారు 12,000 గిరిజన ఓటర్లు ఉన్నారని, వారందరూ ఏకమై బీజేపీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపిస్తామని గిరిజన నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుగులోతు సదానందం నాయక్, ముడావత్ సంతోషం చౌహాన్, గణేష్ నాయక్, భాస్కర్ నాయక్, రాజేష్ నాయక్, విష్ణు నాయక్ తదితర బీజేపీ గిరిజన నాయకులు పాల్గొన్నారు.

## వందేమాతరం గీతానికి 150 ఏళ్లు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్



నాగర్ కర్నూల్ నవంబర్ 07 (వుదయం ప్రతినిధి):వందేమాతరం గీతానికి 150 ఏళ్లు అయిందని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారుశుక్రవారం నాడు జిల్లా కేంద్రంలోని జిల్లా ఓల్డ్ పోలీస్ హెడ్ క్వార్టర్ నందు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఆధ్వర్యంలో వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందుకు గాను కేంద్ర ప్రభుత్వం యొక్క ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు జిల్లా పోలీస్ ఆఫీసర్స్ చే వందేమాతరం గీతాన్ని పాటించడం జరిగింది, ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ డిఎస్పి శ్రీనివాస్ ఎస్బిఐ కనకయ్య డిసిఆర్బిసిఐ ఉపేందర్ రావు నాగర్ కర్నూల్ సిఐ అశోక్ రెడ్డి ఆర్ఐ జగన్ నాగర్ కర్నూల్ ఎస్సై గోవర్ధన్ ఆర్ఎస్ఐలు గౌస్ పాషా శివాజీ లతోపాటు దాదాపుగా 200 మంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కోస్గి బాలికల వసతి గృహాన్ని సందర్శించిన అసిస్టెంట్ డైరెక్టర్



నారాయణపేట నవంబర్ 07( వుదయం ప్రతినిధి) : నారాయణ పేట జిల్లా కోస్గి సాంఘిక సంక్షేమ శాఖ బాలికలు, బాలుర వసతి గృహాలను షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్( హైదరాబాద్) ఎస్. సుబ్బ లక్ష్మి శుక్రవారం ఉదయం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కోస్గి బాలికల వసతి గృహంలో వంటగదిని, నిత్యాసర సరకులను, మరుగు దొడ్లు,స్నానపు గదులను పరిశీలించారు. విద్యార్థులకు వండిన అల్పాహారాన్ని పరిశీలించారు. అనంతరం వసతి గృహ విద్యార్థినులతో కలిసి అల్పాహారం తిన్నారు. తర్వాత గుండుమల్ లోని బాలుర వసతి గృహాన్ని కూడా ఆమె సందర్శించి పరిశీలన చేశారు. అనంతరం ఆమె నారాయణ పేట కలెక్టరేట్ లో గల షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయాన్ని తనిఖీ చేసి కార్యాలయ రికార్డులు, ఉద్యోగుల హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ సుబ్బ లక్ష్మి మాట్లాడుతూ పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌కు సంబంధించి విద్యార్థుల బ్యాంక్ ఖాతాల సీడింగ్‌ను సంబంధిత కళాశాలలకు హెచ్ డబ్ల్యు ఓ లను వినియోగించడం ద్వారా, బ్యాంకు ఖాతాల సీడింగ్, ఆధార్ సీడింగ్‌లను త్వరగా ఖచ్చితంగా చేయడానికి ఫాలో అప్ చేయాలని నారాయణపేట జిల్లా షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్ ను ఆదేశించారు. ప్రీ మెట్రిక్ హాస్టళ్లకు సంబంధించి స్కాలర్‌షిప్‌ల మంజూరు కోసం హాస్టళ్లకు మ్యాప్ చేసిన ప్రీమెట్రిక్ విద్యార్థుల లక్ష్యాన్ని సంబంధిత పాఠశాలలకు హెచ్ డబ్ల్యు ఓ లను నియమించడం ద్వారా పూర్తి చేయాలని సూచించారు. నారాయణ పేట జిల్లా ఆవిర్భావం తర్వాత నారాయణపేటలో ఎస్సీ,ఎస్టీ కళాశాల వసతి గృహం లేనందున కళాశాల హాస్టళ్లకు ప్రతిపాదనలు పంపించాలని ఖలీల్ కు సూచించారు.

## ప్రభుత్వం కేటాయించిన భూములు ఆక్రమణకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత అధికారుదే.. కలెక్టర్



మహబూబ్ నవంబర్ 07 (వుదయం ప్రతినిధి): ప్రభుత్వం కేటాయించిన భూమి ఆక్రమణ లకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా కేంద్రం లో లక్ష్మి నగర్ లో సర్వే నెంబర్ 247,250 లలో ఎస్.సి.కార్పొరేషన్ కు కేటాయించిన 5 ఎకరాల 30 గుంటల భూమి ని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఎస్.సి.కార్పొరేషన్ నుండి హాస్టల్ నిర్మాణం కు ఎస్.సి.అభివృద్ధి శాఖ కు భూమిని అప్పగించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో విజిలెన్స్ మానిటరింగ్ పి. ఓ. ఏ చట్టం సమావేశం లో కమిటీ సభ్యులు ఎస్. సి కార్పొరేషన్ కు కేటాయించిన భూమి ఆక్రమణలకు గురి అయిందని,ఆక్రమణ లు తొలగించి భూ రక్షణకు చర్యలు తీసుకోవాలని ప్రస్తావించారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,ఆర్.డి. ఓ నవీన్,అర్బన్ తహశీల్దార్ ఘన్సీరాం ,ఎస్.సి.కార్పొరేషన్ ఇంచార్జి ఈ డి వెంకట రెడ్డి, షెడ్యూల్డ్ కులాల అబివృద్ధి అధికారిణి సునీత,మున్సిపల్,సర్వే లాండ్ రికార్డ్,రెవెన్యూ సిబ్బంది తో కలిసి క్షేత్ర పరిశీలన చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ సర్వే లాండ్ రికార్డ్ అధికారులు సర్వే చేసి హద్దులు నిర్ణయించాలని,భూమి రక్షణకు సంబంధిత షెడ్యూల్డ్ కులాల శాఖ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని,ఆక్రమణలు పై పరిశీలించి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

## సొంత డబ్బులు వెచ్చించి రహదారి నిర్మాణ పనులు ప్రారంభం

**మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా సంజీవ యాదవ్**



వెల్దండ నవంబర్ 7 (వు దయం ప్రతినిధి) ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో మండలంలోని గుండాల గ్రామం నుండి అల్లం తోట బావితండ మరియు పోతేపల్లి గ్రామానికి వెళ్లే రహదారి పూర్తిగా దెబ్బ తినడంతో తాండాలకు వెళ్లే గిరిజనులు రాకపోకలు నిలిచిపోవడంతో కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి గుండాల నుండి పోతేపల్లి రోడ్డుకు ఇరువైపుల చెట్లు తొలగించి మోరం పోయించడానికి జెసిబి ఏర్పాటుచేసి పనులు ప్రారంభించారు దీంతో గిరిజనులు సంజీవ యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కదురం , మాజీ సర్పంచ్ కుమార్, మాజీ ఉప సర్పంచ్ శ్రీను, ఇస్లావత్ శంకర్, ఇస్లావత్ విజయ్, ఇస్లావత్ శంకర్,పోతేపల్లి వెంకటయ్య పాల్గొనారు.

## ఘనంగా 150 వ వందేమాతరం పండుగవేడుకలు



మరికల్ ,నవంబర్ 7 ( వుదయం ప్రతినిధి) మరికల్ మండల కేంద్రంలోని శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వందేమాతరం 150 వ జయంతి వేడుకలు యువక మండలి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మరికల్ ఎస్సై రాము ఎంఈఓ మీర్జన అలీ హాజరయ్యారు ఈ సమావేశం గురించి మాట్లాడుతూ వందేమాతరం బంకించంద్ర చటర్జీ రాసినారని మరియు మన భారతీయులు వందేమాతరం విద్యార్థి విద్యార్థులకు ఎంతో ధారాళంగా పాడగలుగుతారని మరియు ప్రతి ఒక్క భారతీయుడు వందేమాతరం పడాలని ఆయన అన్నారు

ఈ సమావేశానికి యువకులు గ్రామస్తులు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు ఉపాధ్యాయులు అఖిలపక్ష నాయకులు యువక మండలి నాయకులు తో పాటు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అసంబద్ధ ఉపాధ్యాయ, ఉద్యోగ వ్యతిరేక విధానాలు విడనాడాలి

**: నాగూర్ వలి, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి.**



మధిర,నవంబర్7 (వుదయం ప్రతినిధి) :ఎనిమిదవ వేతన సంఘం పేరుతో ఉద్యోగుల పెన్షనర్ల హక్కులను కాలరాసే విధంగా నియమ నిబంధనలను రూపొందించడం శోచనీయం అని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి, ప్రాంతీయ కార్యాలయం మధిర కన్వీనర్ ఏ వినోద రావు లు అన్నారు. ప్రాంతీయ కార్యాలయం నందు జరిగిన టీఎస్ యుటిఎఫ్ మండల ఆఫీస్ బేరర్స్ సమావేశంలో వారు మాట్లాడుతూ రెండు సంవత్సరాల ఆలస్యంగా కేంద్రం ఏర్పాటుచేసిన ఎనిమిదవ వేతన సంఘం నిర్మాణం కోసం ఇటీవల విడుదల చేసిన ఉత్తర్వులు ప్రతి ఉద్యోగిని, పెన్షనర్ని ఆందోళనకు గురి చేసే విధంగా ఉన్నాయన్నారు. పెన్షనర్స్ కి పిఆర్సి వర్తింపులో,డి ఏ వర్తింపులో అసంబద్ధ నిబంధనల రూపకల్పన జరిగిందన్నారు. కేంద్ర ఫైనాన్స్ కమిషన్ నిర్ణయాలు ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించాయన్నారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం పి ఆర్సి గురించి పట్టించుకోకపోవడం,ఐదు డి ఏలు ప్రకటించకపోవడం,సర్వీస్ లో ఉన్న రిటైర్డ్ అయిన ఉపాధ్యాయుల అనేక బిల్లులు పెండింగ్లో ఉంచటం ఉద్యోగ వ్యతిరేక విధానాల్లో భాగమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలు విడనాడాలన్నారు. టీఎస్ యుటిఎఫ్ మధిర మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి నాగరాజు, ఈ వీరయ్యలు మాట్లాడుతూ సంఘ నిర్మాణంలో కీలకమైన మండల మహాసభ శనివారం 8.11 2025న మధిర టీవీఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాల,మధిర నందు జరుగనున్నదని ముఖ్య అతిథిగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకట్ హాజరవుతున్నారని, రాష్ట్ర జిల్లా నాయకుల సందేశాలు, ప్రధాన కార్యదర్శి నివేదిక, విద్యారంగం,తీర్మానాలు, నూతన కమిటీ నిర్మాణం ఎజెండాగా మండల మహాసభ జరుగుతుందన్నారు. ఈ మహాసభకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ మండల ఉపాధ్యక్షులు షేక్ ఇబ్రహీం కోశాధికారి బైర్ల చెన్నయ్య, మహ్మద్ రఫి,ఎఫ్ డబ్ల్యు ఎఫ్ కన్వీనర్ మల్ల రాజు,కార్యదర్శులు జిబిఎంఎస్ రాణి, కూరపాటి రమేష్,షేక్ లాల్ అహ్మద్, వూట్ల కొండలరావు,లంక నాగేశ్వరరావు,బొబ్బిళ్ళ పాటి రమేష్,నిమ్మగడ్డ గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవ్యాలయంలో అన్న ప్రసాద వితరణ.



మధిర,నవంబర్7(వుదయం ప్రతినిధి) మధిర శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవ్యాలయంలో ప్రతి శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం లో భాగంగా శుక్రవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవ్యాలయంలో అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేయడం జరిగినది. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు రంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్నిదానాలలో కెల్లా అన్నదానం మిన్న అని,అన్నం పరబ్రహ్మ స్వరూపమని ప్రతి ఒక్కరూ పుట్టినరోజు,పెళ్లిరోజుల సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవ్యాలయంలో ప్రతి శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల దేవాలయ కమిటీని అభినందించారు. అన్నదానకార్యక్రమానికిఊటుకూరువేణుగోపాలరావు,దొడ్డ వెంకట నారాయణ,పద్మావతి,మన్నేపల్లి రత్నకుమారి,తుమ్మలపూడి కృష్ణమూర్తి, తుమ్మలపూడి నవీన్ గార్ల ఆర్థిక సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో పల్లపోతు ప్రసాదరావు,కపిలవాయి జగన్మోహన్ రావు,చారుగుండ్ల నరసింహమూర్తి,మిరియాల వెంకటరమణ గుప్తా,కాజా చక్రధర రావు, కొల్లా శ్రీనివాసరావు, బవిరిశెట్టి సాంబశివరావు,పల్ల పోతు గోపాలకృష్ణమూర్తి, నేరెళ్ల శ్రీనివాసరావు, వేముల నవీన్ కుమార్, కోనా శ్రీనివాసరావు, జల్లారాధాకృష్ణమూర్తి,కొత్త మాసు రామారావు, పెరుమాళ్ళ వెంకట సత్యనారాయణ, డోకుపర్తి జగన్మోహిని తదితరులు పాల్గొన్నారు.


## ప్రజారాజ్యం పార్టీ యువతకు అండగా ఉంటుంది

**–పీఆర్ పీ రాష్ట్ర అధ్యక్షుడు రవికుమార్**




లక్షెట్టిపేట, నవంబర్ 7 (వుదయం ప్రతినిధి): ప్రజారాజ్యం పార్టీ యువతకు ఎప్పుడు అండగా ఉంటుందని ప్రజా రాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలుకర రవి కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణ%శీ%లోని ప్రెస్ క్లబ్ లో ఆ పార్టీ నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పార్టీని బలోపేతం చేయడానికి రాజకీయ చైతన్య రథయాత్రలు,మేధావులు,ఉన్నత విద్యావంతులు, సంఘ సేవకులు,యువత ప్రజారాజ్యం పార్టీలో చేరెందుకు తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ కృషి చేస్తుందని వివరించారు. అధికార కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని,అలాగే గత పది ఏళ్ల పాలనలో బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ అభివృద్ధిని విస్మరించి, అవినీతి అక్రమాలను పెంచి పోషించారన్నారు. ఇక బిజెపి మతాలను రెచ్చగొడుతూ రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తోందని ఈ మూడు పార్టీలకు బుద్ధి చెప్పడమే లక్ష్యంగా ప్రజా రాజ్యం పార్టీ ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు. సేవాభావం కలిగిన యువత ధైర్యంగా రాజకీయాల్లోకి రావాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పార్టీ రాష్ట్ర స్టార్ క్యాంపెనర్, విశ్రాంత ఐఏఎస్ కూనపు రెడ్డి హరిప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల పార్టీ ఆశయాలు,సిద్ధాంతాలను మెచ్చి చాలామంది పార్టీలో చేరడానికి ముందుకు వస్తున్నారన్నారు. 2028 నాటికి పార్టీని బలోపేతం చేసి, అవినీతి లేని తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన తెలిపారు. వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో తమ పార్టీ అన్ని స్థానాలకు పోటీ చేస్తుందని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని రకాల స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా రాజ్యం పార్టీ పోటీ చేస్తుందని తెలిపారు. త్వరలోనే రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో చైతన్య రథయాత్ర నిర్వహించి ప్రజారాజ్యం పార్టీని ఆదరించండి– అవినీతి లేని తెలంగాణను నిర్మించుకోండి అనే నినాదంతో గ్రామ గ్రామానికి వెళ్తామని ఆయన చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో మహిళ నాయకులు విజయ రెడ్డి, ఉదయ్ సింగ్ లు పాల్గొన్నారు.

## మధిర మున్సిపల్ కార్యాలయంలో వందే మాతరం గేయం ఆలాపన.



మధిర,నవంబర్ 7 (వుదయం ప్రతినిధి) తెలంగాణ ప్రభుత్వ ఆదేశాలమేరకు భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి ఊపిరిగా మారిన వందేమాతర గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భముగా శుక్రవారం ఉదయం 10 గంటలకు మధిర మున్సిపల్ కార్యాలయం నందు మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో వందేమాతర సామూహిక గీతాలాపన చేయుటం జరిగింది. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఉదయ్ కుమార్, మెప్మా ఆర్పీ లు మరియు మున్సిపల్ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయంలో వందేమాతరం గీత ఆలాపన



రాయపర్తి నవంబర్ 07 (వుదయం ప్రతినిధి) : ప్రముఖ బెంగాలీ రచయిత, ఆధునిక సాహితీ సామ్రాట్ బంకించంద్ర ఛటర్జీ రచించిన జాతీయ గీతం 'వందేమాతరానికి' 150 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగామండల డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వందేమాతరం గీతాన్ని ఆలకించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వందేమాతర గేయాన్ని బంకించంద్ర ఛటర్జీ రాసిన 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వందేమాతర గేయం యొక్క ప్రాముఖ్యతను రెవెన్యూ సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ కొయ్యడ చంద్రమోహన్, సంధ్యారాణి , మురళి, రాజు రాంప్రసాద్ సదానందం సంజీవయ్య వెంకటేశ్వర్లు రోజా రాజు ప్రశాంత్ శిరీష సిబ్బంది పాల్గొన్నారు.

# విజయవంతమైన న్యూరో వాస్క్యులర్ శస్త్ర చికిత్స



న్యూరో వాస్క్యులర్ శస్త్ర చికిత్స పై విలేకరుల సమావేశంలో డాక్టర్ లు

వరంగల్, నవంబర్ 07 (వుదయం జిల్లా ప్రతినిధి) : వరంగల్ నగరంలోని మెడికవర్ హాస్పిటల్ వరంగల్ వైద్య బృందం మరోసారి అత్యాధునిక న్యూరో సర్జరీలో గొప్ప విజయాన్ని సాధించింది. 52 ఏళ్ల మహిళా వరలక్ష్మి కి ఎడమ ముందు మెదడు ధమని లో ఏర్పడిన వగిలిన అన్యూరిజం కారణంగా వచ్చిన సబ్-???క్నాయిడ్ హీమరేజ్‌తో అత్యవసర పరిస్థితిలో 12 అక్టోబర్ 2025న ఆసుపత్రికి తీసుకువచ్చారు. రోగి పరిస్థితిని అత్యవసరంగా పరిశీలించిన న్యూరో సర్జరీ విభాగం, డా.టి. సంజయ్, కన్సల్టెంట్ న్యూరో సర్జన్ నేతృత్వంలో 13 అక్టోబర్ 2025న క్రానియోటమీతో అన్యూరిజం క్లిప్పింగ్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించింది. ఈ శస్త్రచికిత్సలో డా. సంజయ్‌కు తోపాటు డా. యూనీస్, డా. కిషోర్, అనస్థీషియా నిపుణుడు డా. వాసు ప్రకాష్, క్రిటికల్ కేర్ ఇన్‌చార్జ్ డా. లక్ష్మి దీవక్ పనిచేశారు. శస్త్రచికిత్స అనంతరం రోగి పూర్తిగా కోలుకుని, ఎటువంటి న్యూరోలాజికల్ లోపాలు లేకుండా సాధారణ ఆహారం తీసుకుంటూ పూర్తిస్థాయి కదలికలతో 25 అక్టోబర్ 2025న డిశ్చార్జ్ అయ్యారు. ఈ సందర్భంగా డా. టి. సంజయ్ మాట్లాడుతూ ప్రపంచ జనాభాలో సుమారు 3.5% మందిలో మస్తిష్క అన్యూరిజంలు కనిపిస్తాయి. అందులో కేవలం 1% మాత్రమే ' లో ఏర్పడుతాయి. ఇవి చాలా అరుదైన మరియు అత్యంత ప్రమాదకరమైన కేసులు. సమయానికి గుర్తించడం మరియు వెంటనే శస్త్రచికిత్స చేయడం ప్రాణాపాయ పునరావృత రక్తస్రావాన్ని నివారించడంలో కీలకం" అని తెలిపారు. మెడికవర్ హాస్పిటల్ వరంగల్ సెంటర్ హెడ్ శ్రీమతి నమ్రత గారు మాట్లాడుతూ ఇలాంటి అత్యంత క్లిష్ట న్యూరో సర్జరీలను విజయవంతంగా నిర్వహించడం మా వైద్య బృందం నైపుణ్యానికి నిదర్శనం. వరంగల్ మరియు పరిసర ప్రాంత ప్రజలకు ప్రపంచస్థాయి న్యూరోసర్జరీ %ు% క్రిటికల్ కేర్ సేవలు అందించడానికి మేం కట్టుబడి ఉన్నాం" అని పేర్కొన్నారు.

# బోర్ల గూడెం నుండి నర్సింగాపూర్ మీనాజీపేట మీదగా మహాముత్తారం వరకు రోడ్డు పునర్ నిర్మించాలి .

**అజామ్ నగర్ వద్ద మరియు పెగడపల్లి కేశవపురం మధ్య పెద్దవాగుపై ఎత్తైన వంతెన నిర్మించాలి. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పోలం రాజేందర్**



భూపాలపల్లి నవంబర్ 07 (వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా బోర్లగూడెం నుండి నరసింగాపూర్ మీనాజీపేట మీదగా ముత్తారం వరకు రోడ్డు పునర్ నిర్మించాలని అదేవిధంగా మరియు పెగడపల్లి, కేశవపురం మధ్య పెద్దవాగుపై ఎత్తైన వంతెన నిర్మించాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పోలం రాజేందర్ డిమాండ్ చేశారు .వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐ ఎం మహాముత్తారం మండల కమిటీ ఆధ్వర్యంలో చేస్తున్న పాదయాత్రకు ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేవేందర్ జెండా ఊపి ప్రారంభించారు బోర్లగూడెం నుండి మహా ముత్తారం మండలం వరకు 15 కిలోమీటర్లు పాదయాత్ర చేసి ఎమ్మార్వో గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పోలం రాజేందర్ మాట్లాడుతూ బోర్ల గూడెం నుండి నర్సింగాపూర్ మీనాజీపేట మీదగా రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడం వలన ఆ గ్రామాల ప్రజలు అత్యవసర సేవలు వినియోగించుకుందామంటే అంబులెన్స్ రాక తీవ్రమైన సమస్యను ఎదుర్కొంటున్న కనీసం ఈ ప్రాంత ప్రజల సమస్యలు పాలకులు పట్టించుకోకపోవడం దౌర్భాగ్యం అన్నారు, ఈ గ్రామాల ప్రజల అభివృద్ధి పట్ల ఏమైనా మంత్రి కి చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికే ఈ సమస్యను పరిష్కరించేవారని వారు విమర్శించారు, ఇప్పటికైనా వెంటనే దంసమైన రోడ్లను పునర్ నిర్మించాలని , ఎత్తైన వంతెనలు లేకపోవడం వల్ల 16 17 గ్రామాల ప్రజలు కొద్దిపాటి వర్షం పడ్డ జిల్లా కేంద్రాన్ని గాని మండల కేంద్రాన్ని గాని లేదా బయటకు వెళ్లాలన్న రాకపోకలు నిలిచిపోతున్నాయని వారన్నారు, వెంటనే ఈ సమస్యలను పరిష్కరించాలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జనాన్ని సమీకరించి మహా ముత్తారం నుండి జిల్లా కలెక్టరేట్ ఆఫీసు వరకు పాదయాత్రలు నిర్వహించి ధర్నాలు చేపడతామని హెచ్చరించారు ఈ పాదయాత్రకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ఆత్కూరి శ్రీకాంత్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బొద్దు స్మరన్ డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యురాలు బుర్ర స్వాతి హమాలి సంఘం మండల అధ్యక్షులు భుక్య రామ్ సింగ్ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు మండల కార్యదర్శి పోలం చిన్న రాజేందర్ మండల కమిటీ సభ్యులు రాదారపు మల్లయ్య, కుంజం బుధరామ్ మడకం భద్రయ్య , మరియు ఆత్కూరి శ్రీధర్ బిల్లా శరత్ బెల్లంకొండ రాజేందర్, కూన సుమన్, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మరికల్ మండలంలో కల్తీకల్లు వెంటనే నివారించాలి



మరికల్ నవంబర్ 07 (వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలోని మరియు వివిధ గ్రామాలలో కల్తీ కాలు మరియు అధిక ధరలు వెంటనే నివారించాలని శుక్రవారం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి వెంకటేష్ తహసిల్దార్ రామకోటి వినపత్రం అందజేశారు ఆయన ఈ సమావేశంలో మాట్లాడుతూ పేద ప్రజలు ఎక్కువగా కల్లు తాగుతారని తాగే కలు కల్తీ కావడంతో రోగాల బారిన పడుతున్నారని పేద ప్రజలు వృద్ధులు ప్రతిరోజు కల్లు తాగుతారని అందుకే వెంటనే కల్తీ కల్లు నివారించి కలు రేటు రేటు వెంటనే తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు

# గురుకుల లో హోరా హోరీగా కొనసాగుతున్న జోనల్ స్పోర్ట్స్...

**క్రీడా పోటీలను పర్యవేక్షించిన మల్టీ జోనల్ అధికారి అలివేలు.**



రాయపర్తి నవంబర్ 7 (వుదయం ప్రతినిధి): రాయపర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకులపాఠశాలలో నిర్వహిస్తున్న 11వ జోనల్ స్పోర్ట్స్ మీట్ రెండవ రోజు క్రీడా పోటీలు హోరాహోరిగా కొనసాగుతున్నాయి. ఈ క్రీడా పోటీలలో విద్యార్థి ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈ క్రీడా పోటీలను మల్టీ జోనల్ అధికారి అలివేలు తోపాటు పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ సరిత పర్యవేక్షించారు. అథ్లెట్స్ లో భాగంగా అండర్ 17 విభాగంలో 1500మీటర్ల రన్నింగ్ లో రాయపర్తి పాఠశాల చెందిన విద్యార్థిమన్విత మొదటి స్థానం, పరకాల పాఠశాల విద్యార్థి సుస్మిత ద్వితీయ స్థానం, ధర్మసాగర్ పాఠశాల చెందిన ధరణి తృతీయ స్థానాన్ని సాధించింది. అండర్ 19 విభాగంలో సిహెచ్ చరిష్మా ప్రథమ స్థానం, మడికొండ,పి కీర్తిజోష్నా ద్వితీయ స్థానం మహబూబాబాద్, తృతీయ స్థానం వర్షిని తేజ రాయపర్తి గెలుపొందారు, 200 మీటర్స్ అండర్ 14 విభాగంలో కీర్తన ఆత్మకూర్ ఫస్ట్ ప్లేస్, జ్ఞానేశ్వరి పర్వతగిరి సెకండ్ ప్లేస్,(శ్రీహర్ష హసంపర్తి తృతీయ స్థానం. అండర్ 17 విభాగంలో చందన శ్రీ మడికొండ ఫస్ట్ ప్లేస్, అనిత రాయపర్తి సెకండ్ ప్లేస్, నిక్షిత ధర్మసాగర్ థర్డ్ ప్లేస్, అండర్ 19 విభాగంలో పి అశ్విని మహబూబాబాద్,సుష్మ మడికొండ వర్షిని తేజ రాయపర్తి గెలుపొందారు. 100 మీటర్స్ అండర్ 14 విభాగంలో ఏ మేఘన దుగ్గొండి ఫస్ట్ ప్లేస్, బి జ్ఞానేశ్వరి పర్వతగిరి సెకండ్ ప్లేస్,అండర్ 17 విభాగంలో ఏం చందన శ్రీ ఫస్ట్ ప్లేస్ మడికొండ, జి అంజలి నరసింహులపేట సెకండ్ గెలుపొందారు. అండర్ 19 విభాగంలో పి అశ్విని మహబూబాబాద్ ఫస్ట్ ప్లేస్ హిందూ రాయపర్తి సెకండ్ ప్లేస్ గెలుపొందారు. బాల్ బ్యాడ్మింటన్ అండర్ 17 విభాగంలో విన్నర్స్ పరకాల, రన్నర్స్ హసంపర్తి,అండర్ 19 విభాగంలో విన్నర్స్ పరకాల, రన్నర్స్ మహబూబాబాద్ గెలుపొందారు, చెస్ అండర్ 14 రన్నర్ విభాగంలో విన్నర్స్ రాయపర్తి, రన్నర్స్ హసంపర్తి,అండర్ 17 విభాగంలో విన్నర్స్ తొర్రూర్, రన్నర్ నరసింహులపేట గెలుపొందారు. క్యారం అండర్ 14 విభాగంలో మహబూబాబాద్ మొదటి స్థానం, హసంపర్తి రెండవ స్థానం, అండర్ 17 విభాగంలో పరకాల మొదటి స్థానం, తొర్రూర్ రెండవ స్థానం గెలుపొందారు. వాలీబాల్, హ్యాండ్ బాల్, కోకో, కబడ్డీ, లాంగ్ జంప్, మొదలైన క్రీడలు పిటి పిడిలా, సమక్షంలో హోరాహోరీగా కొనసాగుతున్నాయి.

# సెయింట్ విన్సెంట్ పాఠశాలలో సామూహిక గీతాలాపన



జగదేవపూర్, 07 నవంబర్ (వుదయం ప్రతినిధి):2025తో వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తయిన భాగంగా సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం అలిరాజపేట(గ్రామంలో శు క్రవారం సెయింట్ విన్సెంట్ పాఠశాలలో సామూహిక గీతాలాపన తో పాటు మన దేశ స్వాతంత్ర్యం కోసం అసువులు బాసిన అమరులను స్మరించుకున్నారు..బలానికి శ్రేయస్సుకు దైవత్వానికి స్వరూపంగా మాతృభూమి కీర్తించే ఈ గేయం.... దేశ ఐక్యత ఆత్మ గౌరవానికి ప్రతీకగా ఆనతికాలంలోనే దేశభక్తికి శాశ్వతంగా చిహ్నంగా నిలిచిన వందేమాతరం... చిన్నప్పటినుండి విద్యార్థులు దేశభక్తిని అలవర్చుకొని దేశ సేవలో వారందరు భాగస్తులు కావాలని ఆకాంక్షిస్తూ స్వాతంత్ర్య సమరంలో బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలో మన జాతీయ గేయం 'వందేమాతరా'న్ని 1875 నవంబరు 7న అక్షయ నవమి శుభ వేళ బకించంద్ర ఛటర్జీ రాసిన గేయం ముఖ్య భూమిక పోషించి బ్రిటీషువారి వెన్నులో వణుకు పుట్టించడమైందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రెవరెండ్ సిస్టర్ జానెట్ తెలిపారు. ఈకార్యక్రమంలో సిస్టర్ అలీన, సిస్టర్ స్టైఫ్, ఉపాధ్యాయులు కరుణాకర్, రమేష్, వి.ఈటి శ్రీకాంత్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి గిరిజన నాయకుల మద్దతు



హుస్నాబాద్ నవంబర్ 07 (వుదయం ప్రతినిధి): జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గారికి గిరిజన నాయకులు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. శుక్రవారం యూసుఫ్‌గూడ, కృష్ణానగర్, రహమత్‌నగర్ బస్తీలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన అనంతరం, జూబ్లీహిల్స్ బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గిరిజన నాయకుడు గుగులోతు తిరుపతి నాయక్ మాట్లాడుతూ...ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ స్థాయి అభివృద్ధి దిశగా దూసుకెళ్తోందన్నారు. గిరిజనుల అభివృద్ధికి మోదీ ప్రభుత్వం రూ. 900 కోట్లతో శ్రీ సమ్మక్క-సారక్క గిరిజన విశ్వవిద్యాలయం స్థాపించిందని బీజేపీ గిరిజన సంక్షేమానికి పాటుపడుతుందన్నారు. అలాగే గిరిజనులు, బంజారా బిడ్డల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు గ్రామీణం నుండి పట్టణం వరకు అందుతున్నాయని అన్నారు. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో అనేక అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని ఆయన తెలిపారు. బండి సంజయ్ పిలుపు మేరకు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని హుస్నాబాద్ నియోజకవర్గ గిరిజన నాయకులు జూబ్లీహిల్స్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించి, బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి విజయం కోసం పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో సుమారు 12,000 గిరిజన ఓటర్లు ఉన్నారని, వారందరూ ఏకమై బీజేపీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపిస్తామని గిరిజన నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుగులోతు సదానందం నాయక్, మూడావత్ సంతోష్ చౌహాన్, గణేష్ నాయక్, భాస్కర్ నాయక్, రాజేష్ నాయక్, విష్ణు నాయక్ తదితర బీజేపీ గిరిజన నాయకులు పాల్గొన్నారు.

# మహోజ్వల మంత్రం వందేమాతరం.



జన్నారం, నవంబర్ 7(వుదయం విలేకరి) మహోజ్వల మంత్రం వందేమాతరం ఈ గీతం నేటితో 150 ఏళ్ళు పూర్తి చేసుకుందని జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష అన్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా దేశాన్ని ఏకతాటిపై తీసుకురావడం కోసం 1875 నవంబర్ 7న బంకిమ్ చంద్ర చటర్జీ దీనిని రచించారు. శుక్రవారం నాటితో వందేమాతరం గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జన్నారం పట్టణంలోని స్టేట్ పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించి స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సై తో కలిసి వందేమాతర గీతం ఆలపించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... ఈ గీతం ఇచ్చిన శక్తితో ప్రతి పౌరుడూ ఓ ఉద్యమ కణికగా మారారని, ఉరికొయ్యలు కళ్లముందు కనపడుతున్నా వందేమాతరం గీతాన్ని విడవని అమరులెందరో ఉన్నారని, పండితుల నుంచి పామరుల వరకు ఇదో విప్లవ సాహిత్యం. అంతటి స్వాతంత్ర్య కాంక్షను కలిగించిన గీతం వందేమాతరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ పాఠశాల ప్రిన్సిపాల్ లు షిరీన్ ఖాన్, శ్రీదేవి, ఉపాధ్యాయులు కృష్ణ, నాగరాజు, కిరణ్, వ్యాయామ ఉపాధ్యాయులు సంతోష్ నగేష్, పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వేంసూర్ లో ఉచిత చేప పిల్లల పంపిణీ



సత్తుపల్లి నవంబర్ 7 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఉచిత చేప పిల్లల పంపిణీ లో భాగంగా శుక్రవారం వేంసూరు మండల కేంద్రంలోని సాయిటీ చెరువులు గ్రామపంచాయతీ చెరువులలో చేపల పెంపకం కోసం ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమం ను ఎంపీడీవో కావ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో సుమారు 40 చెరువుల లో బొచ్చా శీలావతి బంగారుతీగ రకం 8 లక్షల చేప పిల్లలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి రంజిత్ కుమార్ ఏఈఓ రీమా కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తుపల్లి ఏఎంసి వైస్ చైర్మన్ గొర్ల వెంకట అప్పారెడ్డి వెల్లి జగన్మోహన్రావు బొమ్మసపోయిన వెంకటేశ్వరరావు ఫిషరీస్ డిపార్ట్మెంట్ సిబ్బంది రాజేష్ వెన్నల రమణ తదితరులు పాల్గొన్నారు

# నృత్య ప్రదర్శనతో అలరించిన కలమడుగు ఏఈఓ దివ్య



జన్నారం, నవంబర్ 7(వుదయం విలేకరి) కలమడుగు ఏఈఓ చేసిన నృత్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ,అంబేద్కర్ తెలంగాణ సచివాలయ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున రవీంద్రభారతీ,హైదరాబాద్ లో నిర్వహించిన ప్రభుత్వ ఉద్యోగుల రాష్ట్ర నృత్య పోటీలలో మంచిర్యాల జిల్లా వ్యవసాయ శాఖ నుంచి జన్నారం మండలం కలమడుగు గ్రామంలో ఏఈఓ గా పనిచేస్తున్న దివ్య కూచిపూడి నృత్య ప్రదర్శన చేసింది. ఈ పోటీలలో ఆమె రాష్ట్ర ఉన్నత అధికారుల చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువుతో పాటు అదనంగా ఏదైనా ఒక కలలో రాణించాలని ఉండే తన కోరిక డాన్స్ మాస్టర్ నర్సింగ్ సహకారంతో నేటితో తన కల నిజమైందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఈఓ ను తోటి ఉద్యోగుల తో పాటు పలువురు అభినందించారు.

# ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే



ఖానాపూర్, నవంబర్ 7(వుదయం విలేకరి) జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఉమ్మడి ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్ లు పాల్గొని కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలంటూ ప్రచారం చేశారు. ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రోజున ఇంటింటా ప్రచారం చేస్తూ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభివృద్ధి చేసిన పనులను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఎస్సీ సెల్ చైర్మన్ అజ్మీరా నందు నాయక్, కొమరంభీమ్ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్, జైనూర్ మార్కెట్ చైర్మన్ కుడ్మేత విశ్వనాథరావు, కొమరం భీం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండ శ్యామ్, ఆత్రం దత్తు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**నేడు**

# పెనుబల్లి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ నిలిపివేత



సత్తుపల్లి ,నవంబర్ 7 (వుదయం ప్రతినిధి) నేడు శనివారం 33/11 కేవీ పెనుబల్లి విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మత్తుల దృష్ట్యా ఉదయం 9:00 గంటల నుండి 11:00 గంటల వరకు పెనుబల్లి, వీఎం బంజర,రామచంద్ర రావు బంజర, ఎద్దు బంజర, రంగారావు బంజర ,సీతారాంపురం, టేకులపల్లి, చీనియ తండా, గోపాలపురం ,బయ్యన్నగూడెం, నాయకులగూడెం, మొండికుంట, మండాలపాడు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ రవితేజ తెలిపారు . ఈ సందర్భంగా విద్యుత్ వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించిన బి, ఆర్, యస్, నాయకులు

## నియోజకవర్గ అభివృద్ధి గాలికి వదిలేసిన కాంగ్రెస్

## అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి, ఆర్, యస్, పార్టీ అధ్యక్షులు,మాజీ యుమ్మెల్యే రేగ కాంతారావు పిలుపుమేరకు నేడు అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు 5మండలాల బి, ఆర్, యస్, నాయకులతో కలిసి అశ్వారావుపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా రహదారులు నరకానికి మార్గాలుగా మారాయని. ఎన్నో ప్రమాదాలు జరుగుతున్న కనీసం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మరియు ఎమ్మెల్యే లకు చీమకుట్టినట్టు కూడా లేదని. డీమఫ్ట్(మైనింగ్),సి, యస్, సార్, నిధులు ఎక్కడికి వెళ్తున్నాయో అర్థం కావడం లేదని. సిట్/స్టాండ్ ఎమ్మెల్యేలు తప్ప ప్రజల కోసం ప్రజాసంక్షేమం కోసం నిలబడేవారు లేరని. అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా గతంలో BRS ప్రభుత్వంలో పోసిన రోడ్లు తప్ప కొత్తగా ఒక్క రోడ్డు కూడా పొయ్యలేదని...పొయ్యకపోగా గుంతలు పడ్డ రోడ్లకు సైతం మరమ్మతులు చేసే దిక్కు లేదని. అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో 23కోట్లతో సెంట్రల్ లైటింగ్ మంజూరు చేసి పనులను మొదలు పెడితే 2సం దాటినా ఆ పనులను పూర్తి చెయ్యకపోవడంతో అశ్వారావుపేటలో నివసించే ప్రజలు,వ్యాపారస్తులు మరియు పట్టణానికి వచ్చే అనేకమంది నరకం చూస్తున్నారని. భారీ వాహనాలు వెళ్ళే క్రమంలో ఆ రాళ్ళు ఎగిరివచ్చి అద్దాలపై పడి పగిలే పరిస్థితి ఉన్న కనీసం కన్నెత్తి చూసిన నాధుడు లేడని. గిరిజన గ్రామాల్లో మంచి నీరు రావడం లేదు వీధి లైట్లు వెలగడం లేదు చెత్త ట్రాక్టర్ రావడం లేదు మాహా ప్రభు అని వేడుకున్నా పట్టించుకోవడంలేదని మహిళలు రోడ్డెక్కి తమ బాధను నిరసన రూపంలో తెలియజేస్తున్నారని. నన్ను గెలిపించకపోయిన నాకే బాధ వేసి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరానని. గెలిపించిన ప్రజలను గాలికి వదిలేసి ఇంకెవరినో గెలిపించాలని జూబ్లీ హిల్స్ ఎన్నికల్లో ఎమ్మెల్యే లు అందరు హంగామా చెయ్యడం విచిత్రంగా ఉందని. మణుగూరులో పార్టీ కార్యాలయంపై జరిగిన దాడి హేయమైన చర్యని. ఏదైనా ఉంటే కోర్టు ద్వారా చూసుకోవాలి కానీ ఇలాంటి రౌడీ రాజకీయాలు చేయడం ఏంటని మండపడ్డారు. రాష్ట్రంలో భయానక వాతావరణాన్ని కాంగ్రెస్ పార్టీ సృష్టిస్తుందని. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో బి, ఆర్, యస్, పార్టీ గెలవబోతుందని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గానికి రావాల్సిన నిధులు వచ్చే దాకా నియోజకవర్గ వ్యాప్తంగా రహదారులపై ఉన్న గుంతలను పూడ్చే వరకు మరిగి గత ప్రభుత్వంలో మంజూరై మొదలైన పనులను వెంటన్ పూర్తి చేసే వరకు ఈ పోరాటం ఆపేది లేదని..వెంటనే స్పందించి పరిష్కరించకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, మండల బి, ఆర్, యస్, పార్టీ అధ్యక్షులు,కార్యదర్శుల,మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కళా స్పందన ఆర్ట్ ఫెయిర్' ప్రారంభించిన

**'కళా స్పందన ఆర్ట్ ఫెయిర్' ప్రారంభించిన**
**దక్షిణాది నటి బ్రిందా రాజేశ్వరి**
**బంజారాహిల్స్ లోని కళింగ కల్చరల్ సెంటర్లో మూడు రోజుల పాటు నిర్వహణ**
**ఉదయం 11 నుండి రాత్రి 9 వరకు కొనసాగనున్న ప్రదర్శన**
**సంస్థ ఫౌండర్ అండ్ ఆర్గనైజర్ సుదీప్ చక్రవర్తి నేతృత్వంలో ఏర్పాటు**



హైదరాబాద్, నవంబర్ 07 (వృదయం ప్రతినిధి): కళాకారులను ప్రోత్సహించడమే లక్ష్యంగా బంజారాహిల్స్ లోని కళింగ కల్చరల్ సెంటర్లో 'కళా స్పందన ఆర్ట్ ఫెయిర్'ప్రారంభమైంది. నవంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 11 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు కొనసాగనున్న ఈ ఆర్ట్ ఫెయిర్ ను దక్షిణాది నటి బ్రిందా రాజేశ్వరి, సంస్థ ఫౌండర్ అండ్ ఆర్గనైజర్ సుదీప్ చక్రవర్తి ముఖ్య అతుథులుగా హాజరై శుక్రవారం నాడు లాంఛనంగా ప్రారంభించారు. ప్రవేశం పూర్తిగా ఉచితం. వాలెట్ పార్కింగ్ అందుబాటులో ఉంది. ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన కళాకారులు అందమైన, అరుదైన, తెలియని సమకాలీన కళా సృష్టులను ఈ వేదికలో ప్రదర్శించడాన్ని దక్షిణాది నటి బ్రిందా రాజేశ్వరి సందర్శించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ కళా రంగంలో ఉన్న వారు తక్కువ వ్యయంతో తమ కళను ప్రదర్శించుకునే అవకాశం కల్పించడం, కమీషన్ లేకుండా కళాకారుల నుంచి నేరుగా కళా సేకరణ చేసుకునే అవకాశం ఇవ్వడం దీని లక్ష్యం అన్నారు. ఇది 2015 నుంచి ముంబై, పూణేలో విజయవంతంగా నిర్వహిస్తున్నారని, ఇప్పుడు హైదరాబాద్, ఢిల్లీలో కూడా.. ఈ ఆర్ట్ ఫెయిర్‌లో వేలాది కళాకృతులు ప్రదర్శనలో ఉన్నాయన్నారు. ఫిగరేటివ్ నుంచి అబ్స్ట్రాక్ట్ పెయింటింగ్స్, అల్కహాల్ ఇంక్ ఆర్ట్, ఆయిల్, వాటర్, అక్రిలిక్, మిక్స్ మీడియం పెయింటింగ్స్, రెసిన్ ఆర్ట్, గ్లాస్ ఆర్ట్, మధుబని ఆర్ట్, మండల ఆర్ట్, గోల్డ్ ఆర్ట్, శిల్పకళ, సిరామిక్ ఆర్ట్, డెకరేటివ్ ఆర్ట్స్, పారంపరిక కళలు, హోమ్ డెకోర్, ఆర్టిఫాక్ట్స్ వంటి అనేక కళారూపాలు అందుబాటులో ఉంటాయన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అగ్రకళాకారులు నుంచి ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న కళాకారుల వరకూ అనేక మంది తమ కళను ప్రదర్శించనున్నారని తెలిపారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే వంద మందికి పైగా కళాకారులు సుమారు 2000 కళాకృతులు ప్రదర్శించారని దక్షిణాది నటి బ్రిందా రాజేశ్వరి తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రముఖ కళాకారుడు జీవై గిరి, సెలబ్రిటీ ఆర్టిస్ట్ రామ్‌జీ శర్మ పాల్గొన్నారు.

# యువతే దేశ భవిష్యత్తు...

**చట్టాన్ని గౌరవించే పౌరులుగా ఎదగాలి...**
**జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**
**ర్యాగింగ్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి...**





జగిత్యాల నవంబర్ 07 (వృదయం ప్రతినిధి) కొండగట్టు జేఎన్‌టీయు ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ విచ్చేసి విద్యార్థులను ఉత్సాహపరిచారు ఈ సందర్భంగా ఎస్పీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్య అనేది కేవలం ఉద్యోగం పొందడానికి మాత్రమే కాదు మంచి వ్యక్తిత్వాన్ని నిర్మించడానికి ఉపయోగపడే ఆధ్యాత్మిక శక్తి అని ప్రతి విద్యార్థి జీవితంలో క్రమశిక్షణ కష్టపడి చదువుకోవడం ముఖ్యమన్నారు విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు మానవీయ విలువలను అలవరచుకోవాలని అన్నారు యువతే దేశ భవిష్యత్తు కాబట్టి వారు చట్టాన్ని గౌరవిస్తూ బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు సోషల్ మీడియాలో సమయాన్ని వృథా చేయకుండా దానిని నేర్చుకోవడానికీ కొత్త ఆలోచనలను అభివృద్ధి చేసుకోవడానికీ వినియోగించుకోవాలని సూచించారు సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని తెలియని లింకులు ఫేక్ ఐడీ లకు స్పందించకూడదని సూచించారు కళాశాల యాజమాన్యం ఎప్పటికప్పుడు విద్యార్థుల నడవడిక ప్రవర్తన పట్ల శ్రద్ధ వహించాలని ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు సీనియర్లు జూనియర్లు అనే తేడా లేకుండా స్నేహపూర్వక వాతావరణంలో విద్యాభ్యాసం కొనసాగించాలని ర్యాగింగ్ వంటి చర్యలకు దూరంగా ఉండాలని సమాజంలో ఆదర్శవంతులుగా నిలవాలన్నారు గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వాడకం వల్ల భవిష్యత్తును నాశనం చేస్తుందని ఈలాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు గంజాయి లాంటి మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని పోలీస్ వారికి అందివ్వాలని తెలిపారు విద్యార్థులు చేడు వ్యసనాలకు దూరంగా ఉంటూ తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టుకుని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి కి గాయాలు



మధిర,నవంబర్ 7 (వృదయం ప్రతినిధి): మధిర రెడ్డి గార్డెన్ సమీపంలో ఆటో టీవీఎస్ ఎక్సెల్ ను ఢీకొనబోయే సమయంలో టీవీఎస్ ఎక్సెల్ వాహనదారుడు డివైడర్ ను ఢీకొట్టడంతో ప్రమాదం. వాహనదారుడి తలపై గాయమైనట్లు సమాచారం. మధిర పట్టణం లో వరుసగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. మధిర వైరా ప్రధాన రహదారిపై ఎక్కడ చూసిన రోడ్లన్నీ గుంటలు మయంగా ఉండటంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నట్లు వాహనదారులు వాపోతున్నారు. ఆర్ అండ్ బి అధికారులు ప్రజలు, వాహనదారులు ఇబ్బంది పడకుండా రోడ్ ను వెంటనే రిపేర్ చేయించవలసినదిగా కోరుతున్న ప్రజలు.

# నేడు విద్యుత్ సరఫరాల అంతరాయం

లక్షెట్టిపేట, నవంబర్ 7 (వృదయం ప్రతినిధి): మండలంలోని వెంకటరావుపేట సబ్ స్టేషన్లో మరమ్మత్తుల దృశ్య శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ గణేష్ శుక్రవారం తెలిపారు. కావున వెంకట్రావుపేట, దౌడపల్లి, రంగపేట, చెల్లంపేట, హనుమంతుపల్లి, చందారం, కొమ్ముగూడెం, ఎల్లారం, కొత్తూరు, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేతలు



కోరుట్ల నవంబర్ 07 (వృదయం ప్రతినిధి) జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్న షేక్ పేట డివిజన్లో జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు కోరుట్ల నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన వివిధ హెూదాల కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం మసీదుల వద్ద కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఓటర్లను ఓట్లు అభ్యర్థించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# దేశ ప్రజలను ఏకం చేసిన గీతం "వందేమాతర గీతం"...

**ఎంపీడీవో జ్యోతిలక్ష్మి**



తుంగతుర్తి/ శాలిగౌరారం, నవంబర్ 7,(వృదయం ప్రతినిధి):దేశ ప్రజలను కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు ఒక్కటి చేసిన "వందేమాతర గీతానికిని" 150 ఏళ్లు అని ఎంపీడీవో జ్యోతిలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా వందేమాతర గీతం రచించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈరోజు ఉదయం 10 గంటలకు శాలిగౌరారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వందేమాతర గీతాలావన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ...వందేమాతర గీతం స్వాతంత్ర ఉద్యమంలో ముఖ్య పాత్ర పోషించిందని, ఆదర్శమైన ఈ గీతం దేశభక్తి, ఐక్యత,

త్యాగాన్ని ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తో పాటు ఏపీవో జంగమ్మ, ఈసీ వెంకటాచారి, టి ఏ నరేష్, శోభ, కార్యాలయ సిబ్బంది సురేష్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లో రోడ్డు ప్రమాదం

**ఆరాంఘర్ కూడలి వద్ద ఆర్టీసీ బస్సును అదుపు తప్పి ఢీకొట్టిన డిసిఎం వ్యాన్**



హైదరాబాద్, నవంబర్ 07 (వృదయం ప్రతినిధి): రాజేంద్రనగర్ రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. శుక్రవారం హైదరాబాద్ – బెంగుళూరు జాతీయ రహదారి పై ఆరాంఘర్ కూడలి వద్ద ఆర్టీసీ బస్సును అదుపు తప్పి డిసిఎం వ్యాన్ ఢీకొట్టింది. ఒక్కసారిగా జరిగిన ప్రమాదంతో బస్సులోని ప్రయాణీకులు హాహాకారాలు చేశారు. స్థానికుల కథనం ప్రకారం... షాద్ నగర్ డిపోకు చెందిన టిఎస్07యుఎం–0713 నంబరు గల బస్సు ప్రయాణీకులతో ఆరాంఘర్ కు వచ్చింది. ఆరాంఘర్ ఆగిన బస్సు ను ట్రాఫిక్ సిగ్నల్ వద్ద గ్రీన్ పడడంతో డ్రైవర్ ముందుకు నడిపాడు. అదే సమయంలో వెనుక వైపు నుంచి వేగంగా దూసుకువచ్చిన కెఎ29సి–2138 నంబరు గల డిసిఎం లారీ అదుపు తప్పి బస్సును ఢీకొట్టింది. బస్సు వేగంగా లేకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పింది. ఒక్కసారిగా జరిగిన సంఘటనలో ప్రయాణీకులు హాహాకారాలు చేశారు. అది గమనించిన స్థానికులు ప్రయాణీకులను రక్షితంగా కిందకు దింపారు. గాయపడిన ప్రయాణికులను ఆస్పత్రికి తరలించారు. ప్రయాణికులు స్వల్పంగా గాయపడ్డారని ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న రాజేంద్రనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఎబిజెఎఫ్ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా మాదస్తు రాజేష్ నియామకం



జగిత్యాల అక్టోబర్ 07 (వృదయం ప్రతినిధి) అఖిల భారత జర్నలిస్టు ఫెడరేషన్ కార్యాలయంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అఖిల భారత జర్నలిస్టు ఫెడరేషన్ (ఎబిజెఎఫ్) రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మహ్మద్ అబ్దుల్ ముస్సావీర్ ఆదేశాల మేరకు (ఎబిజెఎఫ్) జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి గా మాదస్తు రాజేష్ ను నియమిస్తున్నట్లు జగిత్యాల జిల్లా అఖిల భారత జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఇంద్రాల హరీష్ తెలిపారు ఈ సందర్భంగా ఎబిజెఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించబడిన మాదస్తు రాజేష్ మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన కేంద్ర రాష్ట్ర కార్యవర్గాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ జగిత్యాల జిల్లాలో అఖిల భారత జర్నలిస్టు ఫెడరేషన్ యూనియన్ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని మాదస్తు రాజేష్ పేర్కొన్నారు

# జాతీయ గీతానికి 150 ఏళ్ళు



ధర్మపురి నవంబర్ 07(వృదయం విలేకరి):జాతీయ గీతం వందేమాతరం గేయానికి 150 ఏళ్ల పూర్తయిన సందర్భంగా శుక్రవారం పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాల్లో,నంది విగ్రహం వద్ద జాతీయవాది సం ఘం ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా సామూహిక వందే మాతరం గేయాపాలపన చేస్తూ మన జాతీయ జెండాకు సెల్యూట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలు,హిందూ సంఘా లు,వివిధ పార్టీల కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# 108 ఉద్యోగి కుటుంబానికి పెన్షన్ పత్రం అందజేసిన జీవీకే సంస్థ అధికారులు



నారాయణపేట నవంబర్ 07( వృదయం ప్రతినిధి) జీవీకే ఈఎంఆర్ఐ 108 సేవల్లో విధి నిర్వాహణలో ప్రమాదానికి గురై మరణించిన అభంగాపురం గ్రామానికి చెందిన శ్రీనివాస్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్‌గా విధులు నిర్వర్తిస్తూ శ్రీనివాస్ 2024 మే 5న రోడ్డు ప్రమాదానికి గురై, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 2024 మే 8న దురదృష్టవశాత్తు మరణించారు. మృతుడి కుటుంబానికి ఇప్పటికే జీవీకే కంపెనీ తరఫున 11 లక్షల పరిహారం అందచేశారు. 108 అంబులెన్స్ సర్వీస్ ల స్టేట్ హెడ్ బి. సుధాకర్, హెచ్ఆర్ హెడ్ కిరణ్ కిషోర్ ఆదేశాల మేరకు, హెచ్ఆర్ విభాగం తరఫున రవీందర్ హైదరాబాద్ ఈఎస్ఐ కార్యాలయాన్ని సంప్రదించి, మృతుడి భార్య, తల్లి, ఇద్దరు పిల్లలకు ప్రతినెల పెన్షన్ అందే విధంగా చర్యలు చేపట్టారు. చిక్కడపల్లి బ్రాంచ్ ఈఎస్ఐ కార్యాలయంలో బ్రాంచ్ మేనేజర్ బాల సూరి ఆధ్వర్యంలో, మృతుడి భార్య కురుమమ్మ, తల్లి బసమ్మ పిల్లల సమక్షంలో పెన్షన్ సర్టిఫికేట్‌ను శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ రవికుమార్ ప్రత్యేక చొరవ తీసుకొని, కుటుంబ సభ్యులకు పెన్షన్ ఇప్పించడంలో వారి పాత్ర ఎంతగానో ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యులకు పింఛన్ కోసం కృషి చేసిన స్టేట్ హెడ్ బి. సుధాకర్ కి, హెచ్ఆర్ హెడ్ కిరణ్ కిషోర్ కి, హెచ్ఆర్ రవీందర్ కి, ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ రవి కి, ఎగ్జిక్యూటివ్ రాఘవేందర్ కి కుటుంబ సభ్యులు 108 ఉద్యోగులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.




# బిజినెస్



## అదరగొట్టిన ఎల్ఐసీ




దేశంలోనే అతిపెద్ద జీవిత బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ఈ ప్రభుత్వ రంగ దిగ్గజం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో 10 శాతం వృద్ధితో రూ.10,053 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికం లోని రూ.7,620.86 కోట్ల లాభాలతో పోల్చితే ఏకంగా 32 శాతం వృద్ధి చోటు చేసుకోవడం విశేషం. గడిచిన సెప్టెంబర్ త్రైమాసికంలో ఎల్ఐసీ నికర ప్రీమియం ఆదాయం 5.5 శాతం పెరిగి రూ.1.26 లక్షల కోట్లకు చేరింది. ఎల్ఐసీ మొత్తం ఆస్తుల విలువ (ఎయుఎం) 3.31 శాతం పెరిగి రూ.57.23 లక్షల కోట్లకు చేరింది.గడిచిన సెప్టెంబర్ త్రైమాసికంలో సంస్థ తొలి ఏడాది ప్రీమియం ఏకంగా రూ.10,884 కోట్లకు పెరిగింది. ఇది గతేడాది ఇదే సమయంలో రూ.7,566 కోట్లుగా ఉంది. ఇదే సమయంలో రూ.60,179 కోట్లుగా ఉన్న రెన్యూవల్ ప్రీమియం.. గడిచిన క్యూ2లో రూ.65,320 కోట్లుగా నమోదయ్యింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ప్రథమార్థంలో 16 శాతం వృద్ధితో రూ.21,040 కోట్లుగా నమోదయ్యింది. మొత్తం ప్రీమియం ఆదాయం 5 శాతం పెరిగి రూ.2,45,680 కోట్లకు చేరింది. సంస్థ మొత్తం వ్యయాలు 12.74 శాతం నుంచి 11.28 శాతానికి తగ్గాయి.

## అనిల్ అంబానీకి ఈడీ పిలుపు..



14న మరోసారి విచారణ..!ఈ నెల 14న విచారణకు హాజరుకావాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రిలయన్స్ ఏడీఏ గ్రూప్ చీఫ్ అనిల్ అంబానీకి సమన్లు జారీ చేసింది.బ్యాంకు మోసం, మనీలాండరింగ్ కేసులో వచ్చేవారం విచారణకు రావాలని సమన్లు జారీ చేసినట్లుగా వార్తా సంస్థ పీఐటీ పేర్కొంది. అనిల్ అంబానీని ఆగస్టులో కేంద్ర దర్యాప్తు సంస్థ ప్రశ్నించిన విషయం తెలిసిందే. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో జరిగిన రుణ మోసంతో సంబంధం ఉన్న మనీలాండరింగ్ కేసులో నవంబర్ 14న విచారణకు హాజరుకావాలని అనిల్ అంబానీని కోరినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. అంబానీ గ్రూప్ కంపెనీలపై దర్యాప్తులో భాగంగా ఈ ఏజెన్సీ ఇటీవల రూ.7,500 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసింది. పలు సెక్షన్ల కింద సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ రంగంలోకి దిగి విచారణ జరుపుతున్నది. అనిల్ అంబానీ గ్రూప్‌లోని లిస్టెడ్ కంపెనీలు స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ జప్తు చేసిన ఆస్తుల్లో ఎక్కువ భాగం రిలయన్స్ కమ్యూనికేషన్స్‌కు చెందినవని తెలిపాయి.

## 100 బిలియన్ డాలర్ల క్లబ్‌లో చేరిన ఎస్‌బీఐ




ఇటీవలి సెప్టెంబర్ త్రైమాసికంలో ఊహించిన దానికంటే ఎక్కువ లాభాలు సాధించిన ప్రభుత్వ రంగ దిగ్గజం ఎస్‌బీఐ కొత్త మైలురాయిని చేరుకుంది. బ్యాంకు తొలిసారి 100 బిలియన్ డాలర్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ మార్కును దాటింది. మన కరెన్సీలో ఇది రూ. 8.86 లక్షల కోట్లకు సమానం. ఈ ఏడాది పండుగ సీజన్ సందర్భంగా రిటైల్ కొనుగోళ్లు పెరగడంతో మెరుగైన క్రెడిట్ వృద్ధి నమోదైంది.ఇదే సమయంలో సెప్టెంబర్ నాటికి రూ. 44.20 లక్షల కోట్ల అడ్వాన్సులు, రూ. 55.92 లక్షల కోట్ల డిపాజిట్లతో కలిపి రూ. 100 లక్షల కోట్ల వ్యాపార మార్కును ఎస్‌బీఐ చేరుకుంది. మార్కెట్ క్యాప్ పరంగా దేశీయంగా 2 2 8 బిలియన్ డాలర్ల(రూ. 20.21 లక్షల కోట్ల)తో అగ్రస్థానంలో ఉంది. ఆ తర్వాత హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 170 బిలియన్ డాలర్ల(రూ. 15 లక్షల కోట్ల)తో రెండో స్థానంలో ఉన్నాయి. ఇక, భారతీ ఎయిర్‌టెల్, టీసీఎస్, ఐసీఐసీఐ బ్యాంక్ 100 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ మార్కెట్ విలువను కలిగి ఉన్నాయి. ముఖ్యంగా మొదటి ఆరు అతిపెద్ద కంపెనీల్లో మూడు బ్యాంకులే ఉండటం గమనార్హం.

## ఏఐతో పనిచేసే ట్రావెల్ యాప్‌ను విడుదల చేసిన పేటీఎం

ప్రముఖ ఫిన్‌టెక్ కంపెనీ పేటీఎం కొత్తగా ఏఐ-ఆధారిత ట్రావెల్ బుకిన్ యాప్‌ను విడుదల చేసింది. 'పేటీఎం చెక్-ఇన్' పేరుతో తీసుకొచ్చిన ఈ యాప్ ద్వారా వినియోగదారులు విమానాలు, రైళ్లు, బస్సులు, మెట్రో టికెట్లను సులభంగా బుక్ చేసుకోవచ్చు. అంతేకాకుండా ఈ యాప్ ద్వారా ఎక్కడికైనా ప్రయాణించాలంటే డెస్టినేషన్ రికమెండేషన్లు ఇస్తుంది. అలాగే వ్యక్తిగత యాత్రలకు ప్రణాళికలు రూపొందించవచ్చు, బుకింగ్ మేనేజ్‌మెంట్ లాంటి సదుపాయాలు కూడా లభిస్తాయి.

ఏ ఐ ఆ ధారిత ట్రావెల్ ర ంగ ంలో 'పేటీఎం చెక్- ఇన్' కీలక మైలు




రాయిగా నిలుస్తుందని పేటీఎం ట్రావెల్ సీఈఓ వికాస్ జలాన్ చెప్పారు. ప్రజలు మరింత అత్యాధునికంగా, స్మార్ట్‌గా ప్రయాణాలకు సిద్ధమవొచ్చు. వ్యక్తిగతంగా, సులభంగా ప్రయాణాలు చేసేందుకు ఈ యాప్ సహకరిస్తుందని, ఈ యాప్‌ను గూగుల్ ప్లేస్టోర్‌తో పాటు ఐఓఎస్ యాప్ స్టోర్‌లోనూ అందుబాటులో ఉందని ఆయన వెల్లడించారు. ఈ యాప్‌లో కృత్రిమ మేధస్సు (ఏఐ) అసిస్టెంట్ ఉంటుంది. దీన్ని ఉపయోగించి వినియోగదారులు కన్వర్సేషనల్ ఇంటర్‌ఫేస్ ద్వారా ప్రయాణానికి సంబంధించి బ్రౌజ్ చేయడానికి, టికెట్లను బుక్ చేసుకోవచ్చు. ఈ ఏఐ అసిస్టెంట్ డెస్టినేషన్స్‌ను కూడా సిఫార్సు చేస్తుంది. పేటీఎం చెక్-ఇన్ ఏఐను ఉపయోగించి వినియోగదారుల గతంలో ఎంపిక చేసిన, ప్రయాణ ధోరణులకు అనుగుణంగా రిజల్ట్స్ అందిస్తుంది కంపెనీ పేర్కొంది.

## బంగారం పతనానికి బ్రేక్..

గత రెండు రోజులుగా స్థిరంగా తగ్గుతూ వచ్చిన బంగారం, వెండి ధరలకు ఇవాళ ఒక్కసారిగా బ్రేక్ పడింది. బులియన్ మార్కెట్ లో నేడు పసిడి, వెండి ధరలు అమాంతం పెరిగాయి.అంతర్జాతీయ పరిణామాలు, దేశీయ డిమాండ్ వంటి అంశాల నేపథ్యంలో నేడు లోహాల మార్కెట్‌లో పెరుగుదల ట్రెండ్ కనిపించింది. కొనుగోలుకు సిద్ధమవుతున్న వారికి ఈ పెరుగుదల కొంత నిరాశను కలిగించే అంశంగా చెప్పవచ్చు.ముఖ్యంగా, స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం ధరలు నేడు భారీగా పెరిగాయి. హైదరాబాద్ మార్కెట్‌లో 1 0 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర ఏకంగా రూ.430 పెరిగి, రూ.1,21,910 వద్ద స్థిరపడింది. శుభకార్యాలు, పెట్టుబడుల కోసం స్వచ్ఛమైన బంగారాన్ని కొనుగోలు చేసే వారికి ఇది చెప్పుకోదగిన పెరుగుదల. నిన్నటితో పోలిస్తే పెరిగిన ఈ ధరలు మార్కెట్‌లో మళ్లీ కొత్త జోష్‌ను నింపాయి.ఇక, ఆభరణాల తయారీలో ఎక్కువగా ఉపయోగించే 22 క్యారెట్ల బంగారం ధరలు కూడా అదే స్థాయిలో పుంజుకున్నాయి. 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర నేడు రూ.400 పెరగడంతో, మార్కెట్‌లో దీని తాజా ధర రూ.1,11,750గా నమోదైంది. సాధారణంగా, ఆభరణాలను కొనుగోలు చేయాలనుకునే వారికి ఈ ధరల పెరుగుదల నేరుగా ప్రభావం చూపుతుంది. గత రెండు రోజుల్లో తగ్గిన ధరలు మళ్లీ పెరగడంతో, మార్కెట్‌లో నిన్నటి ఉత్సాహం ఈ రోజు కనిపించలేదు. బంగారంతో పాటు, పారిశ్రామిక లోహంగా ప్రాచుర్యం పొందిన వెండి ధర కూడా నేడు దూసుకుపోయింది. కేజీ వెండి రేటు ఏకంగా రూ.1,000పెరిగి,ప్రస్తుతం మార్కెట్ లో రూ.1,64,000కు చేరుకుంది. మొత్తం మీద, గత రెండు రోజుల క్షీణత తరువాత నేడు పసిడి, వెండిధరల్లో ఈ విధ మైన పెరుగుదల నమోదు కావడం మార్కెట్‌లో ఆసక్తిని పెంచుతోంది. రాబోయే రోజుల్లో బంగారం, వెండి ధరలు మరింత పెరుగుతాయా, లేక మళ్లీ తగ్గుముఖం పడతాయా అనే అంశంపై మార్కెట్ వర్గాలు నిశితంగా పరిశీలిస్తున్నాయి.

## సూర్యకుమార్‌ను అవమానించిన టిమ్ డేవిడ్...

టీమిండియా వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య క్వీన్స్ ల్యాండ్ వేదికగా నాలుగో టెస్ట్ కొనసాగుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా పడుతూ లేస్తూ భారీ స్కోరే చేసింది. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు నష్టపోయిన టీమిండియా 167 పరుగులు చేసింది. అయితే, ఈ మ్యాచ్ లో టీమిండియా కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ కు ఘోర అవమానం ఎదురయింది. ఈ మ్యాచ్ లో 10 బంతుల్లోనే 20 పరుగులు చేసిన సూర్యకుమార్ యాదవ్ వికెట్ కోల్పోయాడు. ఈ మ్యాచ్ లో జేవియర్ బార్ట్లెట్ బౌలింగ్ లో టిమ్ డేవిడ్ కు క్యాచ్ ఇచ్చి ఔట్ అయ్యాడు సూర్య కుమార్ యాదవ్. సిక్సర్ వెళ్తుంది అనుకున్న బంతిని టిమ్ డేవిడ్ అద్భుతంగా అందుకున్నాడు. తన చేతి వేళ్లతోనే ఆ బంతిని అందుకుని.. ఆ తర్వాత దాన్ని నాకే ప్రయత్నం చేశాడు. ఐస్ క్రీమ్ నాకినట్లుగానే సైగలు చేశాడు టిమ్ డేవిడ్. ఇక దీనికి సంబంధించిన వీడియో క్రికెట్ ఆస్ట్రేలియా షేర్ చేసింది. ఇది చూసిన టీమ్ ఇండియా అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సూర్య కుమార్ యాదవ్ ను అవమానించేలా టిమ్ డేవిడ్ వ్యవహరించాడని మండిపడుతున్నారు. ఇలాంటి వాళ్లను ఐపీఎల్ ఆడించకూడదని చురకలు అంటిస్తున్నారు.



## క్రికెటర్లు సురేష్ రైనా, శిఖర్ ధావన్‌లకు ఈడీ భారీ షాక్

మరోసారి బెట్టింగ్ యాప్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) దూకుడు పెంచిన విషయం తెలిసిందే.సినీ, క్రీడ రంగానికి చెందిన పలువురికి ఈడీ నోటీసులు జారీ చేసి విచారించింది. ఈక్రమంలోనే తాజాగా క్రికెటర్లు సురేష్ రైనా, శిఖర్ ధావన్‌లకు ఈడీ భారీ షాకిచ్చింది. ఇద్దరికి చెందిన రూ.11.14 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసింది. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ సైట్ వన్ ఎక్స్‌బెట్ (1%ఇదీవ్%)కు సంబంధించిన కేసులో మనీలాండరింగ్ నిరోధక చట్టం (%ాామీA%) కింద ధావన్‌కు చెందిన రూ.4.5 కోట్ల విలువైన స్థిరాస్తిని, రూ.6.64 కోట్ల విలువైన రైనా మ్యూచువల్ ఫండ్స్‌ను జప్తు చేసేందుకు ఈడీ తాత్కాలిక ఉత్తర్వు జారీ చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ క్రమంలో కేంద్ర దర్యాప్తు సంస్థ.. ఇప్పటికే నమోదైన కేసుల ఆధారంగా రంగంలోకి విచారణ జరుపుతున్నది. ఇందులో భాగంగా పలువురు సినీ తారలు, మాజీ క్రికెటర్ల పాత్రపై ఈడీ దర్యాప్తు చేస్తున్నది. ఇప్పటికే పలువురు నటీనటులు, క్రికెటర్లకు నోటీసులు ఇచ్చి విచారణ జరిపింది. 1%ఇదీవ్%, దాని ప్రతినిధులను బెట్టింగ్‌ను ప్రోత్సహించేలా ఇద్దరు మాజీ క్రికెటర్లతో ఎండార్స్‌మెంట్ ఒప్పందాలు కుదుర్చుకున్నట్లుగా ఈడీ దర్యాప్తులో తేలింది. ఈ ఇద్దరితో పాటు ఇదే బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో గతంలో మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఉ త ప్ప, న టీన టులు సోనుసూద్, ఊర్వశి రౌతేలా, మిమి చక్రవర్తి, అంకుష్ హజ్రాతో పాటు పలువురిని ప్రశ్నించిన విషయం తెలిసిందే.



## సంచలన నిర్ణయం తీసుకున్న యూపీ..




కెప్టెన్ దీప్తిని వేలంలోకి వదిలేసిన ఫ్రాంచైజీఉమెన్స్ ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపీఎల్) ఫ్రాంచైజీ యూపీ వారియర్స్ సంచలన నిర్ణయం తీసుకుంది. ఆ జట్టు కెప్టెన్ దీప్తి శర్మను వేలంలోకి వదిలేసింది. ఈ నెల 27న డబ్ల్యూపీఎల్ వేలం జరగనుంది. ఈ నేపథ్యంలో ఆయా ఫ్రాంచైజీలు తమ రిటైన్, రిలీజ్ ప్లేయర్ల జాబితాను గురువారం ప్రకటించాయి. ఇటీవల భారత మహిళల క్రికెట్ జట్టు ఉమెన్స్ వరల్డ్ కప్ గెలవడంలో దీప్తిది కీలక పాత్ర. ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా నిలిచిన దీప్తిని యూపీ రిలీజ్ చేయడం ఆశ్చర్యం కలిగిస్తోంది. మరోవైపు, ఢిల్లీ క్యాపిటల్స్ కూడా తమ కెప్టెన్ మెగ్ లానింగ్‌ను రిలీజ్ చేసింది. ముంబై ఇండియన్స్ తమ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌కు కాకుండా నాట్ స్కివర్ బ్రంట్‌కు మొదటి చాయిస్ ఇవ్వడం గమనార్హం. హర్మన్ కంటే స్కివర్‌కు రూ. కోటి ఎక్కువగా ఇవ్వనుంది. హర్లీన్ డియోల్(గుజరాత్ జెయింట్స్), రేణుక సింగ్(ఆర్సీబీ), ఎక్లెస్టోన్ (యూపీ, వొల్వార్ట్ (గుజరాత్ జెయింట్స్), సోఫీ డివైన్(ఆర్సీబీ) వంటి స్టార్లతోపాటు తెలుగమ్మాయిలు శ్రీచరణి, అరుంధతి రెడ్డి కూడా వేలంలో అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఫ్రాంచైజీలు గరిష్ఠంగా ఐదుగురిని రిటైన్ చేసుకునే వీలు ఉంటుంది. ఢిల్లీ, ముంబై జట్లు ఐదుగురిని అంటిపెట్టుకున్నాయి. ఆర్సీబీ నలుగురిని, గుజరాత్ ఇద్దరిని రిటైన్ చేసుకున్నాయి. ఇక, యూపీ కేవలం శ్వేతా సెహ్రావత్‌ను మాత్రమే రిటైన్ చేసుకుంది. దీంతో ఆ జట్టు అత్యధిక పర్సు వాల్యూ రూ.14.5 కోట్లతో వేలంలోకి రానుంది.

## కుప్పకూలిన ఆసీస్...



టీమిండియా మరో విక్టరీటీమిండియా వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య జరిగిన నాలుగో టీ20 మ్యాచ్ లో సూర్య కుమార్ యాదవ్ సేన అద్భుత విజయం సాధించింది. క్వీన్స్ ల్యాండ్ వేదికగా జరిగిన ఈ నాలుగో టీ20 మ్యాచ్ లో ఏకంగా 48 పరుగుల తేడాతో భారత్ విక్టరీ కొట్టింది. దీంతో 2-1 తేడాతో సిరీస్‌లో లీడింగ్ లోకి వచ్చింది టీమిండియా. ఈ రెండు జట్ల మధ్య మరో టీ20 జరగాల్సి ఉంది. ఇక ఇవాళ్టి మ్యాచ్ వివరాలు పరిశీలిస్తే, మొదటి బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు నష్టపోయి 167 పరుగుల భారీ లక్ష్యాన్ని ఆస్ట్రేలియా ముందు ఉంచింది. గిల్, అక్షర్ పటేల్ అద్భుతంగా రాణించడంతో టీమిండియా ఈ స్కోరు సాధించింది. ఇక ఈ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఆస్ట్రేలియా టాప్, మిడిల్ ఆర్డర్ అత్యంత దారుణంగా విఫలమైంది. దీంతో 18.2 ఓవర్లలో 119 పరుగులకు కుప్పకూలింది ఆస్ట్రేలియా. ఈ తరుణంలో 48 పరుగుల తేడాతో టీమిండియా గ్రాండ్ విక్టరీ సాధించింది. ఈ మ్యాచ్ లో వాషింగ్టన్ సుందర్ 3 వికెట్లు పడగొట్టగా, అక్షర్ పటేల్ 2, దూబే 2 వికెట్లు తీశారు. వరుణ్, బుమ్రా, అర్షదీప్ తలో వికెట్ పడగొట్టి,కంగారులను కంగారు పెట్టించారు.

# చక్కని ఆరోగ్యం



## చలికాలంలో వాకింగ్‌కి వెళ్లేముందు..


ఈ విషయాలు గుర్తుంచుకోండి..

లో ఇవి కొన్ని సవాళ్లను
యాలు అయ్యే ప్రమాదం
రితీయవచ్చు. శరీరాన్ని
డం అత్యంత సరళమైన,
్యయామం అనేక ఆరోగ్య
ామం చేయడం వల్ల
ుంది. గుండె బలోపేతం
తుంది. ఇది బరువును
, కొలెస్ట్రాల్ స్థాయిలను
డక వల్ల మనస్సు రిఫ్రెష్
ుపుకోవచ్చు.చలికాలపు
వెళ్లడం కొన్ని సవాళ్లను
ఉష్ణోగ్రత కూడా తగ్గి..
్యాయామం చేసేటప్పుడు
ా చల్లని గాలి, పెరిగిన
తలెత్తే అవకాశం ఉంది.
రికి ఇది మరింత ప్రమా
ఆరోగ్యంగా వ్యాయామం
ఖ్యమైన సూచనలు అంది
ుగు లేదా నడకకు వెళ్లే
్యలా వార్మప్ చేయాలి.
కు వెళ్లే ముందు తేలికైన,
ధరించండి. మీ
ను కప్పుకోవడం
్చండి: వాతావరణం
రుస్తుంటే.. ప్రమాదా
తర్వాత కొంచెం
వ్యాయామం: జలుబు,
్బంది ఉన్నవారు. ఇంటి
ది. తీవ్ర సమస్యలు ఉంటే
యటకు వెళ్లండి. మాస్క్
ుండా పరుగెత్తేటప్పుడు
ానికి మాస్క్
పరుగెత్తిన
్వద్దు. మీ
రణ ఉష్ణో
తర్వాతే బట్టలు

## డైట్‌లో ఇవి ఉంటే..

## ఆరోగ్యంపై నో వర్రీ

ఏబీసీ జ్యూస్.. దీన్ని ఆపిల్, బీట్‌రూట్, క్యారెట్‌లతో కలిపి తయారు చేస్తారు. ఈ జ్యూస్ ఎంతో టేస్టీగా ఉంటుంది. ఇది రోజు తాగడం వల్ల శరీరానికి అనేక పోషకాలు లభిస్తాయి. అందుకే ఏబీసీ జ్యూస్‌ను మీ డైట్‌లో చేర్చుకోమంటున్నారు ఆరోగ్య నిపుణులు. మరి ఈ జ్యూస్ రోజూ తాగితే ఎలాంటి లాభాలు ఉంటాయి. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: ఏబీసీ జ్యూస్ ఆపిల్, బీట్‌రూట్‌ల నుంచి విటమిన్ సి, క్యారెట్ల నుంచి బీటా–కెరోటిన్‌తో రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది, ఇన్ఫెక్షన్లు, అనారోగ్యాలతో పోరాడటానికి సహాయపడుతుంది. అందుకే ఏబీసీ జ్యూస్‌ను వెంటనే మీ డైట్‌లో చేర్చుకోవడం మంచిది.జీర్ణ ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది: ఏబీసీ జ్యూస్‌ను మీ ఆహారంలో చేర్చుకుంటే అందులో ఉన్న అధిక ఫైబర్ కంటెంట్ ఆరోగ్యకరమైన జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. ఆపిల్, బీట్‌రూట్‌లు, క్యారెట్‌లలో పోషక విలువలు కారణంగా ప్రేగు కదలికలకు మెరుగుప రుస్తుంది. ఆరోగ్యకరమైన చర్మాన్ని ప్రోత్సహిస్తుంది: ఏబీసీ జ్యూస్‌లో పుష్కలంగా లభించే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు ఎ, సి లు వృద్ధాప్య సంకేతాలను తగ్గించడం, కాంతిని మెరుగుపరచడం, ముడతలు, మొటిమల నుంచి రక్షించి చర్మాన్ని మెరిసేలా చేయడంలో సహాయపడుతుంది. శరీరాన్ని డిటాక్సిఫై చేస్తుంది: ఏబీసీ జ్యూస్‌ను మీ రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల కాలేయ పనితీరు మేరుపరుస్తుంది, బీట్‌రూట్, క్యారెట్‌లు కాలేయ ప్రక్రియలను ప ర చ ప్రేరేపిస్తాయి ఆపిల్ జీర్ణవ్యవస్థను శుభ్రం దంలో సహాయపడతాయి. దీంతో శరీరం డిటాక్సిఫై అవుతుంది, బరువును తగ్గిస్తుంది: కేలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉన్న ఏబీసీ జ్యూస్‌ను మీ డైట్‌లో యాడ్ చేసుకోవడం వల్ల మిమ్మల్ని ఎక్కువసేపు కడుపు నిండినట్లు చేస్తుంది. ఎక్కువ కేలరీల తీసుకోవడం తగ్గించడం, జీవక్రియను పెంచడం ద్వారా బరువు తగ్గడంలో సహాయ పడుతుంది.



## ఇది ఆకు కూర కాదు.. ఔషధ నిధి!

బతువా.. ఇది ఆకు కూర కాదు.. ఔషధ కర్మాగారం.. ఏడాదిలో మూడు నెలలు మాత్రమే లభిస్తుంది. ఆయుర్వేదంలో దీని అద్భుతమైన ప్రయోజనాలు వివరించారు. శీతాకాలంలో మాత్రమే లభించే ఈ బతువా పోషకాలకు నిలయం. ఈ కూరలో అనేక విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి వివిధ రకాల వ్యాధుల చికిత్సకు కూడా సహాయపడతాయి. క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కొన్ని రకాల వ్యాధులు వచ్చే ప్రమాదం కూడా తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. శీతాకాలం ప్రారంభంతో అనేక రకాల కూరగాయలు మార్కెట్లో అందుబాటులోకి వస్తాయి. అయితే, శీతాకాలంలో లభించే బతువా అనే ఆకు కూర పోషకాల నిధి. ఇందులో వివిధ రకాల వ్యాధులను నయం చేసే పోషకాలు ఉంటాయి. ఆయుర్వేదం తెలిసిన వారి నుండి మన అమ్మమ్మల వరకు అందరూ దీనిని తినమని చెబుతుంటారు. బతువా ఆకుకూరలు పోషకాల నిధి. ఇందులో వివిధ రకాల విటమిన్, ఖనిజాలు ఉన్నాయి. ఇది వివిధ రకాల వ్యాధుల చికిత్సకు కూడా సహాయపడుతుంది. క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. బతువా ఆకుకూరల్లో తగినంత మొత్తంలో ఇనుము, కాల్షియం, మెగ్నీషియం, భాస్వరం, ఫైబర్, ప్రోటీన్, పొటాషియం, సోడియం, మాంగనీస్ ఉన్నాయి. అంతేకాకుండా, ఇందులో విటమిన్లు ఎ, సి, కె, బి2, బి3, బి5 కూడా ఉన్నాయి. బతువాను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థను నిర్వహించడానికి తగినంత ఫైబర్ లభిస్తుంది. దీనిలోని కాల్షియం, మెగ్నీషియం ఎముకలు, కీళ్ల నొప్పుల నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. దీని వినియోగం బరువు తగ్గడానికి కూడా సహాయప లభించే పోషకాలు, అమైనో ఆమ్లాలు రోగనిరోధక శక్తిని మ ధుమేహ రోగులకు కూడ బతువా

## జీలకర్ర లేదా వాము

## బరువు తగ్గేందుకు ఏది పవర్‌ఫుల్..

బరువు తగ్గడం నుంచి చక్కెర నియంత్రణ వరకు వివిధ ఆరోగ్య సమస్యలకు సంబంధించిన అనేక వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వీటిలో జీలకర్ర నీరు, వాము నీరు ఉన్నాయి. ఈ రెండు ఆయుర్వేద నివారణలలో బరువు తగ్గడానికి ఏది ఉత్తమమైనది? ఆరోగ్య సమస్యలకు ప్రభావవంతమైన, సులభమైన నివారణల వీడియోలను ప్రజలు నిరంతరం చూస్తుంటారు. ఇంకా వాటిని ప్రయత్నిస్తారు కూడా.. అయితే.. బరువు తగ్గించే పానీయాలలో వందలాది ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. వీటిలో జీలకర్ర నీరు, వాము నీరు ఉన్నాయి. రెండింటినీ భారతీయ వంటశాలలలో సుగంధ ద్రవ్యాలుగా ఉపయోగిస్తారు. కానీ ఆయుర్వేదం వాటిని శరీరానికి చాలా ప్రయోజనకరంగా వర్ణిస్తుంది. పురాతన కాలం నుంచి, ప్రజలు జీలకర్ర, వామును వివిధ మార్గాల్లో తమ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండటానికి ప్రయత్నించారు. రెండు సుగంధ ద్రవ్యాలు యాంటీ బాక్టీరియల్, యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటాయి. అందుకే వాటి ప్రత్యేక ప్రయోజనాలను ఆయుర్వేదంలో ప్రస్తావించారు. ఇవి రెండూ బరువు తగ్గడానికి కూడా సహాయపడతాయి.. అందుకే బరువు తగ్గడానికి కూడా ప్రజలు వీటిని ఉపయోగిస్తారు. సోషల్ మీడియా యుగంలో, ఈ పానీయాల వీడియోలు తరచుగా వైరల్ అవ్వడంతో పాటు.. ట్రెండింగ్‌లో ఉంటాయి. ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే, జీలకర్ర, వాము.. ఈ రెండు నీటిలో ఏది బరువు తగ్గడానికి ఎక్కువ ప్రభావవంతంగా ఉంటుంది ఈ కథనంలో నిపుణుల సలహా ఆధారంగా, జీలకర్ర, వాము నీటిలో ఏది బరువు తగ్గడానికి ఎక్కువ ప్రభావవంతంగా ఉంటుందో తెలుసుకుందాం. జీలకర్ర.. జీలకర్ర గింజలు అనేక పోషకాలతో నిండి ఉంటాయి. వాటిలో ప్రోటీన్, మంచి కొవ్వులు, కార్బోహైడ్రేట్లు, ఫైబర్, కాల్షియం, ఐరన్, పొటాషియం, విటమిన్లు ఎ, సి, ఇ ఉంటాయి. అందువల్ల, అవి కడుపుకు మాత్రమే కాకుండా రోగనిరోధక వ్యవస్థకు కూడా ఒక వరంలాగా పరిగణించబడతాయి. వాములో ప్రోటీన్, ఫైబర్, మంచి కొవ్వు, కార్బోహైడ్రేట్లు, కాల్షియం, ఇనుము, భాస్వరం, జింక్, పొటాషియం, విటమిన్ బి ు. హోలిస్టిక్ డైటీషియన్, ఇంటిగ్రేటివ్ థెరప్యూటిక్ న్యూట్రిషనిస్ట్ డాక్టర్ గీతికా చోప్రా మాట్లాడుతూ.. జీలకర్ర, వాము రెండూ ్తమమైనవని తెలిపారు.. ఎందుకంటే అవి జీవక్రియను పెంచుతాయి. బరువు తగ్గడానికి వాము ఉత్తమమైనదని నిపుణులు చేశారు. ఎందుకంటే ఇది ఆకలి, కోరికలను నియంత్రించడంలో ప్రభావవంతంగా ఉంటుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, టిని శాస్త్రీయంగా బలంగా భావిస్తారు. వాములో థైమోల్ ఉంటుంది. ఇది జీర్ణక్రియను లోతుగా సక్రియం చేస్తుంది.దీని వలన పెరుగుదల అకస్మాత్తుగా ఆగిపోతుంది. ఇది సహజంగా చక్కెర కోరికలు, భావోద్వేగపరంగా తినడం, తరచుగా ఆకలి మరోవైపు, జీలకర్ర నీరు కడుపులోని ఆమ్లాన్ని నియంత్రిస్తుంది. కాబట్టి స్, ఆమ్లత్వానికి బాగా పనిచేస్తుంది. అయితే, కోరిక నియంత్రణపై దాని మధ్యస్థంగా ఉంటుంది.. పోషకాహార నియంత్రణకు, వాము ఉత్తమమై ది. మీరు మీ బరువు తగ్గించే దినచర్యలో వాము నీటిని చేర్చుకోవాలను కుంటే, కొన్ని విషయాలను గుర్తుంచుకోండి. నిపుణులు ఒక టీస్పూన్ సెలెరీని రాత్రంతా నీటిలో నానబెట్టి, ఉదయం కొద్దిగా వేడి చేసిన ్వత త్రాగాలని సిఫార్సు చేస్తున్నారు. మీరు కావాలనుకుంటే వడకట్టవచ్చు. అయితే, దీనిని నేరుగా తాగడం కూడా నకరంగా ఉంటుంది.. ఎందుకంటే ఇది శరీరానికి







పండగ పూట ప్రతి ఇంట్లోనూ కొబ్బరి కాయ తప్పక కొడతారు. ఆ తరువాత పచ్చి కొబ్బరితో వివిధ రకాల వంటకాలు తయారు చేసి వినియోగిస్తుంటారు. కొందరు కొబ్బరి పచ్చడి, కొబ్బరి లడ్డూలు, కొబ్బరి పాలతో రైస్ తయారు చేస్తుంటారు. కొబ్బరి నీరు కూడా ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా పనిచేస్తుందని మనందరికీ తెలిసిందే. కొబ్బరి నీరు అనేక వ్యాధులకు దివ్యౌషధం అయినట్లే, పచ్చి కొబ్బరి కూడా ఆరోగ్యానికి అమృతం లాంటిది. కేవలం రుచిలోనే కాదు..ఇది అనేక విధాలుగా ఆరోగ్యానికి ప్రయోజనాలు అందిస్తుంది.

**పోషకాల గని:** పచ్చి కొబ్బరిలో పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. విటమిన్ ఏ, విటమిన్ బి, విటమిన్ సి, థయామిన్, రైబో ఫ్లైవిన్, నియాసిన్, కాల్షియం, కార్బోహైడ్రేట్స్, ఐరన్ సమృద్ధిగా ఉంటాయి. పచ్చి కొబ్బరి శరీరానికి శక్తిని అందిస్తుంది. దీనిలోని పోషకాలు అవయవాలు చురగ్గా పనిచేయడానికి దోహదం చేస్తాయి. పచ్చి కొబ్బరిలో డైటరీ ఫైబర్ ఉంటుంది. ఇది మన జీర్ణక్రియకు సహాయపడుతుంది. పోషకాల గని: పచ్చి కొబ్బరి మన శరీరంలో నీటి శాతం కోల్పోకుండా చేస్తుంది. తరచుగా కొబ్బరిని ఆహారంలో తీసుకునే వారికి మలబద్ధకం, థైరాయిడ్ సమస్యలు దూరంగా ఉంటాయి. ఇందులో ఉండే కొవ్వు, కార్బొహైడ్రేట్లు, ప్రోటీన్లు శరీరానికి అనేక విధాలుగా మేలు చేస్తాయి. పచ్చి కొబ్బరిలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది.

**ఎముకలకు బలాన్నిస్తుంది:** ఎముకల బలానికి కాల్షియం చాలా అవసరం. పచ్చి కొబ్బరిలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకలు, కండరాలను బలపరుస్తుంది. గర్భిణులు తమ బిడ్డ ఎముకల అభివృద్ధికి తోడ్పడటానికి పచ్చి కొబ్బరి తినడం కూడా మంచిది.

## పచ్చికొబ్బరి తింటే ఇన్ని లాభాలా?

**సహజ శక్తి వనరు:** పచ్చి కొబ్బరి శరీరానికి సహజమైన శక్తిని పెంచుతుంది. మీరు నిరంతరం అలసిపోయినట్లు లేదా బలహీనతతో ఇబ్బంది పడుతుంటే.. పచ్చి కొబ్బరి మీకు దివ్యౌషధంగా పనిచేస్తుంది. పచ్చి కొబ్బరి శక్తిని అందించడంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే మీడియం–చైన్ ట్రైగ్లిజరైడ్‌లు శరీరం సులభంగా జీర్ణమవుతాయి.

**ఊబకాయం:** స్థూలకాయంతో బాధపడేవారికి పచ్చి కొబ్బరి ప్రయోజనకరంగా ఉంటుంది. పచ్చి కొబ్బరి తినడం ఆకలిని నియంత్రించడంలో, బరువు తగ్గడాన్ని ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. పచ్చి కొబ్బరిలో ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇవి బరువు తగ్గడానికి ప్రయోజనకరంగా ఉండవచ్చు.



## బలాన్నిచ్చే ఇంటి చిట్కాలు

### మహిళలు తప్పక తినాల్సిన ఆహారాలు..

ఆరోగ్యంగా ఉండాలనుకుంటే సరిపోదు. అందుకు సరైన పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలంటారు నిపుణులు. మనం తినే రోజువారీ ఆహారాల ద్వారా అవి లభిస్తాయి. కానీ సమయానికి తినకపోవడం, సరి వడమో సమస్యలకు దారితీస్తుంది. ముఖ్యంగా గృహిణులు కుటుంబం మొత్తానికి ఆహారం వండి వడ్డిస్తు మాత్రం సమయానికి తినరు. అందరి ఆరోగ్యం గురించి ఆలోచించే వీరు, చాలా వరకు తమ ఆరోగ్యం గు దీంతో అలసట, అనారోగ్యాలు వచ్చే అవకాశం ఉంటుంది. అలా జరగకూడదంటే మహిళలు తప్పక టున్నారు ఆయుర్వేదిక్ నిపుణులు. మఖానాను ఆహారంగా తీసుకోవడంవల్ల కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం సమృద్ధిగా లభిస్తాయి. జాయింట్లు బలపడతాయి. ఆర్థరైటిస్ నొప్పి తగ్గుతుంది ముఖ్యంగా మహిళల్లో హార్మోనల్ బ్యాలెన్స్‌కు సహాయపడతాయి. కాబట్టి రోజూ 20–30 గ్రాములు రోస్ట్ చేసి లేదా మిల్క్‌లో వేసుకొని తినాలి. ఆవాలా గింజ ఒమేగా–3 ఫ్యాటీ యాసిడ్స్, లిగ్నాన్స్ అధికం. కాబట్టి వీటిని తింటే శరీరంలో కొలెస్ట్రాల్ లెవెల్ తగ్గుతుంది. గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. మెనోపా లక్షణాలు (హాట్ ఫ్లాషెస్, మూడ్ స్వింగ్స్) తగ్గుతాయి. ఆయుర్వేదం ప్రకారం 'వాత శమనం' చేసి జీర్ణక్రియ మెరుగుపరుస్తుంది. కాబట్టి ఒక టీ స్పూన్‌లో నిం ఆవాల పొడిని స్మూతీ, దోసె, రొట్టె వంటి వాటితో కలిపి తినాలి. మునగలో విటమిన్ సి, ఐరన్, కాల్షియం, యాంటీ ఆక్సిడెంట్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇ అనీమియా (రక్తహీనత) తగ్గించడంలో సహాయపడతాయి. రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. ఆయుర్వేదం ప్రకారం.. మునగ తినేవారిలో యవ్వనఛాయ ఎక్కువకాలం ఉంటాయి. వృద్ధాప్యం త్వరగా రాదు. సూప్, కూర, లేదా పొడి (మోరింగా పౌడర్) రూపంలో మునగను ఆహారంగా తీసుకోవచ్చు ఖర్జూరాల్లో ఐరన్, పొటాషియం, ఫైబర్ అధికంగా ఉంటుంది. తక్షణ శక్తిని ఇస్తుంది. వీటిని తింటే హిమోగ్లోబిన్ స్థాయి పెరుగుతుంది. కాబట్టి మహిళలు తప్పక తినాలంటున్నారు నిపుణులు. జీర్ణక్రియ మెరుగుపర్చడంలో, మలబద్ధకాన్ని పోగొట్టడంలో ఖర్జూరాలు అద్భుతంగా పనిచేస్తాయి. డైలీ 3 నుంచి 5 ఖర్జూరాలు తినవచ్చు.



# సినిమా

## గౌరీ కిషన్ ఎమోషనల్ పోస్ట్



సాధారణంగా కొందరు హీరోయిన్లను పలు ప్రశ్నలు అడుగుతూ ఇబ్బంది పెడుతుంటారు. ఇక ఇలాంటి సంఘటనలు ఇండస్ట్రీలో ఎన్నో సంఘటనలు చోటుచేసుకున్నాయి.హీరోయిన్లు సైతం తమకు అసౌకర్యంగా ఉన్న ప్రశ్నలు అడిగితే.. కొందరు మీడియాపై ఫైర్ అయ్యారు. అలాగే ఈ వివాదాలు కాస్త కేసుల వరకు కూడా వెళ్లాయి. ఇక ఇప్పుడు ఓ యంగ్ హీరోయిన్‌కు ఇలాంటి పరిస్థితే ఎదురైంది. చైల్డ్ ఆర్టిస్ట్‌గా ఇండిస్ట్రీకి ఎంట్రీ ఇచ్చి ఎంతో పాపులారిటీ తెచ్చుకుని హీరోయిన్‌గా మారింది గౌరీ జి కిషన్. త్వరలో 'అదర్స్' చిత్రంతో రాబోతున్న ఈ భామ ఓ ప్రెస్‌మీట్‌లో పాల్గొనగా.. ఘోర అవమానం జరిగింది. ఇందులో ఓ రిపోర్టర్ మీ బరువు ఎంత? ఎంత పెరిగావ్ అని బాడీ షేమింగ్ చేశాడు. ఇక ఈ విషయంపై ఆమె గట్టిగానే సమాధానం చెప్పింది. తాజాగా, ఈ విషయంపై గౌరీ సోషల్ మీడియా ద్వారా ఎమోషనల్ పోస్ట్ పెట్టింది. "జరిగిన దానికి పూర్తిగా దిగ్భ్రాంతి చెందాను. నటి బరువు గురించి తాను అడిగిన ప్రశ్న కరెక్టే అని ఒక పురుష జర్నలిస్ట్ పట్టుబట్టారు. ఇదేమీ కొత్త కాదు. బెదిరింపులు కొత్త కాదు, లైంగిక వేధింపుల ప్రశ్నలు కొత్త కాదు. రెండు రోజుల క్రితం, మరొక ప్రెస్ మీట్‌లో, ఒక పురుష రిపోర్టర్ కోయంబత్తూర్ కమిషనర్‌ను అత్యాచార బాధితురాలు "పూర్తిగా నగంగా ఉందా లేదా అర్థ నగంగా ఉందా" అని అడిగాడు. ఇది జర్నలిజం కాదు. ఇవి వేధింపులతో సమానం. నా బరువు గురించి తెలుసుకోవడం మీకు ఎందుకు ముఖ్యం, అది సినిమాకి ఏమైనా సంబంధం ఉందా? ఇలాంటి ప్రశ్నలకు నేను సమాధానం చెప్పలేను? ఇది సరైన జర్నలిజం కాదు. ప్రతి స్త్రీకి ప్రత్యేక శరీర రకం ఉంటుంది. నాది భిన్నంగా ఉంది. నేను హార్మోన్ల సమస్యలతో పాటు అనారోగ్య సమస్యతో బాధపడుతున్నా. బహిరంగ ప్రదేశాలలో నాకు అసౌకర్యంగా అనిపించే దాని గురించి మాట్లాడటం నాకు అంత అవసరం లేదు. ఇక్కడ ఒక్క మహిళా జర్నలిస్ట్ కూడా లేరు.. నన్ను టార్గెట్ చేసి ఇలాంటి ప్రశ్నలతో చాలా ఇబ్బంది పెట్టారు చాలా బాధగా ఉంది" అని రాసుకొచ్చింది.

## నేను ఆ హీరోకు అస్సలు నచ్చలేదు



యంగ్ హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే 'మిస్టర్ బచ్చన్' చిత్రంతో వచ్చి భారీ పాపులారిటీ దక్కించుకుంది. కానీ హిట్ అందుకోలేకపోయింది. అమ్మడు అందానికి మార్కులు పడినప్పటికీ.. నటనకు మాత్రం ఒక్క హిట్ కూడా రాలేదు. భాగ్యశ్రీ బోర్సే నటించిన సినిమాలన్ని అంతంత మాత్రంగానే మెప్పించాయి. అయినా.. ఈ భామకు.. వరుస అవకాశాలు క్యూ కడుతున్నాయి. ప్రజెంట్ మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్ సరసన 'కాంత' మూవీలో నటిస్తోంది. పీరియాడిక్ బ్యాక్ డ్రాప్‌లో రాబోతుండగా.. రానా, సముద్రఖని కీలక పాత్రలో కనిపించబోతున్నారు. షఉటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా నుంచి ట్రైలర్ విడుదలై ప్రేక్షకులను ఉర్రూతలూకిస్తోంది. ఇక ఈ కార్యక్రమంలో పాల్గొన్న భాగ్యశ్రీ షాకింగ్ కామెంట్స్ చేసింది. "నేను ముందుగా చెన్నైకి వెళ్లాను. నా లుక్ టెస్ట్ అక్కడే జరిగింది. అక్కడున్న రానా గారు నా లుక్ టెస్ట్ చూసి హీరోయిన్‌గా నచ్చలేదని అన్నారు. అమ్మాయి చాలా బాగుంది.. చూడటానికి తప్ప యాక్టింగ్ తెలియదు అన్నాడు. మొదట ఈ సినిమాకు నన్ను తీసుకోలేవు. కానీ సెల్వ చాలా నమ్మకంగా ఉన్నారు. నేను డైలాగ్స్, సీన్స్ చేశాక అంతా సంతోషపడ్డారు. నేను కుమారిగా నటించగలనని నమ్మారు. ఈ అవకాశం ఇచ్చిన రానాకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నేను విన్న మొదటి కథ కాంత. ఈ ప్రాజెక్ట్ నాకు చాలా చాలా స్పెషల్. మీ సపోర్ట్ చూస్తుంటే చాలా సంతోషంగా ఉంది" అని చెప్పుకొచ్చింది. దీంతో షాక్ అయిపోయిన రానా ప్రతి సారి నేను ఊరికే ఎందుకు విలన్ అయిపోతానో నాకు అర్థం కాదని ఫన్నీగా అనడంతో జనాలంతా నవ్వుతారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## 'ఫంకీ' రిలీజ్ డేట్ ఫిక్స్

విశ్వక్ సేన్, కయాదు లోహర్ జంటగా కె.వి.అనుదీప్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'ఫంకీ'. ఈ సినిమాను వచ్చే ఏడాది ఏప్రిల్ 3న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. టీజర్‌తో వినోదాల విందుకి హామీ ఇచ్చిన ఈ సినిమాపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. అందరూ అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న వినోదభరిత చిత్రాలలో ఒకటిగా ఈ సినిమా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ సినిమా కోసం స్వచ్ఛమైన వినోదాన్ని అందిస్తూ, ప్రేక్షకులను నవ్వులతో ముంచెత్తే అద్భుతమైన బృందం ఒకచోట చేరింది. దర్శకుడు కె.వి.అనుదీప్ తన శైలి కామెడీ విందుతో తిరిగి వచ్చారు. ఈసారి రెట్టింపు నవ్వులతో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించడానికి సిద్ధమవుతున్నారు. అలాగే విశ్వక్ సేన్ సినీ దర్శకుడి పాత్రను పోషిస్తుండటం విశేషం. కొత్త లుక్, కొత్త యాటిట్యూడ్‌తో ప్రేక్షకులను సరి



కొత్తగా అలరించనున్నారు. నాయిక కయాదు లోహర్ టీజర్‌లో తన అందంతో కట్టిపడేశారు. తెరపై విశ్వక్-కయాదు జోడి కొత్తగా, అందంగా కనిపిస్తూ.. యువత మనసు దోచుకుంటోంది. భీమ్స్ సిసిరోలియో సంగీతం ఈ చిత్రానికి అదనపు ఆకర్షణగా నిలవనుంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు.

## గురుశిష్యుల అహంకార యుద్ధం

దుల్కర్ సల్మాన్ నటిస్తున్న పీరియాడికల్ డ్రామా చిత్రం 'కాంత'. ఈ నెల 14న విడుదల కానుంది. తాజాగా హీరో ప్రభాస్ లాంచ్ చేసిన ట్రైలర్ ఇంటెన్స్ ఎమోషనల్ సినిమాటిక్ ఎక్‌పీరన్స్‌తో అందర్నీ అలరిస్తోంది. ఒక రైజింగ్ స్టార్, తనకి దారి చూపిన గురువు మధ్య ఉన్న ఎమిషన్‌ని ట్రైలర్ ఆసక్తికరంగా ప్రజెంట్ చేసింది. ఈ ఇద్దరి డ్రీంప్రాజెక్ట్ 'శాంత' దగ్గరకి వచ్చేసరికి ఇగో వార్‌గా మారుతుంది. స్నేహం, ఆశయాల మధ్య నడిచే ఈ సంఘర్షణ 'కాంత' కథపై మరింత ఆసక్తిని పెంచింది. దర్శకుడు సెల్వ మణి సెల్వ రాజ్ ఈ కథను ఎమోషన్స్ హార్ట్ టచ్చింగ్ డ్రామాటిక్ సన్నివేశాలతో అద్భుతంగా ప్రజెంట్ చేశారు. ప్రతి ఫ్రేమ్‌లోనూ క్రియేటివ్ విజన్ కనిపించింది. దుల్కర్ సల్మాన్ తన అద్భుతమైన నటనతో వెర్సటిలిటీని నిరూపించాడు. గుర్తింపు కోసం ఆత్రుతగా ఉన్న కొత్త నటుడి నుంచి, స్టార్‌డమ్‌కు చేరిన తర్వాత ఈగోని ప్రదర్శించే స్టార్‌గా అతని ట్రాన్స్‌ఫర్మేషన్ ఆసక్తికరంగా ఉంది. సముద్రఖని సహజమైన నటనతో గురువు పాత్రలో ఆకట్టుకున్నారు. భాగ్యశ్రీ బోర్స్ కథకు ప్రాణం పోసే పాత్రలో కనిపించారు. రానా దగ్గుబాటి పోలీస్ ఆఫీసర్‌గా ఎంట్రీ ఇవ్వడం కథలో కొత్త టెన్షన్, బలాన్ని తెచ్చింది. దుల్కర్ సల్మాన్ 'వేఫేర్ ఫిల్మ్స ప్రైవేట్ లిమిటెడ్', రానా దగ్గుబాటి 'స్పిరిట్ మీడియా' సంయుక్తంగా నిర్మిస్తున్నారు.



## బ్రహ్మచారి భర్త కావాలనుకుంటే?

వైఫ్ వర్సెస్ వారియర్, వైఫ్ వర్సెస్ పీస్ మ్యాన్, వైఫ్ వర్సెస్ సిజర్ మ్యాన్ అంటూ వరుసగా ప్రతీ మగాడి యుద్ధం (విజయం) వెనక ఓ ఆడది ఉంటుంది,స్వేచ్ఛ కోసం భర్త చేసే అలుపెరగని పోరాటం.. గొప్ప గొప్ప యుద్ధాలన్నీ భార్యతోనే.. అంటూ క్యాప్షన్స్ పెట్టి.. ప్రీ లుక్ పోస్టర్లతో ఆసక్తిని పెంచింది 'పురుష:' చిత్రయూనిట్. బత్తుల సరస్వతి సమర్పణలో కళ్యాణ్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద బత్తుల కోటేశ్వరరావు తన తనయుడు పవన్ కళ్యాణ్‌ను హీరోగా పరిచయం చేస్తూ నిర్మిస్తున్న చిత్రమిది. ఈ సినిమాకు వీరు వులవల దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఇందులో ప్రధాన పాత్రలు పోషిస్తున్న పవన్ కళ్యాణ్, సప్తగిరి, కసిరెడ్డి రాజ్ కుమార్ పాత్రల స్వభావం, వాటి తీరుని ప్రతిబింబించేలా పోస్టర్‌ను డిజైన్ చేశారు. ఇక ఈ పోస్టర్ మీద 'బ్రహ్మచారి భర్త కావాలని నిర్ణయించుకున్న తర్వాత జీవితం యుద్ధ భూమిగా మారుతుంది..' ఉన్న కంటెంట్‌ను చూస్తే సినిమా ఎలా ఉండబోతోందో అర్థం అవుతోంది. పోస్టర్ రిలీజ్ చేసిన అనంతరం శ్రీకాంత్ ఓదెల చిత్ర యూనిట్‌కి ఆల్ ది బెస్ట్ తెలిపారు. వెన్నెల కిషోర్,



వి.టి.వి.గణేష్, అనంత శ్రీరామ్, పమ్మి సాయి, మిర్చి కిరణ్ వంటి కమెడియన్స్ అద్భుతమైన పాత్రల్ని పోషిస్తున్నారు. అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌గా రానున్న ఈ సినిమాలో వైష్ణవి కొక్కుర, విషిక, హాసిని సుధీర్‌లు కథానాయికలుగా నటిస్తున్నారు. గబి రాక్, అనైరా గుప్తా కీలక పాత్రలు పోషించారు. ప్రస్తుతం చిత్ర యూనిట్ పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్లో బిజీగా ఉంది. ఆద్యంతం అందరినీ అలరించేలా ఈ చిత్రాన్ని రూపొందించారు.

## రా అండ్ రస్టిక్‌గా ఉంటుంది.. రాకింగ్ స్టార్ యష్

రాకింగ్ స్టార్ యష్ త్వరలో 'టాక్సిక్' మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నాడు. ప్రస్తుతం బెంగుళూరులో చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ యాక్షన్-ప్యాక్డ్ డ్రామా మార్చి 19, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది.ప్రేక్షకులు ఎంతో ఈగర్‌గా వెయిట్ చేస్తున్న ఈ మూవీలో క్రేజీ అండ్ సెన్సేషనల్ బ్యూటీ రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తుంది. ఇందులో భాగంగానే తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో అభిమానులతో చిట్ చాట్‌లో పాల్గొన్న ఈ బ్యూటీ 'టాక్సిక్' విశేషాలు పంచుకుంది. "'టాక్సిక్' అనేది ఇప్పటివరకు కన్నడ లేదా భారతీయ సినిమాల్లో మనం చూసిన వాటన్నంటికంటే భిన్నంగా ఉంటుంది. ఇది రా అండ్ రస్టిక్‌గా ఎన్నో లేయర్స్‌తో అద్భుతంగా ఉండబోతోంది.



ఎంతో బోల్డ్‌గా ఉంటూనే.. అదే సమయంలో ఎంతో హృద్యంగానూ ఉంటుంది.. ఈ సినిమా ప్రేక్షకులకు మంచి ఎక్స్‌పీరియన్స్‌ను ఇస్తుంది' అంటూ రుక్మిణి చెప్పిన మాటలతో సినిమాపై అంచనాలు మరింతగా పెరిగాయి. కన్నడ, ఆంగ్ల భాషలలో చిత్రీకరించబడుతున్న ఈ భారీ సినిమా తెలుగు, తమిళం, హిందీ, మలయాళ భాషలలో ఒకేసారి రిలీజ్ అయ్యేందుకు సిద్ధం అవుతున్నది. కెవిఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ పతాకంపై వెంకట్ కె. నారాయణ, యష్ సంయుక్తంగా నిర్మిస్తున్నా ఈ చిత్రానికి అంతర్జాతీయంగా ప్రశంసలు పొందిన మేకర్ దర్శకురాలు గీతు మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు.

## అస్సలు తగ్గేదే లేదు అన్నట్లుగా పోస్టర్ కోలీవుడ్ స్టార్ హీరో

దళపతి విజయ్ సినీ కెరీర్‌లోనే చివరి సినిమాగా రాబోతోన్న చిత్రం 'జన నాయగన్'. దీంతో ఈ చిత్రంపై ఫ్యాన్స్ అండ్ సినీ లవర్స్‌లో భారీ అంచనాలు నెలకొన్నాయి.దీనికి హెచ్. వినోద్ దర్శకత్వం వహిస్తుండగా.. కెవిఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇందులో పూజా హెగ్డే హీరోయిన్‌గా నటిస్తుండగా.. మమిత బైజు, ప్రియమణి, శృతి హాసన్, బాబీ డియోల్, మోనిషా బ్లెస్సీ, జోసెఫ్ విజయ్, గౌతమ్ మీనన్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ప్రస్తుతం షఉటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ చిత్రం వచ్చే ఏడాది జనవరి 9న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతున్నట్లు ఇప్పటికే టీమ్ అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఇచ్చేసిన విషయం




తెలిసిందే. కానీ వచ్చే ఏడాది సంక్రాంతి బరిలో పోటీ ఎక్కువగా ఉండటం కారణంగా ఈ సినిమా రిలీజ్ వాయిదా పడినట్లు పలు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. దీంతో తాజాగా అసలు వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు అన్నట్లుగా.. వచ్చే ఏడాది సంక్రాంతి బరిలో జనవరి 9న రాబోతున్నట్లు తెలుపుతూ కొత్త పోస్టర్‌ను రిలీజ్ చేశారు మేకర్స్. ఇందులో విజయ్ సరికొత్త లుక్‌లో కనిపిస్తూ ఆడియన్స్‌ను ఆకట్టుకుంటున్నాడు. అలాగే ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ నవంబర్ 8 న రాబోతున్నట్లు తెలుపుతూ ఓ పోస్టర్ రిలీజ్ చేశారు. దీంతో విజయ్ ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# పేట కలెక్టరేట్ లో వందేమాతరం సామూహిక గీతాలాపన

**-పవిత్ర గీతం వందేమాతరం**
**-జిల్లా కలెక్టర్ శిక్త పట్నాయక్**



నారాయణపేట టౌన్ నవంబర్ 07( వుదయం ప్రతినిధి): వందేమాతరం గీతం భారతీయులందరికీ గర్వకారణం అని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.

ఈ గీతాన్ని మొదటిసారి ఆలపించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వర్, శ్రీను, డిప్యూటీ కలెక్టర్లు, కలెక్టరేట్ అధికారులు, ఉద్యోగులు, పాఠశాల విద్యార్థులతో కలసి ఉదయం 10.00 గంటలకు వందే మాతరం గీతాన్ని సామూహికంగా ఆలపించారు. అనంతరం కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ భారతీయులందరూ ఒకటేనని ఐక్యతను చాటుతూ స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని రగిలించిన వందేమాతరం గీతం గొప్పదనాన్ని మరోసారి నేటితరానికి కూడా తెలియజేసేలా కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఈ గీతాలాపనకు పిలుపునిచ్చిందన్నారు. వందేమాతర గీతం విశిష్టతను అందరూ తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.

ఈ గీతం స్వాతంత్రోద్యమ సమయంలో ప్రజల్లో శక్తిని నింపిందని అన్నారు. ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటూ కోట్లాది మందిని ఏకతాటిపైకి తీసుకొచ్చిందన్నారు. నాటి స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేసేలా ఏడాది పాటు ప్రత్యేక ఉత్సవ కార్యక్రమాలను దేశవ్యాప్తంగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం పిలుపునిచ్చినట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు శ్రీరామ్ ప్రణీత్, ఫణి కుమార్, ఆర్డీఓ రామచంద్రనాయక్, ఏవో శ్రీధర్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ లోని అన్ని విభాగాల అధికారులు,ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 26 హాలో మాల చలో ఢిల్లీ...

**- రాజ్యాంగ హక్కుల సాధన సభ విజయవంతం చేయాలి...**
**- జిల్లా అధ్యక్షులు బొల్లం రాము కుమార్**



రాయపర్తి నవంబర్ 7 (వుదయం ప్రతినిధి):మండలం కేంద్రంలో తో పాటు కేశవపురం గ్రామం లో మాల మహానాడు మండల అధ్యక్షులు సింహాద్రి ఉబ్బని అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు రాము కుమార్ పాల్గొని అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించేలా మతోన్మాద సంస్థల మనువాద, ఎజెండాకు పాలకులు తమకు అనుకూలంగా రాజ్యాంగాన్ని మార్చుకోవాలని లక్ష్యంతో భారత రాజ్యాంగం పై వివిధ రూపాల్లో దాడి చేస్తున్నారు. రాజ్యాంగాన్ని సనాతనం పేరుతో మార్చాలని కుట్రలకు పాల్పడుతున్నారని, దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయి పై సనాతనం పేరుతో షూ విసిరేయాలని ప్రయత్నించాడు, ఈ ఘటన మరువక ముందే హర్యానా ఐపీఎస్ ఆఫీసర్ పురన్ ను కులం పేరుతో వేధించి తన మరణానికి కారణమైనారు, అలాంటి వారిని శిక్షించాలని అన్నారు.పార్లమెంటుకు అంబేద్కర్ పేరు పెట్టాలని, జాతీయస్థాయిలో మాల, మహార్, అనుబంధ కులాల సర్వోముఖ అభివృద్ధి కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఎనమాల రాకేష్ మాట్లాడుతూశాస్త్రీయమైన లెక్కలు లేకుండా చేసిన ఎస్సీ వర్గీకరణ రోస్టర్ జీవో నెంబర్ 99 జీవో నెంబర్ 20 రాజ్యాంగ వ్యతిరేకం తక్షణమే పురస్ సమీక్షించాలి .ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ల చట్టం తీసుకురావాలి .ఎస్సీ రిజర్వేషన్ శాతాన్ని 15 నుండి 20 శాతానికి పెంచాలి దళితులపై దాడులను అరికట్టి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు ఉబ్బని నరసింహ, మద్దెల కొమురయ్య,చీపురు సారయ్య, ఉబ్బని ప్రసాద్, చీపురు ఆగమల్లు, చెదలు బిక్షపతి,గోనే సురేందర్, మద్దెల శ్రీను,గునిగంటి నాగయ్య,చీపురు జంపయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక వందేమాతరం గీతాలాపనలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





పెద్దపల్లి, నవంబర్-07:- (వుదయం ప్రతినిధి ): సామూహిక వందేమాతర గీతాలపన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం వందేమాతరం గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డీ.వేణు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, స్వాతంత్ర ఉద్యమంలో కోట్ల మంది భారతీయులకు స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి నేటితో 150 ఏళ్లు పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు. వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు నిండిన నేపథ్యంలో భారత ప్రభుత్వం వందేమాతరం స్మారక నాణేన్ని విడుదల చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలో సామూహికంగా వందేమాతరం గేయాన్ని ఆలపిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పాలనాధికారి శ్రీనివాస్, సి సెక్షన్ పర్యవేక్షకులు ప్రకాష్ జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్కో అసిస్టెంట్ సెక్రటరీగా విశ్వనాథ్ దుర్గం నియామకం



పెద్దపల్లి నవంబర్ 07:(ప్రెస్ క్లబ్ న్యూస్) (వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలోని విద్యుత్ కార్మికుల సమస్యలపై పోరాడుతూ వారికి అండగా నిలుస్తున్న తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 1104 ట్రాన్స్కో కంపెనీ బాడీకి నూతన అసిస్టెంట్ సెక్రటరీగా విశ్వనాథ్ దుర్గం ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి.వెంకటేశ్వర్లు, జి.సాయిబాబా ప్రకటించారు.ఈ మేరకు శుక్రవారం నియామక ఉత్తర్వులను జారీ చేశారు.తనపై నమ్మకంతో ఈ పదవి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి.వెంకటేశ్వర్లు, జి.సాయిబాబా లకు,తన నియమకానికి సహకరించిన ట్రాన్స్కో యూనియన్ ప్రెసిడెంట్ ఎం.తులసీరామ్,వర్కింగ్ ప్రెసిడెంట్ సి.నాగరాజు,అనుబంధ కార్యదర్శి కె.రామచంద్రం,సెక్రటరీ ఎన్.బాలకృష్ణ లకు విశ్వనాథ్ దుర్గం కృతజ్ఞతలు తెలిపారు.తనపై ఉంచిన నమ్మకానికి అనుగుణంగా పదవీ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ యూనియన్‌కు,సంస్థకు మంచి పేరు తీసుకొస్తానని హామీ ఇచ్చారు.సంస్థ అభివృద్ధి, ఉద్యోగుల సంక్షేమం మరియు యూనియన్ బలోపేతం కోసం కృషి చేస్తానని,ముఖ్యంగా ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎస్ఈబీ రూల్స్ మరియు కన్వర్షన్‌పై పోరాటం చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

# కంచ మల్లమ్మకు వందోవ పుట్టినరోజు వేడుకలు.



ఖానాపురం, నవంబర్ 07 (వుదయం ప్రతినిధి): మండలంలోని ధర్మరావుపేట గ్రామానికి చెందిన కంచ మల్లమ్మ 100వ పుట్టినరోజు వేడుకలను కుటుంబ సభ్యులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. 100వ పుట్టినరోజు వేడుకలు చేసుకుంటున్నా మల్లమ్మకు వందమంది సంతానం ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా 100వ పుట్టినరోజు చేసుకుంటున్న మల్లమ్మ మాట్లాడుతూ నా సంతానంతో పాటు కుమారులు, కుమార్తెల సంతానం, మనుమండ్లు, మనవరాల సంతానం, మునిమనుమండ్లు, మునిమనవరాలు మొత్తం సంతానం సుమారుగా 100 మందికి చేరినట్లు తెలుపుతూ, వారందరిని చూడం వారందరి అదృష్టంగా, నా అదృష్టంగా భావిస్తున్నట్టు తెలుపుతూ నా కుటుంబమంతా పిల్లాపాపలతో ఇలానే సంతోషంగా ఉండాలని 100వ రోజు పుట్టినరోజు చేసుకుంటున్న మల్లమ్మ దీవించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బంధువులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ జాగురూకత దివాస్ కార్యక్రమం..



రామకృష్ణాపూర్ /నవంబర్ 06 (వుదయం ప్రతినిధి): రామకృష్ణాపూర్ పోలీసుల ఆధ్వర్యంలో క్రైస్ట్ పాఠశాలలో “సైబర్ జాగరూకత దివాస్” కార్యక్రమం నిర్వహించారు.ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ డిజిటల్ ప్రపంచంలో విద్యార్థులు సురక్షితంగా ఉండేలా అప్రమత్తత పెంచే లక్ష్యంతో రామకృష్ణాపూర్ పోలీసులు ప్రతిష్టాత్మకంగా “సైబర్ జాగరూకత దివాస్” కార్యక్రమం నిర్వహించడం జరిగిందనీ ఎస్ఐ తెలిపారు. అదేవిధంగా ప్రస్తుత సాంకేతిక యుగంలో యువతరం ఇంటర్నెట్ వాడకంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలనీ చెప్పారు. సైబర్ నేరగాళ్ళ అమాయకులను ఎలా టార్గెట్ చేస్తున్నారో వివరించారు.అదేవిందగా ఈ అవగాహన విషయాలను కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, బంధువులకు పంచుకోవాలని తద్వారా అందరికీ అవగాహన కలుగుతుందని ఎన్ఐ అన్నారు.అపరిచితుల నుండి వచ్చే లింకులు, కాల్స్, సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎన్ఐ రాజశేఖర్ తో పాటుగ పాఠశాల ప్రిన్సిపాల్, పోలీస్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## సామూహిక వందేమాతరం గీతాలాపన లో పాల్గొన్న, ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డా. శ్రీజ



ఖమ్మం, వుదయం బ్యూరో నవంబర్-07: శుక్రవారం వందేమాతరం గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డా. పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, స్వాతంత్ర ఉద్యమంలో కోట్ల మంది భారతీయులకు స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి నేటితో 150 ఏళ్లు పూర్తయ్యాయని తెలిపారు. వందేమాతరం గేయంలోని ప్రతి పదం దేశభక్తి భావనతో నిండి, భారతదేశం ఒకటే అని గర్వంగా చెబుతుందని అన్నారు. ఈ గీతం మన దేశ ఐక్యత, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని, ప్రతి ఒక్కరూ ఈ భావనను మనసులో నిలుపుకోవాలని తెలిపారు. వందేమాతరం గేయం ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని పెంపొందిస్తుందని, దేశ చరిత్రలో ఈ గేయం విశేష ప్రాధాన్యత కలిగి ఉందని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలో సామూహికంగా వందేమాతరం గేయాన్ని ఆలపిస్తున్నట్లు ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అవగహన కల్పించడలో ఫర్టిలైజర్ డీలర్ల పాత్ర చాలా కీలకం

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**




జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 07(వుదయం ప్రతినిధి): రైతాంగాన్ని ఆధునిక పంటలవైపు మళ్లించడంతో అవసరం మేర మందులు వినియోగంపై రైతులకు అవగహన కల్పించడలో ఫర్టిలైజర్ దుకాణం డీలర్ల పాత్ర చాలా కీలకమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం ఐడి ఓసీ కార్యాలయపు సమావేశపు హాలులో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఇన్‌పుట్ డీలర్లకు నిర్వహించిన “దేశీ డిప్లమా ఇన్ అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ సర్వీస్ ప్రోగ్రామ్”లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని ఇన్పుట్ డీలర్లకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటివరకు 6 బ్యాచ్ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించి విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. గ్రామాలలో పురుగుమందు దుకాణాలు నిర్వహించుకోవడాకి అవకాశం లభించిందని 7వ బ్యాచ్ లోని వ్యక్తులు సైతం వ్యవసాయ సైంటిస్టులచే నిర్వహించే అవగాహన కార్యక్రమాలకు హాజరు కావాలని సూచించారు. వ్యవసాయ రంగంలో కొత్త వరవడికలు నేర్చుకొని గ్రామీణ స్థాయిలో రైతాంగానికి వెన్నుదన్నుగా నిలవాలని స్పష్టం చేసారు.రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు వాడకం వంటి అంశాలపై సరైన అవగాహన కలిగించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఇన్‌పుట్ డీలర్లు రైతులకు నమ్మకమైన సమాచారం, నాణ్యమైన ఉత్పత్తులు అందించి వ్యవసాయ ఉత్పత్తులు పెంచడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు.అలాగే వ్యవసాయ రంగం ఆధునికత వైపు దూసుకుపోతున్న ఈ కాలంలో, ప్రతి ఇన్‌పుట్ డీలర్ రైతుల మిత్రుడిగా, మార్గదర్శిగా వ్యవహరించాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, ఔత్సాహిక డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడే వందేమాతర గేయం సామూహిక గీతాలాపన

**- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య**



రామకృష్ణాపూర్ /నవంబర్ 06, (వుదయం ప్రతినిధి):వందేమాతర గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నేటి ఉదయం 10 గంటలకు జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు. బంకిం చంద్ర చటర్జీ వందేమాతర గేయ రచన చేసి 150 సంవత్సరాలు పూర్తయిందని, ఈ సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, అన్ని ప్రభుత్వ/ స్థానిక సంస్థల/ ఎయిడెడ్/ ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలలలో సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమ సంబంధిత ఫోటోలు, వివరాలతో అదే రోజు సాయంత్రం ప్రభుత్వానికి సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధికారులు, ఉద్యోగులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## శ్రీ చైతన్య స్కూల్ మామిల్లగూడెం బ్రాంచ్‌లో జాతీయ గీతం



శ్రీ చైతన్య స్కూల్, మామిల్లగూడెం బ్రాంచ్‌లో జాతీయ గీతం వందేమాతరానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వందే మాతరం జాతీయ గేయాన్ని సామూహికంగా ఆలపించే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.భారత స్వాతంత్ర్య సమరయోధులలో దేశభక్తిని నింపిన వందే మాతరం గీత ప్రాముఖ్యతను తెలియజేస్తూ విద్యార్థులు దేశభక్తి గీతాలు, ప్రసంగాలతో కార్యక్రమాన్ని అలరించారు.బంకిమ్ చంద్ర చటర్జీ గారు రచించిన వందే మాతరం పాట చారిత్రక ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు వివరించగా, విద్యార్థులు దేశభక్తి, ఐక్యత, త్యాగం వంటి విలువలను ఆచరించాలనే సందేశం అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ , డైరెక్టర్ శ్రీ విద్య , ఏజీఎం చేతన్ , ప్రిన్సిపాల్ నీరజ , హై స్కూల్ డీన్ ఉమా,అకాడమిక్ కోఆర్డినేటర్ కృష్ణారావు,ప్రైమరీ ఇన్‌చార్జ్ రేణుక , ప్రీ-ప్రైమరీ ఇన్‌చార్జ్ గీత, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్టోబర్ విప్లవంతో వినూత్నమార్పు

**దోపిడీ, పీడన లేని సమాజం సాధ్యమేనని చూపెట్టినది**
**జార్ చక్రవర్తికి వ్యతిరేకంగా పోరాడి విజయం**
**శాంతి, అందరికీ భూమి, ఆహారం హామీలను నెరవేర్చిన సోవియట్ యూనియన్**
**సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం**




హైదరాబాద్, నవంబర్ 07 (వుదయం ప్రతినిధి): అక్టోబర్ విప్లవం సమాజంలో వినూత్న మార్పును తీసుకొచ్చిందనీ, దోపిడీ, పీడన లేని సమాజం సాధ్యమేనని చూపెట్టినదని మహెూత్తర పోరాటం అది అని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభ్రదం కొనియాడారు. అక్టోబర్ విప్లవ దినోత్సవానికి నవంబర్ ఏడో తేదీన జరుపుకోవడానికి గ్రిగేరియన్ క్యాలెండర్ కారణమన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యాలయం(ఎంబీ.భవన్)లో ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు టి. జ్యోతి అధ్యక్షతన అక్టోబర్ విప్లవం–విశిష్టత అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ.. లెనిన్ నేతృత్వంలోని బోల్షివిక్ పార్టీ, బూర్జువాలు కలిసి రష్యాలో జార్ చ్రకవర్తుల పాలనను కూలదోసి ఫిబ్రవరి 17న ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. అయితే, ప్రజలు ఆశించిన విధంగా యుద్ధాల నుంచి విముక్తి, రైతులకు భూమి, అందరికీ రేషన్ అందించేందుకు బూర్జువాలు సిద్ధంగా లేకపోవడంతో ప్రజల సహకారంతో అక్టోబర్ విప్లవం ద్వారా లెనిన్ నాయకత్వంలో రష్యాలో సోషలిస్టు ప్రభుత్వం ఏర్పడిందని గుర్తుచేశారు. ఆ ప్రభుత్వం యుద్ధాల నుంచి శాంతి కలిగించి పేదలకు భూములను పంచిందనీ, అందరికీ రేషన్, సంక్షేమం అందించిందని వివరించారు. స్థానిక ప్రభుత్వాలకు అధికారాలివ్వటం, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగడంతో లెనిన్ ప్రభుత్వం పట్ల విశ్వసనీయత పెరిగిందన్నారు. ఓవైపు రష్యాలో జాతుల మధ్య ఐక్యత కోసం సిద్ధాంతాన్ని రూపొందించడంతోనే ఆ తర్వాత కాలంలో సోవియట్ రష్యా ఏర్పడిందన్నారు. అదే సమయంలో జర్మనీతో వ్యూహాత్మక సంధి చేసుకుందని తెలిపారు. 70 ఏండ్లపాటు రష్యా సోషలిస్టు ప్రభుత్వం ప్రపంచానికి ప్రత్యామ్నాయ పాలన అందించిందన్నారు. ఆ 70 ఏండ్లలో అనేక దేశాల నేతలు సోషలిస్టు భావజాలం వైపు మొగ్గు చూపారని తెలిపారు.

ఆ తర్వాత కాలంలో వచ్చిన పాలకులు తీసుకున్న విధానాలతో 1989–90 సోషలిస్టు వ్యవస్థ కూలిపోయిందన్నారు. దీంతో కమ్యూనిస్టుల పని అయిపోయిందనీ, పెట్టుబడి దారీ వ్యవస్థలోనూ ప్రజల సంక్షేమం ఉందని ప్రచారాన్ని కొన్న శక్తులు చేపట్టాయన్నారు. సిద్ధాంతాన్ని అమలు చేయడంలో నాయకుల నిర్ణయాలు సరిగా లేకపోవచ్చుగానీ, ఎప్పటికీ కమ్యూనిస్టు సిద్ధాంతం అత్యున్నతమైదని ఆనాడే సీపీఐ(ఎం) సగర్వంగా చెప్పిందన్నారు. ఒకదేశంలో కమ్యూనిస్టు ప్రభుత్వం రావడం, సోషలిస్టు వ్యవస్థ నిర్మించడం వేరు వేరు అంశాలన్నారు. ఉత్పత్తి విధానంలో మార్పు, ఆర్థిక విధానాలు, ఉద్యోగాల కల్పన, మహిళలకు సమాన అవకాశాలు వంటి అంశాల్లో మార్పులు రాకుండా కమ్యూనిస్టు పార్టీ అధికారంలోకి వచ్చినంత మాత్రాన సోషలిస్టు వ్యవస్థగా మారిందని చెప్పలేమన్నారు. పేదరికాన్ని నిర్మూలించాలనీ, సంపద సృష్టించాలనీ, పోగైన సంపదను పంచాలని చెప్పారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ...ప్రపంచంలో సోషలిస్టు వ్యవస్థ పని అయిపోయిందన్న పెట్టుబడిదారీ దేశాలు సంతోషపడుతున్న సమయంలోనే చైనా కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సోషలిస్టు వ్యవస్థ నేడు ప్రపంచం ముందుకు బలంగా వచ్చిందన్నారు. పేదరిక నిర్మూలన, అభివృద్ధి, ఉద్యోగాల కల్పనలో చైనా ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. పెట్టుబడి దారీ దేశమైన అమెరికాకు గుండెకాయ లాంటి ఆర్థిక రాజధాని న్యూయార్కులో సోషలిస్టు భావజాలం ఉన్న మమ్దాని అధికారంలోకి వచ్చారనీ, అమెరికా ప్రజలు కూడా సోషలిస్టు వ్యవస్థ వైపు మొగ్గుచూపుతున్నారని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా మార్క్సిజం ప్రభావం పెరుగుతున్న తీరును వివరించారు. కడు పేదరికాన్ని నిర్మూలించడంలో కేరళలోని కమ్యూనిస్టు ప్రభుత్వం విజయం సాధించిందన్నారు. రష్యాలో సోషలిస్టు ప్రభుత్వం వచ్చాక మహిళలకు, పురుషులకు సమాన హక్కులు కల్పించబడ్డాయనీ, పేదరిక నిర్మూలన జరిగిందనీ, ప్రభుత్వమే పెట్టుబడులు పెట్టి పరిశ్రమలను ఏర్పాటు చేసి ఉద్యోగాలు కల్పించిందనీ, రాజ్యపాలన నుంచి మతాన్ని వేరు చేసిందనీ, చర్చి నుంచి పాఠశాలలను దూరం చేసిందని వివరించారు. మన దేశంలో మాత్రం నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పాలనలో మతాన్ని జొప్పిస్తున్నదనీ, విద్యలోకి ఆర్ ఎస్ ఎస్ జొరబడిందని విమర్శించారు. అక్టోబర్ విప్లవ స్ఫూర్తితో మోడీ సర్కారు విధానాలను ఎండగడుతూ పోరాటాలు చేయాలనీ, ప్రజలను చైతన్య పర్చాలని పిలుపునిచ్చారు. సెమినార్ లో తొలుత వేదికపైకి వక్తలను పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు జె బాబురావు ఆహ్వానించారు. ఈ సెమినార్ లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్, బండారు రవికుమార్, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర కేంద్రం కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బొల్లారం నాయకులు చంద్రారెడ్డి



బొల్లారం నవంబర్7(వుదయం ప్రతినిధి) : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ మద్దతుగా ఇంటింటి ప్రచారంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ తో కలిసి రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకి వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ తోనే జూబ్లీహిల్స్ మరింత అభివృద్ధి సాధిస్తుందని, చేయి గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ నాయకులు సంపత్ రెడ్డి , వెంకటయ్య , మాజీ వార్డు మెంబర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# భవాని శంకర ఆలయంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం

బొల్లారం ,నవంబర్ 7(వుదయం ప్రతినిధి) :బొల్లారం మున్సిపల్ పరిధిలోని భవాని శంకర ఆలయంలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు నాగార్జున ఆచార్యుల ఆధ్వర్యంలో ఆలయ కమిటీ చైర్మన్ బాల్రెడ్డీ కుటుంబ సభ్యులతో కలిసి చండీ హెూమం ద్వారా తోరణం ఎదురుకోళ్ల ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఐదు రోజులపాటు బ్రహ్మోత్సవాలు కొనసాగనున్నాయి. ఉత్సవాల సందర్భంగా ఆలయానికి తరలివచ్చే భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాటు చేశారు. బ్రహ్మోత్సవాల్లో సమర్థ సద్గురు సాయినాథ ఉత్సవాలను రెండు రోజులపాటు నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని సర్వంగా సుందరంగా తీర్చిదిద్దారు. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణాలు సందడిగా మారాయి. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రవీందర్ రెడ్డి నాయకులు నరేందర్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఢిల్లీకి చేరుకున్న మయన్మార్ సైబర్ ఫ్రాడ్ బాధిత తెలంగాణ వాసులు

హైదరాబాద్, నవంబర్ 07 (వుదయం ప్రతినిధి): మయన్మార్ మయవాడీలోని సైబర్ నేరాల శిబిరాల్లో చిక్కుకొని స్వదేశానికి తిరిగి వచ్చిన తెలంగాణ పౌరులకు.. ప్రభుత్వం అండగా నిలిచింది. గురువారం (నవంబర్ 6వ తేదీన) రాత్రి ప్రత్యేక భారత వైమానిక దళం విమానంలో భారతీయ పౌరులను మయన్మార్ నుంచి తీసుకొచ్చారు. వీరిని విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారులు.. శుక్రవారం గ్రేటర్ నోయిడాలో సంబంధిత రాష్ట్ర అధికారులకు అధికారికంగా అప్పగించారు. వారిలో 11 మంది వ్యక్తులు తెలంగాణ రాష్ట్రానికి చెందినవారున్నారు. హైదరాబాద్, కరీంనగర్, వరంగల్ వంటి పలు జిల్లాల వారు ఈ బృందంలో వున్నారు. స్వదేశానికి తిరిగి వచ్చిన వీరిని సంబందిత కేంద్ర ప్రభుత్వ అధికారులు తగిన విచారణ ధృవీకరణ అనంతరం తెలంగాణకు చెందిన వారిని న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్ అధికారులకు అప్పగించారు. వీరికి తెలంగాణ ప్రభుత్వ అధికారులు వెంటనే తాత్కాలిక వసతి అందించేలా చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు.. వారు ఈ రోజు రాత్రికి హైదరాబాద్ వెళ్లడానికి ప్రయాణ ఏర్పాట్లు చేశారు.

# విద్యాలయం తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



మహబూబ్ నగర్ నవంబర్ 7 (వూదయం ప్రతి నిధి )

అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్ మూసాపేట్ మండలం లో గల కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాన్ని శుక్రవారం తనిఖీ చేయడం జరిగింది. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నర అని విద్యార్థిని లను అడిగి తెలుసుకున్నారు. అలాగే సమయం వృధా చేయకుండా చదువుకోవాలని కొత్త విషయాలు ఎప్పటి కప్పుడు తెలుసు కోవాలని విద్యార్థిని లకు సూచించడం జరిగింది.

# మున్సిపల్ కార్యాలయంలో వందేమాతర గీతాలాపన కార్యక్రమం

బొల్లారం, నవంబర్ 7(వుదయం ప్రతినిధి) :బొల్లారం మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో 150 ఏళ్లు పూర్తి చేసుకున్న వందేమాతర గేయం గీతాలాపన కార్యక్రమాన్ని కమిషనర్ కిషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో అధికారులు సిబ్బందితో కలిసి వందేమాతర గీతం ఆలపించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ దేశభక్తిని చాటుతూ వందేమాతర గీతాన్ని ఆలపించడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. వందేమాతర గీతం ప్రతి భారతీయుడిలో దేశభక్తిని చాటుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ మల్లికార్జున స్వామి ఆర్వో నర్సింలు వార్డు ఆఫీసర్లు బిల్ కలెక్టర్లు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**జిన్నారంలో....**

జిన్నారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ తిరుపతి ఆధ్వర్యంలో



కార్యదర్శులు సిబ్బంది వందేమాతర గీతాలాపన కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేశభక్తిని చాటేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కమిషనర్ తిరుపతి తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

# గడ్డపోతారంలో అయ్యప్ప ఆలయ నిర్మాణానికి భూమి పూజ

**– ముఖ్యఅతిథిగా పాల్గొన్న గూడెం మధుసూదన్ రెడ్డి**



గడ్డపోతారం ,నవంబర్ 7(వుదయం ప్రతినిధి) :గడ్డపోతారం మున్సిపల్ కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న అయ్యప్ప స్వామి ఆలయ భూమి పూజ మహెూత్సవాన్ని శుక్రవారం అయ్యప్ప స్వామి భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి పటాన్చెరువు ఎమ్మెల్యే జిఎంఆర్ సోదరుడు సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... అయ్యప్ప స్వామి ఆలయ ఏర్పాటుకు పూనుకున్న స్థానిక స్వాములను అభినందించారు. ఆలయ అభివృద్ధిలో తన సంపూర్ణ సహకారం అందిస్తానన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు మధుసూదన్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు గ్రామస్తులు పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థులకు త్వరలో ఆధునిక లైబ్రరీ.. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ నవంబర్ 7 (వూదయం ప్రతి నిధి ) మహబూబ్నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం రోజు జిల్లా కలెక్టర్ బంగ్లా సమీపంలోని ఎస్సీ, బీసీ బాలికల వసతి గృహాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో మాట్లాడి వారి వసతి, ఆహారం, విద్యా సౌకర్యాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వసతి గృహ ప్రాంగణంలో పార్క్, చిల్డ్రన్ ప్లేయింగ్ ఎక్విప్మెంట్ ఏర్పాటు చేయాలని, బీసీ వసతి గృహం పై అంతస్తులో కొత్త హాల్ నిర్మాణం కోసం అంచనా నివేదికలు వెంటనే సిద్ధం చేయాలని , ముడా ఇంజనీరింగ్ విభాగం అధికారులకు ఆయన ఆదేశించారు. ఎస్సీ వసతి గృహ ప్రాంగణంలో సీసీ బెడ్ వేయాలని, వసతి గృహ పరిసరాలను శుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచేందుకు చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను తెలిపారు. విద్యార్థినులకు ఆటవిడుపు, భద్రత, ఆరోగ్యకర వాతావరణం కల్పించాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని ఆయన చెప్పారు.

హాస్టల్ విద్యార్థినులకు త్వరలోనే ఆధునిక లైబ్రరీ ఏర్పాటు చేసి విద్యార్థులకు అత్యుత్తమ పుస్తకాలు అందుబాటులోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గం లోని ప్రతి వసతి గృహాన్ని మోడల్ హాస్టల్‌గా అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.



తరువాత ప్రభుత్వ పోలీసు లైన్ పాఠశాలలో జరుగుతున్న శతశాతం కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులతో మాట్లాడారు. శతశాతం కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ మంచి ఫలితాలు సాధించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ భూగర్భ జలాల పెరుగుదలకు చర్యలు తీసుకోవాలి.. జిల్లా కలెక్టర్

మహబూబ్ నగర్ నవంబర్ 7 (వూదయం ప్రతి నిధి ) పర్యావరణ పరిరక్షణ, భూగర్భ జలాల పెరుగుదల దృష్ట్యా చిత్తడి నేలల సంరక్షణ అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా వెట్ ల్యాండ్ కమిటీ సమావేశం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న చిత్తడి నేలల గుర్తింపు, భౌగోళిక సరిహద్దుల నిర్ణయం, వాటి పరిరక్షణ, అభివృద్ధి, సుప్రీం కోర్టు ఆదేశాల అమలుకు సంబంధించిన అంశాలపై సమగ్రంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా చిత్తడి నేలల భౌగోళిక గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేయడం అత్యవసరం. ఇందుకోసం అటవీ శాఖ, రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, సర్వే విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్ణీత గడువులోపు గుర్తింపు ప్రక్రియను పూర్తి చేయాలి అని తెలిపారు. జిల్లాలో చెరువులను ఎంపిక చేసి, వాటిపై సమగ్ర సర్వే నిర్వహించాలి. వాటి భౌగోళిక సరిహద్దులను ఖచ్చితంగా నిర్ణయించి, క్షేత్ర ధృవీకరణ చెయ్యాలని ఆదేశించారు. గుర్తించిన చిత్తడి నేలల పరిధిలో ఎటువంటి నిర్మాణాలు, మానవ జోక్యం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. చిత్తడి నేలలు పర్యావరణ



సమతుల్యతకు కీలకమైన జీవ వ్యవస్థలు. ఇవి వర్షపు నీటిని నిల్వ ఉంచి భూగర్భ జలాలను పునరుత్పత్తి చేయడంలో, వన్యప్రాణుల నివాస స్థలాలు, చిత్తడి నేలల గుర్తింపు, భౌగోళిక సరిహద్దుల నిర్ణయం, వాటి పరిరక్షణ, అభివృద్ధి కి వివిధ శాఖల జిల్లా అధికారులతో మెంబర్ కన్వీనర్ గా జిల్లా అటవీ శాఖ అధికారి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రెవెన్యూ అదనపు కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారి, జిల్లా మత్స్య శాఖ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జిల్లా సాగు నీటి పారుదల అధికారి ని సభ్యులుగా కమిటీ ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. చిత్తడి నేలల స్వరూపాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత" అని అన్నారు. వెట్ ల్యాండ్ ప్రాంతాలను అభివృద్ధి చేయడంలో చర్యలు తీసుకోవాలని సూచిస్తూ, పర్యావరణ అనుకూల ప్రాజెక్టులను రూపొందించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ, డి ఆర్ డి ఓ నరసింహులు, వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, మత్స్య శాఖ అధికారిణి రాధా రోహిణి, డీపీఓ నిఖిల, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞాన సరస్వతి దేవాలయంలో భక్తిశ్రద్ధలతో లలిత పారాయణ పఠనం...

నాగర్ కర్నూల్ నవంబర్ 07 (వుదయం ప్రతినిధి) జిల్లా కేంద్రం సమీపంలోని కొల్లాపూర్ చౌరస్తా దగ్గరలో గల శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో కార్తీక శుక్రవారం నాడు సామూహిక లలిత సహస్రనామ పారాయణం, మణిద్వీప వర్ణన పారాయణ పఠనం మహిళా భక్తులచే భక్తిశ్రద్ధలతో నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు పి. నవీన్ కుమార్ శర్మ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రతి శుక్రవారం నాడు ఉదయం 11 గంటలకు దేవాలయంలో శ్రీ జ్ఞాన సరస్వతి లలితా సహస్రనామ పారాయణ కమిటీ మహిళా భక్తులచే లలితా సహస్రనామాలు, మణిద్వీప వర్ణన, లింగాష్టకం సామూహికంగా పారాయణం చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం భక్తులందరిచే సామూహికంగా కుంకుమార్చన శాస్త్రోక్తంగా వేదమంత్రచరణల మధ్య నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పూజలలో భక్తులందరికీ వేద ఆశీర్వచనం, తీర్థప్రసాదలతో పాటు నిత్య



అన్నప్రసాద శాలలో అన్నప్రసాద పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పారాయణ కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.